26-8Pg1exHMNWJQEf.qxd:26-8Pg1exHMNWJQEf.qxd 01/01/01 9:15 AM Page 1

ఆదివారం
గత వారంరోజుల పై విహంగ వీక్షణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


26-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 208 పేజీలు: 12 వెల: 6.50

100 ఫైటర్‌జెట్లతో వేల రాకెట్ లాంచర్లు ధ్వంసం 9లో

ప్రకంపనలు రేపుతున్న హేమ కమిటీ నివేదిక

# ఇసుక కొరత రానివ్వం

## • పట్టాభూముల్లో తవ్వుకునే అవకాశం • ఉచిత పంపిణీ విధానాలపై కసరత్తు • పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి అనుమతి అవసరం • గనులశాఖ పోర్టల్ సిద్ధం: సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇసుక కొరత లేకుండా అన్ని అవకాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఇసుక ఉచిత పంపిణీ విధానంపై సిఎం చంద్రబాబు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు. నిఘా చర్యలను పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు, జాతీయ హరిత ట్రైబ్యునల్‌లలో కేసులు కొనసాగుతున్నాయి. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారమే ఇసుక తవ్వకాలు జరగాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఆ నిబంధనల ప్రకారం మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలు త్వరలో మొదలుకానున్నాయి. యంత్రాలతో అక్టోబరు నుంచి ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు అనుమతులు తీసుకుంటున్నారు.. ఈలోపు అన్ని జిల్లాల్లో ఇసుక నిల్వలు తగ్గుతుండటంతో వెంటనే నిల్వలు పెంచడంలో భాగంగా పట్టా భూముల్లో ఇసుకపై గనులశాఖ దృష్టిపెట్టింది.

గతంలో ఎపిఎండిసి ఆధ్వర్యంలో పట్టా భూముల్లో ఇసుక తవ్వి, విక్రయించారు. ఇప్పుడూ అలాగే పట్టా భూముల్లో ఇసుక తవ్వి విక్రయించాలి, ఆ పట్టాదారు టన్నుకు 66 చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు. నదీగర్భంలో ఉండే పట్టా భూముల్లోని ఇసుకను ఆ జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయం మేరకు గనులశాఖ ద్వారా తవ్విస్తారు. ఇందులో పట్టాదారులకు చెల్లించే రూ.66, సీనరేజ్ చార్జీలు 88, తవ్వకాలకు అయిన నామమాత్రపు ఖర్చు తీసుకుంటారు. నదీ గర్భంలో పట్టా భూములు ఉండి, అందులో ఇసుక మేటలు ఉన్నవాళ్లు సమ్మతం తెలిపితే వాటిలో ఇసుక తవ్వుతారు. వీటికి పర్యావరణ సంస్థ కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ అనుమతుల అంశాన్ని ఆ జిల్లా గనులశాఖ చూసుకుంటుంది.

నదిగర్భం బయటఉండే పట్టా భూముల్లో ఇసుకను పట్టాదారు తవ్వివిక్రయించుకోవచ్చు. అయితే గనులశాఖ జారీచేసే ఆన్‌లైన్ పర్మిట్ల ద్వారా ఈ ఇసుక విక్రయించాలి. ఎంత ధరకు విక్రయించాలనేది కలెక్టర్ నేతృత్వంలో ఉండే జిల్లాస్థాయి ఇసుక కమిటీ నిర్ణయిస్తుంది. ఈ అంశాన్నే సిఎం చంద్రబాబు రాష్ట్రంలో ఇసుక కొరత తీర్చేందుకు పట్టా భూముల్లో ఇసుక తవ్వేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పట్టా భూముల్లో మేట వేసిన ఇసుకను తవ్వి వినియోగదారులకు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు గనులశాఖ ప్రతిపాదన సిద్ధం చేయగా దీనికి ఈ నెల 28న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తీసుకోనున్నారు. ఆయా స్థానిక సంస్థల ఖాతాలకు వెళ్తుంది. వీటికి పట్టాదారుడే పర్యావరణ అనుమతులు కాలుష్య నియంత్రణ మండలికి ఫీజులు చెల్లించి >>2



## రాష్ట్రంలో 38వేల
# చెరువుల అభివృద్ధి
## కరవు రహితంగా మార్చేందుకు ప్రణాళికలు
### చెరువులను నదులు, రిజర్వాయర్ల నీటితో నింపేందుకు సమగ్ర కార్యాచరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు జలనవరుల శాఖను ప్రణాళికల రూపకల్పన దిశలో ఆదేశాలు జారీ చేసారు. అన్ని చెరువులను నీటితో నింపాలని జలవనరుల శాఖకు దిశానిర్దేశం చేస్తున్నారు. పభుత్వ లక్ష్యాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను బేరీజు వేసుకొని, ఏం చేస్తే అన్ని చెరువులను నింపొచ్చు తద్వారా సాగు, తాగునీటిని అందుబాటులోకి తేవచ్చో అధికారులతో చర్చించారు. అక్కడ వ్యక్తమైన ఆలోచనల మేరకు అన్ని జిల్లాల్లోని మంచినీటి చెరువులను సమీపంలోని నదులు, రిజర్వాయర్ల జలాలతో >>2



## అమరావతిలో 4 మెగా పార్కులు
### -మంత్రి నారాయణ

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలో నాలుగు మెగా పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణం పనులు డిసెంబరులో ఆరంభమవుతాయన్నారు. వీటిని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు. అమరావతితో పాటు సీఆర్డీఏ పరిధిలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. అమరావతి తొలిదశ నగర నిర్మాణానికి రూ.50వేల కోట్లు అంచనా వేస్తు >>2

## 3 నెలలుగా
# జీతాల్లేని ఉద్యోగులు
### సంక్షేమంలో సంక్షోభం

**నాయుడుపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సంక్షోభం ఏర్పడింది. గురుకులంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతుల్లో పనిచేసే ఉద్యోగులు మూడు నెలలుగా జీతాలందక అష్టకష్టాలు పడుతున్నారు. ఇంటి అద్దె, వ్యక్తిగత అవసరాలు తీర్చుకోలేక తీవ్ర సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొంటూ కుటుంబ బతుకులను >>2



ఆదివారం మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో లఖ్‌పతిదీదీల కార్యక్రమంలో మహిళలతో సంభాషిస్తున్న ప్రధాని మోడీ

# మగోన్మాదులకు కళ్లెం

**న్యూఢిల్లీ,ఆగస్టు 25:** దేశంలో మహిళలపై అఘాయిత్యాలు ఆందోళన కలిగిస్తున్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించారు. అటువంటి నేరాలకు పాల్పడేవారిని విడిచిపెట్టబోమని హెచ్చరించారు. మహారాష్ట్రలోని లఖ్‌పతి దీదీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన మోడీ మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా శిక్షపడేలా చేస్తామని అన్నారు. ఇందుకోసం కఠిన చట్టాలను మరింత పటిష్టపరుస్తున్నామని చెప్పారు. కోల్‌కత్తా వైద్యవిద్యార్థిని హత్యాచారం, బద్లాపూర్ పాఠశాలలో లైంగిక వేధింపుల ఘటనలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు కొనసాగుతున్న వేళ ప్రధానమంత్రి స్పందించారు. మహిళల భద్రత ఎంతో ముఖ్యమైనదని మహిళలపై నేరాలు క్షమించరానివని ప్రతి రాష్ట్రానికి చెపుతున్నానని అన్నారు. నేరస్థులు ఎవ్వరైనా సరే వారిని విడిచిపెట్టేప్రసక్తేలేదు. మహిళలపై నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా శిక్షించేందుకు చట్టాలను మరింత పటిష్టపరుస్తున్నాం అని ప్రధానిమోడీ పేర్కొన్నారు. 2014 వరకూ స్వయం సహాయక సంఘాల ద్వారా >>2

## చట్టాలకు మరింత పదును
### మహిళలపై నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా వదలం: ప్రధాని మోడీ

# రాష్ట్రంలో 'స్పేస్ పార్క్'



ఆదివారం స్పేస్‌కిడ్జ్ ప్రతినిధులతో భేటీ అయిన డి.సిఎం పవన్ కల్యాణ్

## అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థి దశనుంచే అవగాహన పెంపొందిస్తాం
### స్పేస్‌కిడ్జ్ ఇండియా ప్రతినిధులతో డి.సిఎం పవన్ కల్యాణ్ భేటీ

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** అంతరిక్ష పరిశోధన ఫలాలను సక్రమంగా వినియోగించుకుంటే దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని అటవీ,పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖలను చూస్తున్న రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అటవీ,పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల అభ్యున్నతిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఎపి నుంచి వ్యోమగాములను తీర్చిదిద్దే దిశలో సహకారం అందిస్తామన్నారు.

ఆదివారం సాయంత్రం రష్యాకు చెందిన వ్యోమ గామి సెర్గికోర్స కోవ్, స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులు పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారి అంతరిక్ష పరిశోధనలు,వారు రూపొందించిన శాటిలైట్లు గురించి వివరించారు. ఇటీవల రూపొందించిన అతి చిన్న శాటిలైట్ డిస్ప్లయిర్‌ను చూపించారు. అది ఏలా పనిచేస్తోందో వివరించారు. ఎపిలో అంతరిక్ష విజ్ఞానంపై విద్యా ర్థులకు ఆసక్తి పెంచాలంటే స్పేస్ పార్కు ఏర్పాటు చేయాలని స్పేస్‌కిడ్జ్ ఇండియా వ్యవస్థాపకురాలు, సిఇఒ డాక్టర్ కేశన్ కోరారు. స్పేస్ పార్కు నాసాలో మాత్రమే ఉందని,మన దేశంలో ఎక్కడా లేదన్నాని ఆమె పవన్ వివరించారరు. ఏపీలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అంతరిక్షంపై >>2



ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో తెలంగాణ టిడిపి నేతలతో సమావేశమైన సిఎంచంద్రబాబు

## తెలంగాణ టిడిపి
# బలోపేతానికి కృషి
### పాత కమిటీలు రద్దు, త్వరలో కొత్తవి ఏర్పాటు
### ఆన్‌లైన్‌లోనే సభ్యత్వ నమోదుకు శ్రీకారం
### పలువురు నేతలతో చంద్రబాబు సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** తెలంగాణలో టిడిపి బలోపేతానికి కృషి చేయనున్నట్లు టిడిపి జాతీయ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన ఆయన తెలంగాణ టిడిపి నేతలతో సమావేశమయ్యారు. తెలంగాణలో పార్టీ పరిస్థితిపై చర్చించారు. పార్టీ బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై నేతలతో మాట్లాడారు. పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణలో పార్టీ సభ్యత్వాల సంఖ్యను పెంచడంపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీపై నేతలపై >>2



కౌలాలంపూర్‌లో విజయలక్ష్మి జాడకోసం గాలిస్తున్న దృశ్యం. ఇన్‌సెట్లో విజయలక్ష్మి (ఫైల్)

## మలేసియాలో జాడలేని
# కుప్పం మహిళ

**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కుప్పం మున్సిపల్ పరిధి అనిమిగానిపల్లికి చెందిన విజయలక్ష్మి (40) అనే మహిళ మలేషియా రాజధాని కౌలాలంపూర్ నగరంలో మ్యాన్ హోల్‌లో పడి గల్లంతైన విషయం విదితమే. అయితే విషయం తెలుసుకున్న సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇమ్మిగ్రేషన్ అధికారులతో చర్చించి విజయలక్ష్మి ఆచూకీ కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఆదివారం నాడు సైతం విజయలక్ష్మి ఆచూకీ కోసం కౌలాలంపూర్‌లో అక్కడి ప్రభుత్వ అధికారులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. జెసిబి యంత్రాల సాయంతో అక్కడి అధికారులు మ్యాన్‌హోల్‌లో దిగి విజయలక్ష్మి జాడ కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. కాగా విజయలక్ష్మికి చెందిన చెప్పు ఒకటి బురదలో అంటుకుపోయి లభ్యమైనట్లు తెలిసింది.

**బ్రతుకు తెరువుకై వెళ్లి :**

అనిమిగానిపల్లి గ్రామంలో ఉండే ప్రజలు చాలా వరకు జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లి అక్కడ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని >>2

## 'కరెంటు' వెతలను
# పరిష్కరించండి



ఆదివారం అనంతపురంలో జరిగిన సమావేశంలో తిరుపతిలో జరిగే ధర్నా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

### కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి
### సమాన పనికి సమాన వేతనాలివ్వాలి
### సెప్టెంబర్ 5న తిరుపతి సిఎండి కార్యాలయం వద్ద ధర్నా
### యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూరిబాబు

**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో :** విద్యుత్ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.సూరిబాబు డిమాండ్ చేశారు. ఆదివారం అనంతపురంజిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. యునైటెడ్ ఎలక్ట్రిషిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్,నబబి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు సూరిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్ర కుమార్, యూనియన్ నాయకులతో కలిసి సెప్టెంబర్ 5వ తేదీన తిరుపతిలో సిఎండి >>2

## కోస్తాంధ్రకు
# భారీ వర్ష సూచన

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. వాతావరణ ప్రభావంతో కోస్తాంధ్ర రాయలసీమ జిల్లాల్లో వర్షాలు పడనున్నాయని తెలిపింది. వచ్చే 24 గంటల్లో కోస్తా జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. సముద్ర తీరం వెంబడి 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులువ వీచే అవకాశం ఉందని ఐఎండీ సూచించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. కాగా అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరిజిల్లాలు, కర్నూలు, విజయ నగరం, బాపట్ల జిల్లాల్లో భారీ >>2

26-8pg2exHMNWJQE.qxd:26-8pg2exHMNWJQE.qxd 01/01/01 8:55 AM Page 1





ఆదివారం మహారాష్ట్రలోని జలగావ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం షిండే

# వేతలను పరిష్కరించండి

>>కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ రంగం మూడు డిస్కంలో ఇపిడిసిఎల్ విశాఖపట్నం, సిపిడిసిఎల్ విజయవాడ, ఎస్పీడిసిఎల్ తిరుపతి పరిధలో 23500 కాంటాక్ట్ కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. పిఎస్ రేట్ కార్మికులు, మీటర్ రీడర్లు, బిల్ కలెక్షన్ ఏజెంట్లు, ఎస్పీఎం హమాలీలు, ట్రాన్స్‌ఫారం రిపేరింగ్ కార్మికులు 6వేల మంది కార్మికులు పని చేస్తున్నారని ట్రాన్స్‌కో జన్కో, డిస్కం మూడు డిస్కంలో పరిధిలో 17500 మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. వీరందరికీ థర్డ్ పార్టీ ద్వారా వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే ఈ కార్మికులందరినీ విలీనం తీసుకుని నేరుగా వారికే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తగా రిక్రూట్‌మెంట్ చేసిన పిస్ట్ ఆపరేటర్లకు పాత కార్మికులకు ఇస్తున్న వేతనాలు వీరికి కూడా సమాన వేతనాలు చెల్లించాలన్నారు.

తెలంగాణప్రభుత్వం అమలుచేస్తున్న విధానాన్ని రాష్ట్రంలోకూడా అమలు చేసి కాంట్రాక్ట్ కార్మికులందరినీ విలీనం చేసుకుని వేతనాలు, డిఎ, హెచ్‌ఆర్ఏ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాచ్‌మెన్లను ప్రతి సబ్ స్టేషన్లలో నియమించాలని కోరారు. నైపుణ్యత లేని వాచ్‌మెన్లను ఫీల్డ్‌లో వినియోగించడంవల్ల ఎక్కువగాప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాచ్‌మెన్‌లను సబ్‌స్టేషన్‌లనే పని చేయించాలని కోరారు. ఇపిఎఫ్ ఈఎస్ఐ చట్టాలు అమలు చేయాలని కార్మికులకు ఈపీఎఫ్ ఈఎస్ఐ చెల్లించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని వారి కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా స్టోర్‌లో పనిచేస్తున్న హమాలీలు ఎనిమిది సంవత్సరాలుగా పని చేస్తున్నారని వారిని పని చేసుకునేలా అప్పగించాలని డిమాండ్ చేశారు. విఆర్‌లు పని చేస్తున్న బిల్ కలెక్టర్లు, రెవెన్యూ క్యాషియర్లకు ఎలాంటి ప్రభుత్వ సెలవులు మంజూరు చేయకుండా పని ఒత్తిడి వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సెలవుల్లో పని చేస్తే క్యాంపెన్సర్ లెటర్ ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్న వాటిని అధికారులు తుంగలోపు తొక్కడం సరికాదన్నారు. వారికి ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 1998,2002 సంవత్సరాలలో సిఐటియు అనుబంధ సంఘం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటం చేయడం వల్ల 6వేల మందిని రెగ్యులర్ చేశారని, 2007లో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో 7014 మందిని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేశారని గుర్తు చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే దిశలో అడుగులు వేస్తోందని అదాని అంబానీవంటి కార్పొరేట్ దిగజాలకు అప్పగించేందుకు కుట్ర చేస్తోందన్నారు. విద్యుత్ రంగం ప్రైవేటీకరణ జరిగితే ప్రజలపై భారాల పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వ రంగంలోనే విద్యుత్ రంగం కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగం ఎంతో కీలకమైన వ్యవస్థని వాటిని పటిష్టం చేసేందుకు ప్రభుత్వాలు కృషిచేయాలని తెలిపారు. సాధించడానికి సమస్యలు పరిష్క రించుకోవడానికి ఐక్యపోరాటాలే మార్గమని కార్మి కులు అందరూ ఐక్యంగా పోరాడాలని సెప్టెంబర్ 5న తిరుపతిలో సీఎండి కార్యాలయం ఎదుట చేపడుతున్న ధర్నాకు హాజరై విజయవంతం చేయాలనిడిమాండ్ చేశారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు.

# ఇసుక కొరత రానివ్వం

>> అనుమతులు తెచ్చుకోవాలి. తర్వాత తవ్వకాలు మొదలవుతాయని గనులశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇసుక అవసరమైనవాళ్లు ఆన్‌లైన్ ద్వారానే బుకింగ్ చేసుకునేలా గనులశాఖ పోర్టల్‌ను సిద్ధం చేస్తోంది. వచ్చే నెల 11 నుంచి దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సాధారణ వినియోగదారులు బల్క్‌గా ఇసుక అవసరమైన గుత్తేదారులు, బిల్డర్లకు వేర్వేరుగా బుకింగ్ ఆప్షన్ కల్పించనున్నారు. సాధారనంగా రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సగటున 75-80 వేల టన్నుల ఇసుక వినియోగం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రస్తుతం సగటున నిత్యం 40వేల టన్నుల ఇసుక వినియోగదారులు తీసుకెళ్తున్నారు. వర్షాలు తగ్గాక నవంబరు డిసెంబరు నుంచి ఇసుకకుడిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు.

# రాష్ట్రంలో 'స్పేస్ పార్క్'

>> అవగాహన పెంచవచ్చని అన్నారు.వారితో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అందుకు తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఆధునీక వైజ్ఞానిక అభివృద్ధి సిఎం చంద్రబాబు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.వైజ్ఞానిక రంగంలో ఏపీ అనేక ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. నైపుణ్య రంగాల్లో యువతకు శిక్షణను అందిస్తుందన్నారు. తద్వారా వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీస్తుందన్నారు.రష్యా వ్యోమగామి సెర్గికోర్స్ కోవ్ పవన్ సత్కరించి.చంద్రయాన్-3 రాకెట్ నమునాను అందించారు. స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులు యజ్ఞసాయి.ఎస్‌బి అర్జునర్, సాయితన్య తదితరులను డి.సిఎం పవన్ కల్యాణ్ ఘనంగా సత్కరించారు.

# 3 నెలలుగా జీతాల్లేని ఉద్యోగులు

>> ఛిద్రం చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 185 సాంఘిక సంక్షేమ గురుకులాల్లో లక్షమందికి పైగా బాలబాలికలు విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికీ విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు తల్లిదండ్రుల పాత్రను సైతం పోషిస్తున్న 20 వేల మంది ఉద్యోగులు గడచిన జూన్, జూలై మాసాలతో పాటు ఆగస్టు నెల పూర్తి కావస్తున్నా జీతాల జాడ కనుచూపు మేరకు కనిపించకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతంగా మారాయి. దీంతో ఇంటి అద్దె, కిరాణా షాపుల్లో సామానులు కూడా కొనుగోలు చేయలేని దయనీయ పరిస్థితి ఎదుర్కొంటూ దుర్భర జీవనం గడుపుతున్నారు. గురుకులంలో విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సిన గురువులు ఎక్కడ అప్పులు పుడతాయని ఎదురు చూడటం పట్ల పలువురు కన్నీటి పర్యంతమవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నిరకాల ఉద్యోగులకు ప్రతినెలా 1 నుంచి 5వ తేదీలోగా జీతాలిస్తామన్న మాటలు ఆచరణలో అమలు కాకపోవడంతో గురుకుల ఉద్యోగులు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పనిచేసే సిబ్బందికి తక్షణం జీతాలు విడుదల చేసి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని పార్టీలకు అతీతంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.



ముంబయిలో నవరాత్రి ఉత్సవాలకు భారీ గణేశ ప్రతిమలను తరలిస్తున్న దృశ్యం

# 4 మెగా పార్కులు

>> న్నట్లు స్పష్టం చేసారు.రాజధానిలో ఆహ్లాదకరమైన ఉద్యానవనాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజధానికి వచ్చే వారికి ఆహ్లాదాన్ని పంచేందుకు బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో పర్యాటక ప్రాజెక్టులను చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఆరు నెలలో రాజధానిలో నాలుగు పెద్ద పార్క్‌లు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 300 ఎకరాల్లో శాఖమూరులో సెంట్రల్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. శాఖమూరు, అనంతవరం, నీరుకొండ ప్రాంతాల్లో సుందరమైన రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. శాఖమూరు సెంట్రల్ పార్క్‌లో బోటింగ్‌కు అనువుగా 50 ఎకరాల్లో రిజర్వాయర్‌ను నిర్మించి పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నీరుకొండలో 500 ఎకరాల్లో వాటర్ లేక్స్ ఏర్పాటుకు సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సచివాలయం ముందు 21 ఎకరాల్లోక మల్కాపురం పార్కులను ఏర్పాటు చేసి వీటిలో విభిన్న రకాల ఔషద మొక్కలను పెంచుతున్నామని మంత్రి నారాయణ వివరించారు.

# టిడిపి బలోపేతానికి కృషి

>> చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కాగా, తెలంగాణ టిడిపిలో ఇప్పుడున్న అన్ని కమిటీలను రద్దు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో కొత్త కమిటీలను నియమిస్తామని తెలిపారు. ఆన్‌లైన్‌లో సభ్యత్వాల నమోదుకు కార్యకర్తలు ఉత్సాహం చూపించాలని పిలుపునిచ్చారు. టిడిపిలో యువతను ప్రోత్సహిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. యువరక్తంతో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి హైదరాబాద్ వస్తానని అందరి అభిప్రాయాలు తీసుకుంటానని తెలిపారు. కష్టపడిన వారికే పార్టీలో ప్రాధాన్యత అని తేల్చి చెప్పారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చంద్రబాబు వెల్లడించారు.

# భారత్ నెట్ మౌలిక వసతుల కల్పన పెంచండి

## కేంద్రాన్ని కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత్ నెట్ మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు 35 లక్షల కస్టమర్ ప్రిమిసెస్ ఎక్విప్‌మెంట్ బాక్సుల్ని సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరినట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలో భారత్‌నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదిక అందజేశారు. భారత్‌నెట్ ఫేజ్ 2లో భాగంగా ఏపీ మల్టీప్రోటోకాల్ లేబుల్ స్విచ్చింగ్ టెక్నాలజీ కోసం కేంద్రం రూ.635 కోట్లు రియింబర్స్ చేయనున్నట్లు తెలిపారు.ఈ పెండింగ్ బిల్లుల్ని మంజూరు చేయాలని కోరారు. ఎపిఎస్ఎఫ్ఎల్ కింద 9.7 లక్షల కనెక్షన్లు ఉన్నాయని వాటిలో 5 లక్షలు క్రియాశీలకంగా ఉన్నట్లు తెలిపారు ఇవికాకుండా 6200 పాఠశాలలు, 1978 ఆరోగ్య కేంద్రాలు,11254 పంచాయతీలకు సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కంద్రాన్ని కోరింది.భారత్ నెట్ ద్వారా గ్రామీణ, పట్టణ,నగరాలల్లో సాంకేతికపరమైన అభివృద్ధికి మంచి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు..ఇందుకు సంబంధించి కేంద్రసహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు క్రియాశీలక బాధ్యతను అప్పగించామన్నారు.రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల నుంచి అంటే క్షేత్ర స్థాయి నుంచి రాజధాని వరకు అన్ని స్థాయిలో శాస్త్ర సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేస్తామన్నారు.'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు ఈ విషయాన్ని తెలిపారు.ప్రతి రంగంలో సాంకేతిక సమాచార వ్యవస్థను క్రియాత్మకంగా అభివృద్ధి చేస్తామన్నారు.భూముల విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్‌మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ జోన్‌లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్లాలని చెప్పారు. అన్ని జిల్లాల్లో ఉన్న పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ స్థలాలు నగరాల్లో కలిసిపోయింటే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఆక్రమణకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలన్నారు. సిఎం చంద్రబాబు నాయుడుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్‌తో పారిశ్రామికవేత్తలకు పాజిటివ్ సంకేతం ఇప్పటికే వెళ్లిందన్నారు. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారని ఇండస్ట్రియల్ జోన్లలో అన్ని సమస్యలు పరిష్కరించి వారికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 25/08/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 313370
2nd Prize Rs.7000/- 21677
3rd Prize Rs.3500/-
02076 13954 20890 22743 28518
29566 32610 66160 75213 88181
4th Prize Rs.200/-
0049 1231 1822 2656 4168
4536 4746 6482 7858 8630
5th Prize Rs.100/-
1150 1489 3019 4927 5430
6256 6915 7991 8299 8746
6th Prize Rs.50/-
0058 1613 2991 5270 6635 8418
0083 1620 3134 5321 6949 8431
0325 1648 3138 5335 7073 8528
0388 1751 3142 5399 7085 8749
0480 1818 3256 5418 7234 8816
0532 1930 3448 5523 7274 8935
0611 2147 3702 5533 7362 8984
0643 2242 3929 5637 7401 9126
0650 2407 4041 5639 7518 9421
0738 2518 4319 5689 7692 9485
0765 2581 4707 6065 7734 9500
0877 2583 4804 6066 7747 9599
0895 2655 4851 6124 7926 9790
1114 2718 4978 6175 7960 9909
1151 2835 5073 6362 7975 9936
1356 2985 5147 6522 8016
1592 2990 5231 6611 8148

**SINGAM SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 854806
2nd Prize Rs.7000/- 78257
3rd Prize Rs.3500/-
01390 02792 11992 24343 68454
73757 77523 80438 91808 93461
4th Prize Rs.200/-
0200 1867 2161 3136 5543
5948 7769 8553 9800 9949
5th Prize Rs.100/-
0000 0377 0640 2947 4341
6305 6475 8498 9050 9691
6th Prize Rs.50/-
0084 2219 3474 4480 6253 8719
0249 2372 3556 4689 6448 8938
0286 2383 3572 4984 6523 8952
0535 2409 3708 5264 6591 8965
0793 2587 3740 5280 7002 9069
0865 2638 3749 5362 7028 9080
0874 2688 3785 5438 7216 9188
0926 2785 3864 5476 7291 9299
0975 2801 3884 5529 7409 9412
1089 2809 3997 5535 7557 9597
1255 2833 4113 5692 7561 9729
1554 2944 4200 5715 7707 9796
1733 3030 4226 5962 7843 9822
1876 3115 4232 6074 7898 9917
1932 3137 4373 6089 8103 9921
1944 3155 4424 6195 8324
2129 3418 4431 6209 8502

**KUIL SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 926285
2nd Prize Rs.7000/- 44344
3rd Prize Rs.3500/-
06373 10613 12623 21752 31453
34047 38496 61196 83545 86624
4th Prize Rs.200/-
1959 2235 3258 4807 4905
5778 6536 7590 8594 9865
5th Prize Rs.100/-
2221 2322 2429 3160 5402
5814 6838 8314 9516 9572
6th Prize Rs.50/-
0064 2077 3893 5065 6583 8194
0076 2115 3969 5171 6723 8240
0271 2158 4019 5361 6799 8289
0663 2248 4026 5520 6898 8653
0673 2332 4130 5548 6911 8757
0890 2375 4202 5632 6936 8776
1010 2633 4270 5645 6978 8818
1017 2676 4299 5660 7058 8853
1051 2789 4345 5683 7127 8950
1136 3141 4462 5699 7208 9048
1188 3173 4501 5944 7295 9309
1316 3312 4594 5945 7350 9318
1322 3338 4642 6000 7440 9556
1404 3356 4694 6150 7447 9665
1629 3574 4843 6329 7715 9733
1935 3743 5048 6443 7865
2001 3864 5060 6496 8056

**ROSA SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 474987
2nd Prize Rs.7000/- 31920
3rd Prize Rs.3500/-
08217 16592 22669 32802 44982
52218 78232 95076 98039 99096
4th Prize Rs.200/-
2157 2477 3444 3999 6619
7298 7594 8716 9728 9958
5th Prize Rs.100/-
0147 1844 2296 2863 3791
6330 7879 7908 8969 9842
6th Prize Rs.50/-
0065 2688 4683 6327 7319 9093
0315 2827 4687 6332 7370 9118
0360 2918 4715 6371 7484 9133
0424 2955 5015 6399 7485 9146
0783 3101 5045 6465 7664 9183
0787 3359 5062 6634 7783 9197
0795 3633 5121 6767 7827 9200
0884 3687 5196 6786 7858 9307
0910 3996 5240 6841 7935 9368
0986 4001 5271 6912 8023 9409
1131 4007 5335 6995 8438 9413
1142 4252 5421 7001 8458 9450
1253 4278 5501 7081 8695 9832
1771 4460 5510 7137 8873 9880
2591 4468 5710 7178 8929 9887
2602 4507 5884 7189 8999
2605 4573 6104 7291 9040

**DEAR SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 315675
2nd Prize Rs.7000/- 38853
3rd Prize Rs.3500/-
13553 27411 33832 40810 55195
67822 72031 76047 77244 96327
4th Prize Rs.200/-
0018 0026 1364 4459 4631
4655 5307 7019 7779 9245
5th Prize Rs.100/-
0129 2603 3092 4480 7445
8654 8741 8985 9502 9902
6th Prize Rs.50/-
0015 1647 2928 4822 6186 7703
0149 1651 2959 4841 6465 7741
0382 1722 3025 4999 6556 7773
0721 1746 3119 5040 6560 7831
0724 1874 3177 5137 6675 7992
0801 1951 3319 5161 6759 8054
0811 2080 3363 5190 6863 8107
0848 2118 3414 5281 6934 8141
0994 2229 3879 5388 6968 8264
1011 2258 3989 5497 7153 8372
1079 2476 4046 5511 7250 8651
1138 2583 4140 5517 7395 8795
1168 2693 4147 5598 7454 9128
1209 2713 4150 5688 7468 9134
1302 2826 4232 5978 7494 9296
1598 2876 4500 6028 7562
1644 2915 4780 6110 7584

**THANGAM SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 589294
2nd Prize Rs.7000/- 55543
3rd Prize Rs.3500/-
00586 04053 08398 14630 39383
40461 50903 86984 94389 95849
4th Prize Rs.200/-
0037 0507 1350 1797 3912
6289 7959 8306 8411 9032
5th Prize Rs.100/-
0002 0022 0100 3654 5484
6872 7474 9230 9591 9699
6th Prize Rs.50/-
0174 2296 3776 5462 6952 8331
0226 2391 3827 5467 6982 8353
0353 2416 3836 5624 7027 8493
0425 2537 3951 5679 7099 8550
0441 2574 4012 5985 7105 8626
0529 2912 4041 6083 7190 8672
0616 2982 4206 6088 7390 8790
0677 2985 4397 6095 7464 8816
0827 3106 4431 6217 7493 8823
1007 3191 4498 6480 7531 8936
1096 3366 4578 6488 7656 9090
1521 3525 4599 6620 7675 9095
1856 3596 4985 6621 7807 9122
1858 3597 5139 6657 7818 9520
1916 3650 5156 6690 8063 9633
1943 3719 5277 6691 8156
2161 3756 5434 6749 8159

## THE GOVERNMENT OF BODOLAND
Results of 25/08/2024
M.R.P. ₹.2/-

**NALLANERAM SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 754126
2nd Prize Rs.7000/- 38238
3rd Prize Rs.3500/-
01717 09674 24373 31024 48604
50172 54340 70794 72257 89914
4th Prize Rs.200/-
0049 0117 1396 1783 2282
4545 5850 6082 8284 9364
5th Prize Rs.100/-
0202 1803 3608 4079 4146
4558 4713 5637 6522 9060
6th Prize Rs.50/-
0158 2353 3996 5757 7197 8382
0253 2564 4022 5981 7291 8554
0356 2712 4044 6013 7306 8620
0400 3136 4218 6074 7408 8865
0544 3290 4219 6270 7442 8940
0597 3446 4305 6382 7588 8954
0709 3456 4322 6384 7768 9054
0731 3550 4357 6397 7783 9104
0889 3651 4567 6480 7791 9144
1009 3685 4735 6712 8002 9166
1122 3755 4821 6771 8043 9435
1327 3765 4833 6826 8139 9471
1347 3797 4890 6827 8180 9482
1401 3819 5027 6841 8213 9516
2012 3980 5321 6901 8296 9624
2105 3984 5411 6934 8317
2342 3994 5487 7166 8332

**KUMARAN SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 923848
2nd Prize Rs.7000/- 54033
3rd Prize Rs.3500/-
02157 02669 09577 16770 21698
40597 65758 72446 74801 76604
4th Prize Rs.200/-
1015 1411 1584 2743 4960
5114 6335 8074 8737 9553
5th Prize Rs.100/-
1076 1268 1807 2089 2849
3971 4179 8452 9341 9723
6th Prize Rs.50/-
0036 1382 2516 4041 6177 8608
0224 1397 2598 4327 6388 8799
0289 1405 2613 4432 6408 8808
0461 1431 2709 4570 6418 8931
0554 1458 2813 4581 6552 9040
0577 1522 2870 4646 6781 9160
0689 1566 3026 4768 6954 9175
0744 1740 3089 4799 7026 9202
0848 1750 3344 4857 7414 9250
0931 1915 3418 5097 7428 9418
1032 1940 3518 5117 7563 9549
1068 2010 3667 5284 7709 9829
1146 2184 3713 5294 7881 9842
1260 2271 3723 5438 7998 9917
1274 2370 3724 5627 8259 9969
1317 2401 3761 5769 8482
1340 2475 3951 6095 8523

**VISHNU SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 885469
2nd Prize Rs.7000/- 83214
3rd Prize Rs.3500/-
00868 45405 50367 52040 56216
57950 63266 64289 93751 98428
4th Prize Rs.200/-
1177 2621 2814 3445 3866
6204 6902 8800 9502 9512
5th Prize Rs.100/-
0491 1153 1773 2350 4019
4746 4809 4838 9180 9662
6th Prize Rs.50/-
0174 1807 3886 5935 7025 8337
0211 2013 3951 6021 7047 8456
0222 2109 4131 6023 7206 8516
0351 2402 4189 6078 7247 8521
0847 2435 4339 6108 7269 8560
1006 2439 4344 6413 7417 8621
1009 2513 4461 6496 7563 8854
1078 2713 4555 6587 7633 8983
1080 2873 4771 6652 7642 9107
1173 2948 4801 6723 7851 9202
1221 2965 5113 6731 7863 9356
1268 3487 5242 6765 7868 9494
1289 3521 5450 6801 7915 9496
1340 3658 5559 6815 7917 9848
1455 3827 5602 6818 8109 9883
1610 3841 5837 6940 8150
1637 3882 5856 6989 8199

**SWARNALAXMI SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 685282
2nd Prize Rs.7000/- 41977
3rd Prize Rs.3500/-
17851 28335 39428 41627 52796
63687 74407 85799 96185 96718
4th Prize Rs.200/-
0161 0665 1579 1620 1729
2003 2092 3428 4265 5127
5th Prize Rs.100/-
3642 3776 4412 4450 7126
7173 7787 7969 8332 8647
6th Prize Rs.50/-
0044 1684 3802 5279 6726 8465
0288 2001 3920 5295 6829 8638
0289 2109 3949 5328 6873 8804
0393 2127 4078 5485 6934 8812
0438 2252 4182 5530 7049 9114
0444 2336 4221 5599 7084 9214
0657 2471 4280 5610 7220 9339
0769 2847 4281 5675 7302 9520
0773 3118 4403 5862 7354 9606
0960 3285 4638 5868 7741 9616
1022 3462 4748 6012 7742 9625
1038 3558 4758 6024 7755 9708
1083 3632 4770 6101 7834 9740
1095 3734 4861 6122 7897 9819
1493 3769 5109 6321 8018 9905
1511 3774 5194 6560 8255
1523 3775 5239 6643 8289

**LION SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 173835
2nd Prize Rs.7000/- 27866
3rd Prize Rs.3500/-
16323 27430 38452 49381 49854
51661 62728 73693 84776 95686
4th Prize Rs.200/-
1438 2083 2094 2206 2460
3032 3238 5903 9258 9546
5th Prize Rs.100/-
0032 0585 1094 1106 4306
5546 5727 6333 6413 7347
6th Prize Rs.50/-
0028 1425 2900 4434 6281 8579
0037 1506 2995 4505 6328 8628
0191 1514 3011 4554 6370 8722
0307 1656 3119 4679 6401 8763
0322 1761 3174 4770 6511 8875
0423 1785 3258 4832 6865 8894
0548 2060 3303 5150 6952 8944
0645 2124 3505 5305 7136 8959
0821 2292 3526 5316 7345 9121
0825 2442 3624 5495 7364 9133
0839 2453 3643 5527 7502 9144
0908 2468 3810 5630 7803 9289
1065 2469 3903 5654 8011 9878
1218 2636 3905 5669 8175 9913
1243 2751 4105 5733 8183 9989
1321 2851 4408 6035 8249
1390 2854 4433 6142 8268

**ABBLE SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 922133
2nd Prize Rs.7000/- 65504
3rd Prize Rs.3500/-
31852 32985 41225 43389 45217
49125 54538 57072 87634 93172
4th Prize Rs.200/-
0953 1807 2710 4358 4948
6195 6669 8514 9670 9998
5th Prize Rs.100/-
0595 0698 0880 2485 3944
4245 4506 6153 9501 9615
6th Prize Rs.50/-
0057 1019 2437 4514 6216 8317
0102 1115 2471 4544 6244 8333
0198 1299 2563 4653 6345 8694
0331 1309 2587 4674 6365 8746
0386 1358 2606 4738 6405 8902
0458 1473 2884 4860 6588 9205
0632 1481 3460 4909 6774 9223
0649 1485 3464 4917 6834 9295
0666 1512 3788 4979 6882 9315
0767 1600 3983 5105 6972 9369
0811 1749 4061 5274 7754 9455
0834 1776 4079 5358 7925 9647
0836 1871 4112 5590 7948 9690
0933 1926 4155 5659 7976 9868
0945 2082 4243 5673 7983 9973
0968 2286 4298 5972 7995
0976 2311 4464 6168 8259

# మగోన్మాదులకు కళ్లెం

>> మహిళలకు 25 వేల కోట్లకంటే తక్కువే ఇచ్చారు. కానీ గత పదేళ్లలో రూ.9 లక్షలకోట్లు ఇచ్చామని అన్నారు. లఖ్‌పతి దీదీ కార్యక్రమం కేవలం మహిళల ఆదాయాన్ని పెంచడమే కాకుండా భవిష్యత్తు తరాలను శక్తివంతంచేసేందుకు ఉద్దేశించిందని మోడీ అన్నారు. 4.3 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 48 లక్షలమంది లబ్ధిదారులకోసం రూ.2500 కోట్ల నిధులను ప్రధానమంత్రి విడుదలచేసారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకోవడంలో మహిళలది కీలక పాత్ర అనిమోడీ వెల్లడించారు. కుటుంబశ్రేయస్సుకోసం మహిళగా ఎంతో తోడ్పాటును అందించినావారికి తగిన సహాయం లభించదన్నారు.

ఇటువంటి పరిస్థితుల్లోనే మహిళల శ్రేయస్సుకోసం తమ ప్రభుత్వం ఏటా ప్రయత్నాలుచేస్తోందని ఈక్రమంలో మూడు కోట్లమంది సోదరీమణులను లక్షాధికారులను చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామన్నారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల్లో పనిచేసేవారి వార్షిక ఆదాయం రూ.లక్ష దాటుతుందని అన్నారు. మహిళలపై నేరాలు ఘోరాలు క్షమించరానివాని ప్రతి రాష్ట్రానికి ఈ వేదికద్వారా స్పష్టంచేస్తున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలోని జలగాంవ్‌లో జరిగిన లఖ్‌పతిదీదీ సమ్మేళన్‌లో పాల్గొని ప్రసంగించారు. నాలుగు వ్యవసాయ సీజన్ల రాబడులను సగటున లెక్కించడం లేదా బిజినెస్ సైకిల్స్ గణించితే సగటున నెలకు పది వేలరూపాయలు కనిష్టరాబడి మహిళలకు ఉండాలని ఆవిధంగా మహిళలు స్వయంసాధికారతకు తాము కృషిచేస్తున్నట్లు చెప్పారు.

మహిళలపై నేరాలకు పాల్పడేవారికి చట్టాలను కూడా మరింత శక్తివంతంచేస్తున్నట్లు మోడీ వెల్లడించారు. స్థిరమైన ప్రభుత్వం రావాలన్నా, మరింత ప్రగతిదశలోకి మహారాష్ట్ర వెళ్లాలన్నా మహాయుతి ప్రభుత్వాన్నే మళ్లీ ఎన్నుకో వాలని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు మరింతప్రకాశించాలంటే మరింతగా పెట్టుబడులు రావాలని, మరింతగా ఉపాధి కల్పన పెరగాలని మోడీ పేర్కొన్నారు.

# చెరువుల అభివృద్ధి

>> నింపేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28,445 చిన్న చెరువులుండగా వీటిలో నీటి నిల్వ సామర్థ్యం 206.22 టిఎంసిలు. ఈచెరువుల కింద సాగయ్యే ఆయకట్టు 25.60 లక్షల ఎకరాలు. ఈ ఏడాది ఆగస్టు ముగియవచ్చినా, రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురిసినా ఈ చెరువులన్నీ పూర్తిగా నిండ లేదు. వీటిలో 76.54 టిఎంసిల నీళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మొత్తం నిల్వ సామర్థ్యంలో ఇది 37.12 శాతం మాత్రమే. ఈ పరిస్థితుల్లో చెరువులన్నీ నింపగలిగితే వాటి పరిధిలోని ఆయకట్టు సాగుకు డోకా ఉండదని, సమీపంలో భూగర్భ జలాలు పెరుగుతాయని పచ్చదనం విస్తరిస్తుందని ప్రభుత్వం యోచిస్తోంది.

చెరువులు నింపేందుకు అధికారులు భిన్న మార్గాలను ప్రతిపాదిస్తున్నారు. తదనుగుణంగా తాజాగా ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ చిన్ననీటి వనరుల విభాగం అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. రాష్ట్రంలో 108 భారీ, మధ్య తరహా ప్రాజెక్టులుండగా వీటి నుంచి సాగు, తాగునీటి సరఫరాకు ప్రత్యేకంగా కాలువల వ్యవస్థ ఉంది. ఈ కాలువల నుంచే నీటిని మళ్లించి సమీప చెరువులను నింపాలన్నది ప్రణాళిక. చెరువుకు సమీపంలో 5 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ప్రధాన కాలువలు ఎక్కడెక్కడ ఉన్నాయో, గుర్తించి అక్కడి నుంచి చెరువు వరకు పిల్ల కాలువలు తవ్వాలి గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించాలి. కొత్తగా తవ్వే కాలువల మార్గంలో రైల్వే లైను, జాతీయ రహదారులను దాటాల్సిన పరిస్థితి రాకూడదు. అటవీ ప్రాంతాలున్నా సాధ్యంకాదు. ఇలాంటి అడ్డంకుల్లేకుండా ప్రభుత్వ భూముల్లోంచే చిన్న కాలువలు పోయేలా భౌగోళికంగా పరిశీలించనున్నారు.

అవసరాన్ని బట్టి కొంత భూసేకరణ చేయడం, తక్కువ ఖర్చుతో నీటిని ఎత్తిపోయడం వంటి అవకాశాలనూ పరిశీలిస్తున్నారు. దీని వలన రాష్ట్రం వలన 38000 చెరువులకు మహర్దశను కలిగించే దిశలో చర్యలు చేపట్టారు.

# భారీ వర్ష సూచన

>> వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పుకొచ్చారు. తీర ప్రాంతంలో అలల వేగం పెరుగుతుందన్నారు. అంతర్వేది నుంచి పెరుమల్లపురం, కృష్ణాతీరంలో నాచుగుంట నుంచి పెద్ద గొల్లపాలెం వరకు అతివేగంగా అలలు వస్తాయని వెదర్ డిపార్ట్‌మెంట్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే, నెల్లూరు తీరంలో కోరమాండల్ నుంచి వట్టూరుపాలెం వరకు పశ్చిమ గోదావరి తీర ప్రాంతం అంతటా అతివేగంతో అలలు వాస్తయనిపేర్కొంది. ఈ క్రమంలో మత్స్యకారులు అలర్ట్‌గా ఉండాలని వేటకు వెళ్లొద్దని ఐఎండి అధికారులు సూచనలు చేశారు.

# కుప్పం మహిళ

>> జీవించేవారు. అయితే కోవిడ్ తర్వాత ఈ గ్రామ ప్రజలు విదేశాలకు వెళ్లడం తగ్గించేశారు. ఇటీవలే విజయలక్ష్మితో పాటు ఐదారు మంది పొట్టకూటి కోసం కౌలాలంపూర్ వెళ్లారు. అక్కడ విజయలక్ష్మి ఫ్యాన్సీ ఐటమ్స్ విక్రయించేవారు. అయితే మూడు రోజుల క్రితం విజయలక్ష్మి కౌలాలంపూర్‌లో రోడ్డుపై నడుచుకుని వెళ్తుండగా ఉన్నట్టుండి మ్యాన్‌హోల్‌లో పడిగల్లంతైంది. కాగా విజయలక్ష్మితో పాటు కౌలాలంపూర్ వెళ్లిన వారు కూడా ఆమె జాడకోసం విశేషంగా శ్రమి స్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.2.20,
కృత్తిక మ.3.54,
వర్జ్యం ఉ.7.43-9.18
దు.మ.12.43-1.33,
2) మ.3.14-4.04
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో ప్రమోషన్లు పొందుతారు. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**వృషభం :** సంఘంలో గౌరవం పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆస్తి వ్యవహారాలలో అగ్రిమెంట్లు కుదురుతాయి.

**కర్కాటకం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు ఏర్పడుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. చర్చ గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:**పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. శుభవార్తలు.

**ధనుస్సు:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**మకరం:** శ్రమాధికంతో కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**మీనం :** ఉద్యోగాలలో ఎదురైన చిక్కులు తొలగుతాయి. సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-8Pg3exHMNWJQE.qxd:26-8Pg3exHMNWJQE.qxd 01/01/01 8:37 AM Page 1



### ఏపీ మెడ్‌టెక్ జోన్ ఘనత

## మంకీపాక్స్ నిర్ధారణ కిట్

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖనలోని ఏపీ మెడ్‌టెక్ జోన్ మంకీపాక్స్ నిర్ధారణ కిట్‌ను రూపొందించి,అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఈ విషయాన్ని ఆ సంస్ధ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించింది. తమ భాగస్వామి ట్రాన్సే షియా దయాగ్నస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎంపాక్స్ వ్యాధి నిర్ధారణకు ఆర్టీ పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది. ఎర్బాఎండీఎక్స్ మంకీపాక్స్ ఆర్టి-పీసీఆర్ పేరిట కిట్‌ను అభివృద్ధి చేసింది.దీనికి ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి ధ్రువీకరణతో పాటు కేంద్ర ఆరోగ్య కుటుంబసంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి అత్యవసర అనుమతులు మంజూరయ్యాయి ఎంపాక్స్ నిర్ధారణకు దేశీయంగా రూపొందించిన తొలి టెస్టింగ్ కిట్‌ను ఇదేనని శనివారం ప్రకటించింది. ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణల్లో భారతదేశం ముందంజలో ఉందనే విషయాన్ని ఇది ప్రతిబింబిస్తోందని మెడ్‌టెక్ జోన్ సీఈఓ డా.జితేంద్ర శర్మ పేర్కొన్నారు. ఆరోగ్యరంగంలో భారతదేశ ప్రతిభను ఇదే తార్కాణమన్నరు. ఇది రెండు వారాల్లో మార్కెట్లలోకి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొవిడ్ విపత్తు సమయంలో మెడ్‌టెక్ జోన్ ఆరోగ్యరంగానికి అవసరమైన కాన్సంట్రేటర్లు, 100 వెంటిలేటర్లు ఇక్కడ తయారయ్యాయి.

### సీమ మీదుగా

### బెంగళూరు-గుల్బర్గా మధ్య

## వినాయక చవితి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 25 ప్రభాతవార్త:** రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ బెంగళూరు- గుల్బర్గా-బెంగుళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06589 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 05, 06, 07 తేదీల్లో బెంగుళూరు నుంచి రాత్రి 9:15 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7:40 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06590 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 06, 07, 08 తేదీల్లో గుల్బర్గా ను ంచి ఉదయం 9:35 గంటలకు బయల్దేరి, అదే రోజు రాత్రి 8:00 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మ ధ్యంలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం రోడ్, రాయచూరు, యాద్గీర్, వాడి, షాహాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

### టిటిడి పరిపాలన భవనంలో

# అగ్నిప్రమాదానికి వారంరోజులు!

### అసలు కారణాలు తెలియని వైనం

**తిరుపతి,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** మినీ సచివాలయం టిటిడి తిరుపతిలోని ప్రధాన పరిపాలన భవనంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (బైపాస్‌రోడ్డు సబ్‌డివిజన్) కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగి వారంరోజులు కావస్తున్నా అసలు కారణాలు సమాధానం లేని ప్రశ్నగానే మారాయి. గత శనివారం 17వతేదీ మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో పూజల పేరుతో దీపం వెలిగించారని చెప్పిన మాటలు నమ్మశక్యంగా లేకపోగా ఆ సమయంలో పూజలు చేయడం వల్ల దీపం క్రిందజారి మంటలు వ్యాపించాయనే ఘటనపై కూడా ఇప్పటికీ



స్పష్టత లేకపోతోంది. అసలు ఈ ప్రమాదం జరగడానికి బాధ్యులెవరనేది విజిలెన్స్,పోలీసుల విచారణ ఎంతవరకు వచ్చిందో కూడా రహస్యమే. ఈ ప్రమాదానికి కారకులెవరు? బాధ్యులెవరనేది? సమాధానం లేని ప్రశ్నలుగానే మిగిలిపోయాయనేది టిటిడి వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో 1,500కోట్లకుపైగా నిధులు దుర్వినియోగం, పక్కదారిపట్టించారని, కమీషన్లు దండుకున్నారనే ఆరోపణలు వేళ, ప్రభుత్వ విజిలెన్స్ విచారణసాగుతున్న సమయంలో టిటిడి డిఇఇ ఎన్.భాస్కర్ 5వ నంబర్ కార్యాలయంలో దీపం వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో ఫైళ్ళు పాక్షికంగా కాలిపోయాయని అధికారులు చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. టిటిడి నిధులతో రోడ్ల నిర్మాణంపై నిధులు వ్యయం, దుబారా నిధుల ఫైళ్ళు కాలిపోయాయానేది సందేహాలు. అయితే ఈ వివరాలన్నీ కంప్యూటరీకరణ చేయడం, ఇ ఫైలింగ్ విధానంలో భద్రంగానే ఉన్నాయని సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఓ శ్రీధర్ అదేరోజు మీడియాకు వెల్లడించడం కొంత ఊరట కలిగిస్తుందా అనేది అర్థంకాని ప్రశ్న.

## భక్తులకు అసౌకర్యం లేకుండా లడ్డూ ప్రసాదాల విక్రయాలు

### మాడవీధుల్లో ప్రవేశ, నిష్క్రమణ సాఫీగా ఏర్పాటు

### అదనపు ఇఒ వెంకయ్య చౌదరి తనిఖీలు

**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి రోజూ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు దర్శనానంతరం అసౌకర్యం లేకుండా లడ్డూలు కొనుగోలుచేసేలా చూడాలని ,అందుకు అవసరమైన రీతిలో సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తుల రద్దీ సమయంలో కూడా లడ్డూకౌంటర్ల వద్ద నిరీక్షణ లేకుండా త్వరితగతిన లడ్డూలు అందించాలన్నారు. అలాగే రానున్న అక్టోబర్‌లో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో మాఢవీదుల్లోకి గ్యాలరీల్లోకి భక్తులు ప్రశాంతంగా ప్రవేశించేలా, తిరిగి బయటకు వెళ్ళేలా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఉండాలన్నారు. ఇక్కడ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. టిటిడి అదనపు ఇఒగా బాద్యతలు




చేపట్టిన తరువాత ఆదివారం ఉదయం వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ అల్లంసురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్‌తో కలసి లడ్డూకౌంటర్లు, మాఢవీధులను తనిఖీ చేశారు. ఇక్కడ భక్తులు అందుకుంటున్న లడ్డూలు, ఉదయం వేళ కొన్ని కౌంటర్లు పనిచేయకపోవడం, కల్యాణలడ్డూలు, వడలు భక్తులకు విక్రయాలు తదితరవాటిని నిశితంగా గమనించారు. ఉదయంనుండి రాత్రి వరకు అన్ని కౌంటర్లు పనిచేయాలని పోటు ఎఇఒ శ్రీనివాసులును ఆదేశించారు. లడ్డూకౌంటర్ల వద్ద భక్తుల రద్దీని నియంత్రించేలా చూడాలని ఏవిఎస్ఒను ఆదేశాలిచ్చారు. గరుడసేవరోజు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి సాఫీగా వాహ నసేవతోబాటు మూలవిరాట్టును దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. లడ్డూలను త్వరగా భక్తులకు విక్రయించాలన్నారు.

## సిఎం చంద్రబాబుతో మందకృష్ణ భేటీ



**విజయవాడ ఆగస్టు 25 ప్రభాత వార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మార్యదపూ ర్వంగా కలిశారు. ఎక్స్ వేదికగా మందకృష్ణ ఈ విష యాన్ని వెల్లడించారు. హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో శనివారం ఈ భేటీ జరి గింది. ఈ సందర్భంగా కృష్ణ మాదిగను సత్కరించారు. ఎస్సీ వర్గీకరణ తాజా రాజకీయ పరిస్థితులపై ఇద్దరూ చర్చించారు.సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఏపీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని మంద కృష్ణ చంద్రబాబును అభ్యర్థిం చారు.గతంలో ఉమ్మడి ఏపీలో చంద్రబాబు నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసారు. న్యాయపరమైన అంశాల రీత్యా మధ్యలో నిలిపి వేసారు.ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలరీతిలో తీర్పును ఇచ్చింది. ఈ అంశంపై కొన్ని మార్గదర్శకాలు రూపొందించి అమలు చేస్తామని చంద్రబాబు మంద కృష్ణకు స్పష్టం చేసారు.

## మాదిగల సమస్యల పరిష్కారానికి చర్యలు: మంత్రి మండిపల్లి



మాదిగల ఆత్మీయ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాయచోటి పట్టణం బస్టాండు సమీపంలోని ఎన్జీవో హోంలో ఆదివారం జరిగిన మాదిగల ఆత్మీయ సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మాదిగల రిజర్వేషన్లకు ఎలాంటి భంగం కలగకుండా ఎమ్మార్పీఎస్‌కు కేటాయించిన ఉద్యోగాలు మీకే దక్కేటట్లు చర్యలు చేపడతామన్నారు. మాదిగల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. రాబోయే రోజుల్లో రాయచోటి పట్టణంలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.



## కొత్తపేటలో సందడి చేసిన సినీ హీరో బాలకృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 25, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదివారం అం బేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో సందడి చేశారు. స్థానిక ఆర్.ఎస్.బీసీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఒక వివాహ రిసెప్షన్ వేడుకకు ఆయన హాజరయ్యారు. పుల్లేటికుర్రుకు చెందిన ప్రముఖ సిద్ధాంతి కారుపర్తి నాగేశ్వరరావు కుమారుడు రిసెప్షన్ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన బాలకృష్ణను చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. ఈ సందర్భంగా ఆయనకు కొత్తపేట ఎమ్మె ల్యే బండారు సత్యానందరావు, టిడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేనపార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ తదితరులు వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి చిత్ర పటం అందజేసి స్వాగతం పలికారు.

స్వాగతం పలికిన వారిలో కరుటూరి నరసింహారావు, సర్పంచ్ బూసి జయలక్ష్మి ఉన్నారు.

## చిరస్మరణీయులు ఆధునిక మహర్షి నరసింహారావు మాష్టారు

### నరసింహారావు సంస్మరణ సభలో పలువురు ప్రముఖులు




కెఆర్ఎల్ నరసింహారావు సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :** అధ్యయనం, భోదలతోపాటు ఆచరణను ఆదర్శంగా అందిస్తూ వేలాదిమంది శిష్యుల హృదయాల్లో కొలువుతీరిన మహామనిషి, ఆధునిక మహర్షి నరసింహారావు మాష్టారు అంటూ పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు శ్లాఘించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాలలో హెడ్‌ఆఫ్‌ఇంగ్లీష్ అధ్యాపకునిగా పనిచేసి విశ్రాంత జీవితం గడుపుతూ ఇటీవల కన్నుమూసిన కెఆర్ఎల్ నరసింహారావు సంస్మరణ సభ ఆదివారం ఉదయం గం.11ల నుండి మధ్యాహ్నం గం.3ల వరకు కొనసాగింది. వేలాదిమంది విద్యార్థులకు ఆంగ్ల విద్యతోపాటు ఆధ్యాత్మిక విద్య, సునిశితమైన జీవన విధానం, సత్య నిర్ధారణ, ఆత్మపరిశీలన వంటి అమూల్య విషయాలను అత్యంత సులభంగా అవగతమయ్యేట్లు బోధిస్తూ దేవుడు మాష్టారుగా కీర్తి గడించిన నరసింహారావు మాష్టారు నిగర్వెగా, నిత్యశోధకునిగా, విద్యార్థులపట్ల, సత్యాన్వేషికులపట్ల ఆయన చూపే శ్రద్ధ, పారమార్థిక సత్యాలను సులభతరమైన భావాలతో, తదనుగుణమైన ఉపమానాలతో ఆంగ్ల, సంస్కృత, తెలుగు భాషల్లో అనర్గళంగా ఉపన్యశిస్తూ ప్రతిఒక్కరిపట్ల ఆయన చూపిన ప్రేమాభిమాల గురించి సభలో వక్తలు కొనియాడుతూ సజల నేత్రాలతో అశ్రుతాంజలి ఘటించారు. 2001వ సంవత్సరంలో పదవీ విరమణ చేసిన తర్వాత జగ్గయ్యపేట మిట్టగూడెంలో ఒక స ంస్ధను స్థాపించి ప్రోపగాండా ఆఫ్ హ్యూమన్ వాల్యూస్, కల్చర్, లిట్రేచర్, కెరియర్ గైడెన్స్, ఇండియన్ హెరిటేజ్, అరబిందో సైసైటీ స్థాపించి యువతకు మర్గదర్శకత్వం చేసిన అనేక కార్యక్రమాల గురించి సభలో వక్తలు గుర్తుచేసు కున్నారు. ప్రముఖ తాత్వికులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత గెంటేల వెంకటరమణ మాష్టారు చిరస్మరణీయులుగా కీర్తిస్తూ సంతాప సందేశం పంపారు. రచయిత, ఉపాధ్యాయులు సుశర్మ సంపాదకీయంలో రూపొందించిన కెఆర్ఎల్ఎన్ సంస్మరణ సంచికలను ఆయన సతీమణి విజయలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

సభకు విద్యావేత్త వడ్డేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సభలో మాష్టారి సతీమణి విజయలక్ష్మి శ్రీ, కుమారుడు మురళీకృష్ణ, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ విప్ సామినేని ఉదయభాను, స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాత య్య), కళాశాల పాలకవర్గ సభ్యులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది గెంటేల అశోకచక్రవర్తి, కోదాడ ప్రాంత సాహితీవేత్త సుశర్మ, కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్స్ మేజర్ ఎస్‌వివి సత్యనారాయణ, డాక్టర్ ఈశ్వరయ్యశెట్టి, డాక్టర్ జిడివి ప్రసాద్, కళాశాల ఏఓ కె సత్యనా రాయణ రావు, విశ్రాంత అధ్యాపకులు షేక్ అబ్బాస్‌అలీ, లక్ష్మీనారాయణ, అధ్యాపకులు హసీమ్, రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పిరాట్ల శ్రీశైలశాస్త్రి అసంఖ్యాక శిష్యులు, స్నేహితులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## గోవిందుని సన్నిధిలో రేపు గోకులాష్టమి ఆస్థానం

**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడుగా ఆనాడు తన జన్మదినాన్ని గోపికలు, ద్వారకవాసుల మధ్య వేడుకగా జరుపుకున్నట్లు, కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి చెంత గోకులాష్టమి ఆస్థానం అత్యంత కన్నులపండువగా జరగనుంది. 27వతేదీ మంగళవారం (రేపు) శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. గోగర్భవ్ డ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయ మర్ధనుడికివిశేష అభిషేకాలు జరిపిస్తారు. అదేరోజు రాత్రి వెంకన్న ఆలయంలోని బంగారు వాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోజు బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పి స్తారు. ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమం జనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశా రాధనం చేస్తారు.

**ఎల్లుండి ఉట్లోత్సవం:** గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్స వం అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటు చేస్తారు. స్థానికులతోబాటు ఆలయ అర్చకులు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిలపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సా హంతో 28వతేదీ బుధవారం సాయంత్రంఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు ఆర్జిత బ్రహ్మోత్స వం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.







## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం

### పలువురు ప్రముఖుల ఆకాంక్ష

**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం భారత క్రికెటర్ ఉమేష్‌యాదవ్ కుటుంబం, సినీ గీత రచయిత రామజోగయ్యశాస్త్రి కుటుంబం, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారి ఆలయంలోనికి చేరుకున్నారు. మూల విరాట్టును దర్శించుకుని స్వామి వారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయం లోపల స్వామివారి దర్శనం బాగా జరిగిందని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.



## అలిపిరి తనిఖీ కేంద్రంవద్ద భద్రత మరింత పటిష్టం

### వాహనాలు,లగేజీ చెకింగ్‌పై డిఎస్పీ విజయశేఖర్ స్వయం పరిశీలన

**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న భక్తులు ప్రధాన ప్రవేశమార్గం తిరుపతి అలిపిరిలోని సప్తగిరి తనిఖీకేంద్రం వద్ద భద్రతను మరింత పటిష్టం చేయాలని తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్ సూచించారు. ఇక్కడ తనిఖీలు ఆదరాబాదరా చేస్తుండటం వల్ల కొంతమంది తనిఖీలను తప్పించుకుని అన్యమత స్టిక్కర్లు, నిషేధిత వస్తువులు తిరుమలకు తీసుకు వచ్చేస్తున్నారన్నారు. అంతేగాక తిరుమలకు వచ్చే యాత్రికుల లగేజీలను, వాహనాలను మరింత నిశితంగా తనిఖీ చేయాలన్నారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. దేవదేవుని బ్రహ్మోత్స వాలకు ముందు కొండకు నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా, భక్తులు ప్రశాంతంగా తిరుమలకు చేరుకునేలా చూడటంలో భాగంగా తిరుమల డిఎస్పీ విజయశేఖర్ ఆదివారం ఉదయం అలిపిరి తనిఖీ కేంద్రంలో పరిశీలించారు. ఇక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్‌పిఎఫ్, టిటిడి సెక్యూరిటీ, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించే అంశాలను స్వయంగా పరిశీలించారు. లగేజీ స్కానర్ల వద్ద తనిఖీలు గమనించారు. ఇక్కడ యాత్రికులకు అసౌకర్యం లేకుండా తనిఖీలు చేసి త్వరగా ముందుకు కదిలేలా చూడాలని సూచనలు చేశారు.

ఈ తనిఖీల్లో అలిపిరి ఏవిఎస్ఒ రాజశేఖర్, భద్రత సిబ్బంది ఉన్నారు.



## భక్తుల భద్రతే ధ్యేయంగా విధులు

### ఆలయాల వద్ద అనుక్షణం అప్రమత్తత

**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల,తిరుపతిలోని పలు ప్రధాన ఆలయాల సందర్శనకు దేశవిదేశాలనుండి తరలివస్తున్న యాత్రికులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రత్యేకంగా ఆక్టోపస్ దళాలు పహరాకాస్తున్నాయి. నిత్యం ఆక్టోపస్ దళాలు డేగకళ్ళతో ఆలయాల పరిసరాల్లో, ఆలయాల వద్ద గస్తీ ఉంటున్నారు. తిరుచానూరులోని పద్మావతిఅమ్మవారి ఆలయానికి విచ్చేస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతున్న సమయంలో భక్తులకు భద్రత కల్పించడమే, ఆలయ రక్షణకు ఆక్టోపస్ దళాలు గస్తీ చేస్తున్నాయి. ఆదివారం వేకువజామున ఆలయం పరిసరాల్లో తమ విధుల్లో భాగంగా ఏదేని ఉపద్రవం కలిగినపుడు భక్తులను ఎలా రక్షించాలి అనే విషయాలను మాక్‌డ్రిల్ ద్వారా చూపారు.

ఆక్టోపస్ దళాలు ఏటా మాక్‌డ్రిల్ నిర్వహణలో భాగంగా ఆదివారం ఉదయం టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది విఎస్ఒ నందకిశోర్, ఏవిఎస్ఒ సతీష్‌తో కలసి ఆక్టోపస్ దళాలు మాక్‌డ్రిల్ చేశాయి.

వార్త


రాపిడిలేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.

-చార్లెస్ డీగాల్

# యుద్ధభూమిలో 'శాంతి' కపోతం!

ప్రధాని నరేంద్ర మోడీ ఈ వారంలో నిర్వహించిన యూరోప్ పర్యటనలో భారత్‌కొత్త విదేశాంగ విధానానికి తెరలేపిందన్న సూచన కనిపించింది. ఇది మంచి విధానమాకాదా అన్నది ముమ్ముందు నిర్ధారణ అవుతుంది. అయితే ఈపర్యటన ద్వారా తాము ఎవ్వరికీ దూరం కాదు. ఎవ్వరికీ చేరువకూడా కాదన్న వైఖరిని ప్రదర్శించింది. స్పష్టంగా చెప్పాలంటే తాము తటస్థ వైఖరితోనే ఉన్నామని ప్రధాని నరేంద్రమోడీ పర్యటన రుజువుచేసింది. యూరోప్‌లోని పోలండ్, ఉక్రెయిన్ దేశాల్లో మోడీపర్యటన ముఖ్యంగా ఉక్రెయిన్ పర్యటన ఇప్పుడు ప్రపంచదేశాలను ఆకర్షించింది. ప్రత్యేకించి అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు ఈ పర్యటనను ముందు విమర్శించినా తర్వాత పరిశీలనాత్మక దృక్పథంతో వ్యవహరించాయి. పోలెండ్ పర్యటన సర్వసాధారణంగానే కనిపించినా ప్రధాని ఉక్రెయిన్ పర్యటనమాత్రం ప్రపంచనేతల దృష్టిని భారత్‌వైపు మళ్లించేలా చేసింది. వాస్తవానికి నాటోకూటమిలో పోలెండ్ చేరిన తర్వాత ఈరెండు దేశాల్లోను భారత ప్రధానులుకానీ అధ్యక్షులు కానీ పర్యటించలేదు. పోలెండ్ నాటోలో చేరిన తర్వాత భారత్ ప్రధాని తొలిసారి నిర్వహించిన పర్యటన అని చెప్పాలి. అలాగే 26 ఏళ్లక్రితం స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన ఉక్రెయిన్‌లోను భారత ప్రధానులు పర్యటించలేదు. ఉక్రెయిన్‌పై ప్రకటించిన దండయాత్ర తర్వాత గడచిన మూడేళ్లుగా ఉక్రెయిన్ మరుభూమిని తలపిస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధవిరమణకు జోక్యంచేసుకోవాలని వాస్తవానికిభారత్‌పై పశ్చిమదేశాల ఒత్తిడికూడా తీవ్రస్థాయిలోనే ఉంది. అయినప్పటికీ భారత్ తటస్థంగానే ఉంటూ వచ్చింది. యుద్ధాలశకం ముగిసిందని, చర్చలు, సంప్రదింపులు, దౌత్యపరంగానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెపుతూ వచ్చింది. యుద్ధంవల్ల నష్టంతప్ప ఒరిగేదేమీ లేదని కూడా భారత్ చెపుతూ వచ్చింది. అయితే ఇప్పుడు ప్రధానిగా మూడోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత మోడీ నిర్వహించిన యూరోప్ పర్యటన మొట్టమొదటి పర్యటనగానే భావించాలి. అందులోనూ యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో చేసిన పర్యటన అక్కడి పరిస్థితులను భారత్ కూడా స్వయంగా పరిశీలించినట్లవుతుంది. పోలెండ్‌లో తన పర్యటనను ముగించుకున్న ప్రధాని ఎకాఎకీన 11 గంటలపాటు రైలులోనే ప్రయాణించి మొత్తం యుద్ధభూమిని సందర్శించగలిగారు. అనంతరం జరిగిన ద్వైపాక్షిక భేటీలోకూడా రెండుదేశాలు ముందు పరస్పరం చర్చించుకోవాలని, శాంతి నెలకొల్పేందుకు భారత్‌సర్వత్రా సంసిద్ధంగా ఉంటుందని ప్రకటించి మోడీ ఇప్పుడు ప్రపంచ దేశాలకు మార్గదర్శకులయ్యారు. గతంలోఇటలీ, టర్కీ వంటి దేశాలు కూడా మధ్యవర్తిత్వానికి ముందుకు వచ్చాయి. అలాగే మరొకదశలో చైనాకూడా మధ్యవర్తిత్వానికి ముందుకువచ్చింది. కానీ పరిస్థితులు అప్పటికే చేయి దాటిపోయాయి. ఒకరిపై ఒకరు క్షిపణులతో దాడులకు ఉపక్రమించడం, ప్రపంచంలోనే అతిపెద్ద అణుకేంద్రంగా ఉన్న ఝపోరిఝియాపైనా క్షిపణుల దాడులు జరగడం వంటివి ఎదురవుతున్న ముప్పును ప్రపంచదేశాలు గుర్తించాయి. నాటోకూటమి 75ఏళ్ల వార్షికోత్సవం సందర్భంలో ప్రధానిమోడీ రష్యాలో పర్యటించడం అమెరికాకు ఒకింత ఆగ్రహం కలిగించినా తర్వాత అమెరికా ఆగ్రహాన్ని కూడా భారత్ చల్లార్చగలిగింది. పాశ్చాత్యదేశాలతో సత్వరమే రష్యాను ఉక్రెయిన్ సులువుగా జయిస్తుందని భావించిన అమెరికా ఆశలు కూడా అడుగంటాయి. అందువల్లనే ఇప్పుడు చర్చలవైపు భారత్‌ను దూతగా పంపించిదన్న సంకేతాలు కూడా వెలువడుతున్నాయి. గతంలో చైనా శాంతిదూతగా వ్యవహరించేందుకు ముందుకువచ్చినా ఆ ప్రతిపాదనల్లో ఎక్కువ రష్యాకు అనుకూలంగానే ఉన్నాయన్న విమర్శలతో వెనకడుగు వేసింది. ఈసమయంలో భారత్‌పై ఆశలు పెరగడం రెండు దేశాలు, అటు నాటోకూటమికి కూడా సహజమే. ఇదే అదనుగా భారతప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటించి ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీభుజం తట్టారు. ఉక్రెయిన్ గడ్డమీది నుంచే రష్యా, ఉక్రెయిన్ దేశాలు రెండూ ముందు పరస్పర చర్చలకు రావాలని, అందుకు నాటోకూటమి వేదిక సిద్ధం చేస్తే భారత్ అందుకు అన్నివిధాలా సహకరిస్తుందని హింసను వీడాలని, పౌర నష్టంతోపాటు ఆస్తినష్టం, ఆర్థికనష్టం పెచ్చుమీరిపోతున్న ఉక్రెయిన్ ఈ ప్రతిపాదనను అంగీకరించేందుకు ముందుకు వచ్చినా ఆధునిక నియంతగా పేరుతెచ్చుకున్న పుతిన్ అంగీకరిస్తారన్నది అనుమానమే. అందువల్లనే ఇప్పుడు అగ్రరాజ్యాలన్నీ ఏకమై భారత్‌పై ఈ గురుతర బాధ్యతను మోపాయని పరోక్షంగా అర్థం అవుతోంది. భారత ప్రధాని ఉక్రెయిన్ జాతీయ జెండా దినోత్సవం సందర్భంగా ఆదేశ అధ్యక్షుడు ఆహ్వానం మేరకు వెళ్లినట్లు అధికారికంగా ప్రకటించినా శాంతిచర్చలవైపు ఆదేశాన్ని కూడా సమాయత్తం చేయడానికేనని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. రెండున్నరేళ్లుగా యుద్ధం కొనసాగుతున్న తర్వాత ఇటలీ, జర్మనీల్లో జరిగిన జి-7 సదస్సుల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని ప్రధానిమోడీ కలిసారు. అయితే ఇప్పుడు మోడీ పర్యటనను కొందరు వ్యతిరేకిస్తున్నా అధికశాతం ఆమోదిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా రెండుదేశాల మధ్యయుద్ధ వాతావరణం సద్దుమణుగుతుందన్న ఆశలు ప్రపంచ దేశాల్లో పెరుగుతున్నాయి. రష్యాలోకి ఉక్రెయిన్ పెద్ద ఎత్తున చొరబడుతున్న దశలో రష్యా ప్రతిదాడులు తీవ్రం గానే ఉంటాయని ఈతరుణంలోమోడీ పర్యటన ఉక్రెయిన్‌కు ప్రతికూలమే అవుతుందన్న వాదనలు కూడా ఉన్నాయి. భారత ప్రస్తుతవిదేశాంగ విధానం సరైనదేనని, యూరోప్ దేశాలతో అనుసరిస్తున్న విదేశాంగ విధానం కొత్తవ్యవస్థకు బీజం వేస్తుందనికూడా పెద్దలు అంగీకరిస్తున్నారు. అయితే యుద్ధవిరమణకు భారత్‌పై ఒత్తిడి ఎంతమాత్రం లేదన్న అంశాన్ని మాత్రం కొట్టివేస్తున్నారు. అదే సందర్భంలో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతిస్థాపనకు మధ్యవర్తిగా మోడీ కృషిఫలిస్తే భారత ప్రతిష్ట మరింతగా విశ్వవ్యాప్తం అవుతుందనడంలో అతిశయోక్తిలేదు.

మన సమస్యలకు పరిష్కారాలు మన దగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.



షేక్స్పియర్

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

# ప్రజావాక్కు



## ఉపాధ్యాయులకు పని భారం తగ్గించాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లలో మరుగుదొడ్ల పర్యవేక్షణ నిమిత్తం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఐ.ఎం.ఎం.ఎస్ యాప్ ప్రధానోపాధ్యాయులు రోజూ టాయిలెట్ ఫొటోలు తీనవసరం లేదు. కానీ ప్రతి సోమవారం, గురువారం వారి గ్రామ సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ పాఠశాలనుసందర్శించి టాయిలెట్ ఫొటోస్ తీసేలా పర్యవేక్షించాలి. అలాగే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ లేదా వైస్ ఛైర్మన్ లేదా సభ్యులు గానీ ప్రతి బుధవారం, శుక్రవారం పాఠశాలను సందర్శించి టాయిలెట్ ఫొటోస్ తీసేలాపర్యవేక్షించాలి. ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజూ మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడుగంటల ముప్పై మధ్యలో తప్పనిసరిగా ఇన్స్పెక్షన్ ఫామ్ పిల్ చేసే రిమార్క్స్ సబ్మిట్ చేయాలి. పాఠశాలలో కొత్తగా ఎస్ఎంసి కమిటీ ఎన్నిక చేయబడింది. కాబట్టి ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దుచేయాలి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పున:సమీక్షించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## పెరిగిపోతున్న నేరాలు

ఇటీవల కాలంలో కొన్ని చోట్ల మనదేశంలో నేర ప్రవృత్తి ప్రజలలో పెరగడం ఆందోళనకరం. చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకోవడం లేకపోతే హత్యలు చేయడం, అమ్మాయిలను వేధించడంచూస్తుంటే మనదేశ పరిస్థితి ఇలా కావడం బాధాకరం. రాజకీయ నాయకులు డబ్బులు ఖర్చుపెట్టి, ఎలక్షన్లలో గెలిచి పదవులు పొంది, తిరిగి డబ్బు సంపాదన కొరకే ఆలోచిస్తున్నారు. ఇటువంటి నేరాల మీద ఫోకస్ పెట్టడంలేదు. మనదేశ ప్రజలను సన్మార్గంలో నడిపించడం నాయకులు, అధికారుల కర్తవ్యం.

-కె.రామారావు, నల్గొండ జిల్లా

## విద్యారంగంపై ప్రభావం

పలురంగాలలో పలు మార్పులు సంభవిస్తుంటాయి. అందులో ప్రధానమైనది రాజకీయ రంగం ఒకటి. అవి రాజకీయం వరకు పరిమితం చేస్తే మంచిదే. కానీ ప్రధానంగా విద్యారంగం మీద ప్రభావితం కావడం వలన భవిష్యత్తరాలు అనేక సమస్యలు ఎదుర్కోవలసిన వస్తుంది. పార్టీలు మారినప్పుడల్లా యూనివర్సిటీలపేర్లు మార్చడంతో విద్యారంగంపై ప్రభావం చూపుతుంది.

-పి.నాగరాజు, కర్నూలుజిల్లా

## కరవైపోతున్న మానవ సంబంధాలు

కనుమరుగైపోతున్న మానవతా విలువలు, కరవైపోతున్న మానవ సంబంధాల దృష్ట్యా విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశాల ద్వారా నైతిక విలువల బోధన చేయడం ఎంతో అవశ్యకం. ప్రపంచీకరణ కారణంగా బోధన అంశాలలో, బోధన పద్ధతులలో గణనీయమైన పురోగతి సాధించినా మన సంస్కృతిని విస్మరిస్తూపోవడం శోచనీయం. విద్యఅనేది పూర్తిగా ధన సేకరణకు సంబంధించిన అంశంగా భావించకూడదు. సమాజ శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకోగలగాలి. నిరాడంబర జీవనం, నిరహంకారం, నిరంతర సంపర్కం, సామరస్య జీవనం, సమాజం పట్ల శ్రేష్ఠ భావన అనే ఈ ఐదు గుణాలు పిల్లలకు విద్య ద్వారా నేర్పించగలగాలి. అప్పట్లో ఇలాంటి సద్గుణాలు నేర్పేందుకు గురుకులాలు ఉండేటివి, ఇప్పుడు ఆ బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

-టి. ధనుంజయ రెడ్డి, గుంటూరుజిల్లా

## తెలంగాణ సమ్మిళిత వృద్ధి

తెలంగాణ సమ్మిళిత వృద్ధికి గతప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పథకం, చేపల పంపిణీ పథకాలు ఎంత మాత్రం సహాయపడ్డాయి అని ఆలోచిస్తే బాగుండేది. గొర్రెల పంపిణీ తరువాత జరిగిన అభివృద్ధి, పెరిగిన జీవన ప్రమాణ స్థాయీ గురించి చర్చించడమో లేక మూల్యాంకనం చేయడమో మరిచినారు. ఇప్పుడు స్త్రీశక్తి పేరిట ప్రవేశపెట్టి స్వయంసహాయ బృందాలకు కోటి రూపాయల చొప్పున అందచేయడం అట్లా మొదటి దశలోఐదువేలగ్రామాలకు అందచేయడంమూలంగాఅలాగే నైపుణ్య కార్యక్రమం అమలు మూలంగా తెలంగాణ జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుంది. చిన్న పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా తెలంగాణలో మహిళా కార్మిక శక్తి భాగస్వాములు అవుతారు. అందువల్లచిన్నపరిశ్రమల స్థాపన ఒకగొప్ప మార్పు అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

## ఆటోల భద్రత ప్రశ్నార్థకం

విద్యార్థులను బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9 గంటలలోపు నగర వీధుల్లో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్క ఆటోలో కనీసం పది నుంచి పన్నెండు మంది విద్యార్థులను కుక్కేస్తున్నారు. స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-జి.సుశీల, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# ఒబిసి వర్గీకరణ ఎప్పుడు?

*బ్రిటిషు ప్రభుత్వకాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాలవారీగా జనాభా గణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ ఈ కమిషన్ కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసుకొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాల వారీగా బిసివర్గాల జనాభావివరాలు సేకరించాలన్న డిమాండ్‌ను కేంద్రంలోని బిజెపికూటమి ప్రభుత్వం స్వార్థ రాజకీయాలతో ఖాతరు చేయడంలేదు. దేశంలోని పౌరులందరూ సమానమనే భావన కేంద్రంలోని కూటమి ప్రభుత్వానికి ఉన్నట్లయితే రోహిణి కమిషన్ నివేదికను తక్షణం బహిర్గతం చేసి ఒబిసి వర్గీకరణ చేయాలి. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా జనాభా వివరాల సేకరణలో భాగంగా ఒబిసి కులాల గణన కూడా చేసిదేశంలోని అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ సమానంగా దక్కేలా చేయాల్సిన అవసరం ఉంది.*



అన్నవరపు బ్రహ్మయ్య

వెనుకబడిన తరగతులు (ఒబిసి) విభజనకు సంబంధించి ఉత్తర్వుల కోసం దేశవ్యాప్తంగా బిసి వర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాలకు సంబంధించిన వర్గీకరణకు సుప్రీంకోర్టు ధర్మాసనం సానుకూలంగా తీర్పురావడంతో ఒబిసి వర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. పిబి మండల్ కమిషన్ సిఫారసుల మేరకు 1990లో అప్పటి ప్రధాన మంత్రి వి.పి సింగ్ పుణ్యమా అని ఒబిసిలకు కేంద్రప్రభుత్వ శాఖలలో విద్య, ఉద్యోగ విషయాలలో 27 శాతం రిజర్వేషన్ల అమలు చేయడం ప్రారంభమైంది. కేంద్రప్రభుత్వం మాత్రం ఒబిసి రిజర్వేషన్‌లను అమలు చేసే సమయంలో ఒబిసిలందరిని ఒకే కేటగిరిగా పరిగణిస్తోంది. ఒబిసి జాబితాలో 2,600 కుపైగా కులాలు ఉన్నాయి. అయినా రిజర్వేషన్ ఫలాలను మాత్రం అభివృద్ధి చెందిన నాలుగైదు బిసి కులాలవారే అందిపుచ్చుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఒబిసి జాబితాలోని అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా ఒబిసి వర్గీకరణ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను ఢిల్లీ హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ జి.రోహిణి నేతృత్వంలో అక్టోబరు 2, 2017న కమిషన్ ఏర్పాటు చేశారు. ఆనాడు నిర్ణయించిన ప్రకారం ఈ కమిషన్ 12వారాల నివేదిక సమర్పించాల్సి ఉంది. కాని దాదాపు ఆరు సంవత్సరాల తర్వాత కమిషన్ ఎట్టకేలకు 2023, జులై 21వ తేదీన నివేదిక సమర్పించింది. కానీ నేటి వరకు బహిర్గతం కాలేదు. ఇతర వెనుకబడిన తరగతుల వర్గీకరణ అంశం రాజకీయ పార్టీల ఓట్ల సమీకరించే సాధనంగా వినియోగించుకుంటున్నారనే కానీ ఆచరణలో మాత్రం మొండిచేయి చూపిస్తున్నారు. రాజకీయాలలో కూడా ఇదే పరిస్థితి. మండల కమిషన్ నివేదిక ప్రకారం దేశ జనాభాలో 52 శాతం బిసి సామాజిక వర్గాలున్నప్పటికీ చట్టసభలలో బిసి సభ్యుల సంఖ్యఏనాడూ 20 శాతానికి మించలేదు. అగ్రకులాలు ప్రాధాన్యత కలిగిన హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో బిసి పార్లమెంటు సభ్యుల సంఖ్య 12శాతానికి మించడం లేదు. రాజకీయ పార్టీలు ఎన్నికలకు ముందు సీట్ల కేటాయింపుల్లో బిసిలకు ప్రాధాన్యత ఇస్తామంటూ ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆచరణలోకి వచ్చేసరికి గెలుపు గుర్రాలు, సామాజిక సమీకరణల నేపథ్యంలో తగిన సీట్లు కేటాయించలేకపోతున్నారు. ఇటువంటి అనేక సమస్యలకు జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక ద్వారా పరిష్కారం లభిస్తుందనే భావన వ్యక్తం అవుతోంది. జస్టిస్ రోహిణి కమిషన్ ఒబిసిల కేంద్ర జాబితాలో చేర్చబడిన వివిధ కులాలు, వర్గాలసాపేక్ష జనాభాను నిర్ణయించడమే కాకుండా ఆయా వర్గాల విద్య, ఉపాధి, ఆర్థికస్థితి గురించి సమాచారాన్ని కూడా అందిస్తుంది. జస్టిస్ రోహిణి కమిషన్ సేకరించిన సమాచారం ప్రకారం మొత్తం ఒబిసి కులాలలో దాదాపు 900 బిసి కులాలు విద్య, ఉద్యోగం, స్వయంఉపాధి వంటి అంశాలలో ఒక్క ప్రయోజనం కూడా పొందలేదని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలలో మొత్తం జనాభాలో 52శాతం బిసిలు ఉన్నారంటూ రాజకీయ పార్టీల నేతలు పదేపదే వ్యాఖ్యానిస్తుంటారు. ఆ స్థానాలను కూడా సంఖ్యాపరంగాను, ఆర్థికంగా ముందు



న్న కులాలకు చెందిన వారికి మాత్రమే కేటాయిస్తున్నాయి. సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు సీట్లు ఇస్తే చాలు. మిగిలిన బిసి కులాలను ఖాతరు చేయాల్సిన అవసరం లేదనే భావనలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. కులాల సంఖ్యను కలిపితే 52 శాతం బిసి జనాభాలో 30నుంచి 32శాతం ఉంటారు. కాని విడివిడిగా ఆయా కులాల సంఖ్యాబలం తక్కువగా ఉండటం వల్ల వారిని పట్టించుకొనే స్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒబిసి కులాలకు అమలు చేస్తున్న 27 శాతం కోటా కోసం మొత్తం 2,633 ఉమ్మడిగా పోటీ పడుతున్నాయి. జస్టిస్ రోహిణి కమిషన్‌ను నివేదికలో మొత్తం 27శాతం రిజర్వేషన్‌ను మొత్తంగా మూడు విభాగాలుగా విభజించినట్లు తెలుస్తోంది. ఆప్రకారం ఉద్యోగాలు, విద్య వంటి అంశాలతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను 10:10:7 నిష్పత్తిలో మొత్తం ఒబిసిలను ఎక్స్ట్రీమ్ బ్యాక్‌వర్డ్ క్లాస్, మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్, బ్యాక్‌వర్డ్ క్లాస్ అనే మూడు కేటగిరిలుగా విభజించాలని సూచినట్లు తెలుస్తోంది. సామాజిక రాజకీయ అంశాలలో ఇదేతరహా రిజర్వేషన్లను అమలుకు ప్రతిపాదన చేసే అవకాశంఉంది. ప్రతిపాదనలను కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ అంగీకరించినట్లయితే దేశ రాజకీయాలలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకొంటాయి. అయితే రెండు తెలుగు రాష్ట్రాలతో సహా అనేక రాష్ట్రాల విద్య, ఉద్యోగ విషయాలలో మాత్రమే బిసిరిజర్వేషన్లను ఎబిసిడిఇ వర్గాలుగా విభజన చేసి అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో స్థానికసంస్థల ఎన్నికలసందర్భంగాఎటువంటి వర్గీకరణను అమలుచేయడంలేదు. దాంతో తెలుగు రాష్ట్రాల్లో మైనార్టీలతో కలిపిదాదాపు 139 వెనుకబడిన తరగతులకు చెందినవారు ఉన్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో యేదెనిమిది కులాలకు చెందినవారే పదవులను కైవసం చేసుకొంటున్నారు. గ్రామాలలో సంఖ్యాపరంగా తక్కువగా ఉండే, చిన్నకులాలకు చెందవలసిన పదవులు అందకుండాపోతున్నాయి. పాలకవర్గం కులాలతో పోల్చినప్పుడు తాము వెనుకబడి ఉన్నందున ఒబిసి రిజర్వేషన్ విధానం ముందుకు తీసుకువచ్చినప్పుడు బిసి సామాజికవర్గాల మధ్య ఉన్న అంతరాలను తొలగించడానికి వీలుగా ఒబిసి వర్గీకరణ చేయడం కూడా అనివార్యమని ఎందుకు గుర్తించడం లేదో అర్థంకావడం లేదు. ఇప్పటివరకు చట్టసభలో అడుగుపెట్టని కులాలను దృష్టిలో పెట్టుకొని ఎంబిసి ప్రాస్తవన తీసుకువచ్చినప్పుడు కొంత మంది బిసి నేతలు అయిదారు కులాలకు చెందినవారు బిసిలలో విభజన తీసుకురావడం మంచిది కాదంటున్నారు. నిజమే బిసిలలో విభజన తీసుకురావడం మంచిదికాదు. అలాగని ఏడుదశాబ్దాలుగా చట్టసభలో అడుగుపెట్టని కులాలకు చెందిన ఎప్పటికీ ఓటువేసే వారిగానే ఉండాలా? సమాజంలో 52శాతం ఉన్న బిసిలకు అన్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించేవారు ఇప్పటివరకు చట్టసభలో అడుగుపెట్టని కులాలకు జరుగుతున్న అన్యాయం ఎందుకు ప్రశ్నించరు? ఇటువంటి అనేక ప్రశ్నలకు రోహిణి కమిషన్ నివేదికద్వారా సమాధానం లభించే అవకాశం కలుగుతుంది. అంతేకాకుండా స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటివరకు శాస్త్రీయం వెనుకబడిన కులాల వివరాలను సేకరించలేదు. బ్రిటిషు ప్రభుత్వకాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాలవారీగా జనాభాగణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ ఈ కమిషన్‌కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసుకొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాల వారీగా బిసివర్గాల జనాభావివరాలు సేకరించాలన్న డిమాండ్‌ను కేంద్రంలోని బిజెపికూటమి ప్రభుత్వం స్వార్థ రాజకీయాలతో ఖాతరు చేయడంలేదు. దేశంలోని పౌరులందరూ సమానమనే భావన కేంద్రంలోని కూటమి ప్రభుత్వానికి ఉన్నట్లయితే రోహిణి కమిషన్ నివేదికను తక్షణం బహిర్గతం చేసి ఒబిసి వర్గీకరణ చేయాలి. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా జనాభా వివరాల సేకరణలో భాగంగా ఒబిసి కులాల గణన కూడా చేసిదేశంలోని అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ సమానంగా దక్కేలా చేయాల్సిన అవసరం ఉంది. •

# ప్రకృతికి ముప్పు తలపెడుతున్న మానవాళి

బుగ్గన మధుసూదనరెడ్డి

అడవులలో ఆహారం కరవై వన్యప్రాణులు జనావాసాలపై దూసుకువచ్చి మానవాళిపై, పశువులపై భీకర దాడులకు పాల్పడుతున్న దయనీయస్థితి. ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా వన్యప్రాణులు అయినటువంటి క్రూర మృగాలు ఎక్కడో ఒక చోట పశువులపైనో, మనుషులపైనో దాడులకు పూనుకుంటూ చివరకు అడవిలో ఆహారం కరవై తమ కడుపు నింపుకునేందుకు వాటికి తటస్థ పడిన ఏ పశువు అయినా, మనిషి అయినా చంపుకు తినేందుకు వెనుకంజ వేయడం లేదు. అంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో మనం ఇట్టే ఊహించవచ్చు. అందుకు తాజా ఉదాహరణ ఈ మధ్యకాలంలో అనేక సందర్భాలలో తిరుమల తిరుపతికి కాలి నడక మార్గాన వెళ్లే దారిలో, అదే మాదిరి శ్రీశైలం క్షేత్రానికి వెళ్లే దారిలో క్రూరమృగాలైన పులులు సంచరిస్తూ ఆ దారిన వెళ్లే భక్తులను భయభ్రాంతులకు గురి చేయడమే కాదు, ఒక్కొక్కసారి భక్తులపై దాడులకు పాల్పడుతూ వారిని తీవ్ర ఆందోళనకు గురి చేయడమే కాదు వారిలో ఎనలేని ప్రాణభయాన్ని రేకెత్తిస్తుండటంఅనేది ఒక పరిపాటిగా మారడం ఎంతైనా శోచనీయం అనే మాట సత్యదూరం కాదు. మరికొన్ని చోట్ల అయితే ఏనుగులు, అడవుల్లో నుంచి ఒక మందంగా దూసుకువచ్చి ఎడాపెడా చేతికి వచ్చిన రైతన్నల పంట పొలాలను నాశనం చేయడం, అడ్డువచ్చిన మనుషులను, పశువులను సైతం నిర్దాక్షిణ్యంగా తొక్కివేసి వారిని, వాటి ప్రాణాలను అర్ధాంతరంగా ఈ గజరాజులు బలిగొంటున్న వైనం మనందరికీ నిత్యం తెలుస్తున్న ఉదంతాలే. ఈ దారుణ దయనీయ పరిస్థితులు ఏర్పడడానికి గల కారణాలను ఒక్కసారి విశ్లేషించాల్సి వస్తే మన మానవజాతే చేజేతులారా అడవిలో ఉన్న వృక్షసంపదను తమ స్వార్థానికి, లాభాపేక్షకు ఆశపడి సర్వనాశనం చేయడాన్ని ఒక అలవాటుగా చేసుకోవడమే ప్రస్తుతం తలెత్తిన ఈ దుస్థితికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యులే. ఎలాగంటే అటు ప్రభుత్వం, ఇటు మానవాళి అభివృద్ధి పేరిట ఇష్టానుసారంగా అడవులను నరికివేస్తూ పారిశ్రామిక అభివృద్ధికి వినియోగిస్తుండటంతో రోజురోజుకు అడవుల విస్తీర్ణం తగ్గిపోతూ అంతిమంగా వన్యప్రాణుల మనుగడే ప్రశ్నార్థకమయ్యే స్థాయికి చేరుకోవడం ఎంతైనా బాధాకరమైన విషయం. ఈ దారుణ, దయనీయ సంక్లిష్ట పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలంటే అటు ప్రభుత్వం ఇటు మానవాళి మానవతాదృక్పథంతో చేయాల్సిన తక్షణ కర్తవ్యం పని ఒక్కటే. 'వృక్షో రక్షితి రక్షిత' అనే నానుడికి కట్టుబడి ఇకనుంచి చెట్ల, వృక్ష సంరక్షణకు నడుం బిగించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. అంటే దీని ఉద్దేశం ప్రతిచోట మొక్కలు నాటే కార్యక్రమానికి స్వీకారం చుట్టడం. అది ప్రభుత్వ కార్యాలయం కావొచ్చు. మన ఇంటి ఆవరణలో కావొచ్చు. ఇందులో భాగంగా పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే ఈ బృహత్తర కార్యక్రమానికి నడుం బిగించి తమ వంతుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికైనా అందరూ చల్లటి గాలులతో, పచ్చటి పైర్లతో జీవనం సాగించాలన్నా, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలకు మంచి పాడిపంటలు పండాలన్నా చేయాల్సిన తక్షణ కర్తవ్యం ప్రకృతి మాతకు ప్రణవిల్లడమే. అంటే ప్రకృతి సంపదను కాపాడటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపది కన అవిరళ కృషి ఆరంభించాలి. ప్రకృతి వినాశనానికి బ్రేక్ వేసి ప్రకృతి సంరక్షణ, ప్రకృతి సంపద పెంపుదల దిశగా ముందడుగు వేస్తే అది ప్రస్తుత, రాబోయే తరాల వారికి ఎనలేని మేలు జరుగుతుంది. •

# 'విలీన రాజకీయం'లో బలపడేది ఎవరు!



డాక్టర్ తిరునాహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లు రాజకీయ ఆధిపత్యంకోసం వేస్తున్న ఎత్తుగడలలో భాగమే శాసనసభ ఎన్నికలకు ముందు బీ టీం రాజకీయం, లోక్‌సభ ఎన్నికల తరువాత విలీన రాజకీయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈ దశాబ్దకాలంలో జరిగిన మూడు శాసనసభ ఎన్నికలలో మొదటి రెండు పర్యాయాలు శాసనసభ ఎన్నికలలో గెలిచిఅధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ మూడోసారి జరిగిన శాసనసభ ఎన్నికలలో ఓడిపోవడం, తరువాత జరిగినలోక్‌సభ ఎన్నికలలో ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలవని దారుణ ఓటమి, తరువాత రాష్ట్రంలో రెండు జాతీయ పార్టీలు వేస్తున్న రాజకీయ ఎత్తుగడలతో ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ ఒక రకంగా ఉక్కిరిబిక్కిరి అవుతుందనే చెప్పాలి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల నుండి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల వరకు పార్టీని వదిలి వెళుతుండడంతో బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుందనే వార్తలు కూడా ఆపార్టీని ఆత్మరక్షణలోకి నెట్టాయనే చెప్పాలి. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బిటీం అని కాంగ్రెస్ ఆరోపణ చేస్తే బిజెపి కూడా ఆ ఆరోపణలను తిప్పికొడుతూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌పార్టీకి బిటీం అని ప్రచారంచేసింది. కానీ బిఆర్ఎస్ పార్టీ మేము ఎవరికీ బీటీం, ఏటీం కాదని చెప్పినా జాతీయపార్టీలు చేసిన బీటీం ప్రచారంతో బిఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగిందని శాసనసభ ఎన్నికల ఫలితాల సరళిలో స్పష్టమైంది. ఇక లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్ఎస్‌ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు పూర్తిగా పక్కన పెట్టేశారనేచెప్పాలి. 17వ లోక్‌సభ స్థానాలలో రెండు లోక్‌సభ స్థానాలలో మాత్రమే రెండవ స్థానం, 8లోక్‌సభ స్థానాలలో డిపాజిట్లు కోల్పోవడం, 14వ లోక్‌సభ స్థానాలలో మూడోస్థానం ఒక్క లోక్‌సభ స్థానంలో కూడా విజయం సాధించకపోవడం శాసనసభ ఎన్నికల తరువాత లోక్‌సభ ఎన్నికల నాటికి 20శాతం ఓటు బ్యాంకు కోల్పోవటంతో బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా మరింత స్పష్టపరిచిందనే చెప్పాలి. కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఈడి, సిబిఐ కేసులోల అరెస్ట్, బీహార్ జైలుకుతరలింపు, బెయిల్ దొరకని నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలలో బిఆర్ఎస్ దారుణమైన ఓటమి నేపథ్యంలో మీడియా రంగంలో ఒక జర్నలిస్టు మొదటిసారిగా విలీనంవార్తలను తెరపైకి తేవడంతోబిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుందనే విశ్లేషణలు, చర్చలు రాజకీయవర్గాల్లో జరుగుతున్నాయి. అగ్నికి ఆజ్యం పోసినట్లు బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుంది. కెసిఆర్‌కి గవర్నర్ పదవి, కెటిఆర్‌కి కేంద్రమంత్రిపదవి, హరీష్‌రావుకి రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడిహోదా, కవితకి బెయిల్‌తో పాటు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వాలనే ఒప్పందం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడటంతో అనుమానాలకు ఊహాగానాలకు మరింత బలంచేకూరినట్లయింది. బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుందనే ప్రచారం ఎవరికిలాభం, ఎవరికి నష్టంఅనే చర్చకూడా జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో విలీనం ప్రచారం కచ్చితంగా అధికార కాంగ్రెస్‌కిఅనుకూలించే పరిణామమే. అలాగే విలీనం ప్రచారం బిజెపికి బిఆర్ఎస్‌కి నష్టం చేస్తాయని భావించాలి. ఈవిలీన ప్రచారం బిఆర్ఎస్‌ని రాజకీయంగా మరింత దెబ్బతీస్తుంది. పార్టీ శ్రేణులలో గందరగోళానికి దారితీస్తుంది. అలాగే బిజెపి స్థానిక రాష్ట్ర నాయకత్వంలో అభద్రతను పెంచుతుంది. కాబట్టి అటు బిజెపికి ఇటు బిఆర్ఎస్‌కి ఈ విలీనప్రచారం నష్టంచేస్తుంది. కాబట్టి ఈ ప్రచారంపై బిఆర్ఎస్‌పార్టీ, రాష్ట్ర బిజెపి పార్టీ ఘాటు గానే స్పందిస్తున్నాయి. ఈ ప్రచారంతో ఆ రెండు పార్టీలలో గందరగోళాన్ని సృష్టించి రాజకీయంగా ప్రయోజనం పొందాలనే ఎత్తుగడలోభాగంగా ముఖ్యమంత్రి కూడా విలీనం ప్రచారంపై మాట్లాడారని భావించాలి. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి ఎనిమిది లోక్‌సభ స్థానాలలో గెలవడానికి బిఆర్ఎస్ సహకరించిందనే ప్రచారంకూడా ప్రజల్లోకి బాగా వెళ్లిన నేపథ్యంలో విలీనప్రచారానికి బలం చేకూరుతుంది. ఒకవేళ బిఆర్ఎస్‌పార్టీ బిజెపిలో విలీనమైతే లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రకారంగా ఆ రెండు పార్టీల బలం 52శాతానికి, కాంగ్రెస్ బలం 40శాతానికి పరిమితం అవు తుంది. విలీన ప్రచారంపై స్థానిక బిజెపి నాయకత్వం ప్రతిస్పందిస్తుంది కానీ బిజెపి కేంద్రనాయకత్వం స్పందించకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది. 24 సంవత్సరాల పార్టీ, బలమైన సంస్థాగత నిర్మాణం, రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన పార్టీ, 39 శాసనసభ్యులు గెలిచిన పార్టీ, నలుగురు రాజ్యసభ సభ్యులను కలిగిన పార్టీ ఒక్కసారి ఓటమితో ఒక్క బెయిల్ కోసమో విలీనం అవుతుందని భావించలేము కానీ రాజకీయంగా నిలదొక్కుకోవడానికి నిలబడటానికి ఇతర పార్టీలతో అవగాహనకి రావడానికిగల అవకాశాలను కొట్టిపారవేయలేం. అలాంటి అవకాశం బిఆర్ఎస్ నుండి బిజెపికి వస్తే బిజెపి ఎలా వదులుకుంటుంది. కర్ణాటకలో జేడిఎస్‌తో అవగాహన ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేనతో, తమిళనాడులో ఎనిమిది చిన్న పార్టీలతో అవగాహన మాదిరిగానే దక్షిణాదిలో ఒక ప్రధానరాష్ట్రమైన తెలంగాణలో వచ్చేఅవకాశాన్ని బిజెపి ఎందుకు కాలదన్నుకుటుంది. తెలంగాణలో బిజెపికి కాంగ్రెస్ ఓటమి తాను బలపడటమే ముఖ్యం అనే విషయాన్ని గమనించాలి. ఎవరికైనా ముఖ్యంగా రాజ కీయపార్టీలకు రాజకీయ అవసరాలు, అవగాహనలే ముఖ్యం. తెలంగాణ ఇస్తే పార్టీని విలీనం చేస్తా అనే ప్రతిపాదనను నాడు ఉద్యమ సమయంలో స్వయంగా కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంచారు. కానీ విలీనప్రతిపాదన బిజెపి ముందు ఉంచే బలమైన కారణంలేదనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. నరేంద్ర తెలంగాణ సాధన సమితి, విజయశాంతి తల్లి తెలంగాణ పార్టీ, దేవేందర్ గౌడ్ నవ తెలంగాణపార్టీ, షర్మిల వైయస్సార్ తెలంగాణపార్టీ, ఇలాంటి చిన్న పార్టీలు విలీనమైన చరిత్ర ఉంది. అలాగే ఆంధ్రలో 16 శాసనసభ స్థానాలు తెలంగాణలో రెండు శాసనసభ స్థానాలు గెలిచిన చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ విలీనమైనాయి. వారి పరిస్థితి ఇప్పుడు ఏమిటి? ఆయా పార్టీలలో వారి పరిస్థితి ఎలా ఉందో కనిపిస్తూనే ఉన్నది. కాబట్టి సుదీర్ఘ రాజకీయ అనుభవం కల కెసిఆర్ విలీనం లాంటి నిర్ణయాలు తీసుకుంటాడా అనే సందేహాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది అనేదివాస్తవం. దీని నుండి బయటపడటా నికి గతంలో ఓడిపోయి మళ్లీఅధికారంలోకి వచ్చిన బలమైన పునాదులు కల డి.ఎం.కె, తృణమూల్ కాంగ్రెస్, బిజుజన తాదళ్ పార్టీల నిర్మాణాన్ని అధ్యయనం చేయాలని బిఆర్ ఎస్ పార్టీ నాయకత్వం భావిస్తుంది. ఒక్క ఓటమితో మరే ఇతర కారణాల చేతనో విలీనమైతే అది ఆ పార్టీకి ఆత్మ హత్య సదృశ్యమే. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మరెన్ని మలుపులు తిరుగుతాయో ఏ పార్టీది పై చేయి అవుతుందో కాలమే నిర్ణయిస్తుంది. •

MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/01 9:29 AM Page 1



అమరావతి వార్త



## ఎమ్మెల్యే కన్నాను పరామర్శించిన స్పీకర్



**సత్తెనపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణను గుంటూరులోని తన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శస్త్ర చికిత్స అనంతరం ఎలా ఉన్నారు అని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు.ఈ సందర్భంగా స్పీకర్‌ను ఎమ్మెల్యేకన్నా పుష్పగుచ్ఛం,శాలువాతో సత్కరించారు.

# వచ్చామా..వెళ్ళామా..

## - గాడి తప్పుతున్న గ్రామ సచివాలయ వ్యవస్థ
## -సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు

**పెదకూరపాడు, ఆగస్టు 25 ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని అమరావతి, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ, పెదకూరపాడు మండలాల్లోని వివిధ గ్రామాలలో సచివాలయ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని సిబ్బంది విధులకు అధిక సంఖ్యలో గైర్హాజరవుతున్నారని స్దానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజలకు అన్ని రకాల పౌర సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ పనితీరు నానాటికి నిర్లక్ష్యంగా మారుతుందని గ్రామాల్లోని ప్రజలు తెలిపారు. సేవలు సరే అసలు




ఉద్యోగులు విధులకు హాజరుకావడమే గగనంగా కనిపిస్తుందని ప్రజలు తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్నారు. ఉదయం 11 దాటిన తర్వాత గాని కార్యాలయాలకు రావడం లేదు. మధ్యాహ్నం 1 తర్వాత ఎవరూ ఉండటం లేదని గ్రామ ప్రజలు ఆరోపించారు. కొన్ని గ్రామాల్లో సచివాలయాలు వారానికి రెండు, మూడు సార్లు కూడా తెరుచుకోవడం లేదన్నారు. వివిధ పౌర సేవల కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. సచివాలయ వ్యవస్థను పటిష్ఠం చేయాలంటే నియోజకవర్గ శాసనసభ్యులు వారంలో ఒకటి రెండు సార్లు వివిధ సచివాలయా లను పరిశీలించి గైర్హాజరవుతున్న సిబ్బందిపై వేటు వేస్తే తప్ప సిబ్బందిలో మార్పు రాదని అధికారుల స్వరము లేకుంటే నిర్లక్ష్య వైఖరిలో సచివాలయ సిబ్బంది మునిగి తేలతారని నియోజకవర్గ ప్రజలు తెలిపారు.

**కొరవడిన పర్యవేక్షణ...**

ఒక్కో సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి, వీఆర్ఓ, ఇంజనీరింగ్, డిజిటల్, వెల్ఫేర్, అగ్రికల్చర్, వెటర్నిటీ, ఎనర్జీ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, సర్వేయర్, మహిళ పోలీస్ ఉంటారు. గ్రామాల్లోని సచివాలయాలతో పాటు మండల కేంద్రాల్లోనూ ఒకరిద్దరికి మించి సిబ్బంది కనిపించడం లేదు. హాజరు పట్టికలో సంతకాలు మాత్రం అందరూ వచ్చినట్లు ఉంటున్నాయి. ప్రశ్నిస్తే ఫీల్డ్‌లో ఉన్నారంటూ సమాధానమి స్తున్నారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటలకు అన్ని శాఖల సిబ్బంది సచివాలయానికి వచ్చి హాజరు పట్టికలో నమోదు చేసుకోవాలి. ఫీల్డ్‌కు వెళ్ళాల్సిన అవసరం వస్తే ఎక్కడికి, ఏ పని నిమిత్తం వెళ్తున్నారో మూమెంట్ రిజిస్ట్రర్‌లో రాసి వెళ్ళాలి. కొందరు ఉద్యోగులు అవేమి చేయడం లేదు. సచివాలయం స్థాయిలో వీరంతా అడ్మిన్, మండల స్థాయిలో ఎంపీడీవోలు పర్యవేక్షించాలి. ఎంపీడీవోలు సచివాలయా లను పూర్తిగా గాలికి వదిలేసారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**తనిఖీలు చేపడతాం : ఎంపీడీవో**

కొందరు సచివాలయ ఉద్యోగులు మూమెంట్ రిజిస్ట్రర్‌లో తప్పుడు వివరాలు నమోదు చేసి దుమ్మా కొడుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకుంటాం.

## మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పింపిణీ

**గుంటూరు విద్య,ఆగస్టు 25,ప్రభాతవార్త :** స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆంధ్రప్రదేశ్ ఆవోప ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా మెరిట్ కలిగిన 220మంది పేద విద్యార్థులకు రూ.30లక్షల స్కాలర్‌షిప్పులను రాష్ట్ర అధ్యక్షులు తటవర్తి రాంబాబు అధ్యక్షతన పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జీవితంలో తల్లిదండ్రి గురువు దైవం ఈ నల్గురిని మరిచిపోకూడదన్నారు.తండ్రి ఏవృత్తి చేసినా వారిని గౌరవించాలని వారు చేసే వృత్తి దా వ్రానే మీరు ఈ స్థాయికి చేరుకోగలిగారని కావున తల్లిదండ్రులను గౌరవించాలన్నారు.క్రమశిక్షణతో చదివి ఉదో ్యగాలకు కాకుండా మనం 10మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని సూచిం




విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీచేస్తున్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్,క్రేన్ సంస్థల అధినేత గ్రంధి కాంతారావు తదితరులు

జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ రాజగోపాల్ విచ్చేసి స్కాలర్‌షిప్పులు పంపిణీచేశారు.ఈ సందర భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ దానధర్మాలు చేయడానికి ఆర్యవైశ్యులు ముందుంటారని ఎవరూ కూడా పేదరికం వల్ల చదువు ఆగిపోకూడదని సేవా సంస్థలు అందించే సహాయం ద్వారా ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని పేర్కొన్నారు. ఉన్నతసా ్థయికి చేరిన తర్వాత పేదవారికి సహాయం చేసినప్పుడే జన్మకి సార్థకత ఉంటుందని ఎంచుకున్న రంగంలో ఉన్నతస్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.మరో ముఖ్యఅతిధి క్రేన్ సంస్థల అధినేత గ్రంధి కాంతారావు మాట్లాడుతూ చారు.ఆవోపా రాష్ట్రఅధ్యక్షులు తటపర్తి రాంబాబు మాట్లాడుతూ దాతలు సహాయ సహకారంతో ఈ సంవత్స రం రూ.30లక్షల ఉపకారవేతనాలు పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆవోపా గుంటూరు పట్టణ అధ్యక్షులు కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ సమాజానికి కావలసిన విద్య,వైద్యం,ఉపాధి ఈ మూడింటికి ఆవోపా ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్, నాగేశ్వరరావు,మహిళా విభాగం చైర్మన్ నిర్మల,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ,రాధాకృష్ణయ్య ట్రెజరర్ మహాంకాళీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి : ఎస్ఐ బాలనాయక్

**అమరావతి, ఆగస్టు 25 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని పెదకూరపాడు ఎస్.ఐ. బాలనాయక్ అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆదివారం చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్.ఐ. బాలనాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి గొడవలకి వెళ్లకుండా ఒకరికొకరు స్నేహం భావంతోటి కలిసిమెలిసి ఉండాలని అలా ఉన్నప్పుడు కుటుంబాలు బాగుంటాయని గొడవలతో సమస్యలు



కొని తెచ్చుకోవద్దని, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామానాయక్, మురళీ, యానాదయ్య, రమేష్, సుధీర్ పాల్గొన్నారు.

## కీ.శే చుండూరు వెంకటరత్నం నాగమ్మల వారసుల సేవలు అభినందనీయం
### -తూర్పు శాసనసభ్యులు షేక్ నజీర్ అహ్మద్

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 25,ప్రభాతవార్త :** దశాబ్దాల క్రితం తమ తల్లిదండ్రులు ప్రభుత్వ ఆస్పత్రి రోగుల కోసం సత్రాన్ని అందించారని వారి వారసులు,వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గుంటూరు తూర్పు శాసనసభ్యులు నజీర్ అహ్మద్ అహ్మద్ ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులకు నోటు పుస ్తకాలు,పెన్నులు,స్కాలర్‌షిప్‌లు, మహిళలకు చీరలు వృద్ధులకు దుప్పట్లు ,పేదలకు అన్నదానం పెద్దఎత్తున నిర్వహించారు.మనుమడు చుండూరు దామోదర్ రావు మాట్లాడుతూ తమ తాతయ్య నాయనమ్మలు తొలినాళ్ళలో చలివేంద్రాలు నిర్వహించి తదనంతరం 1965లో సత్రాన్ని నిర్మించి వందలాది మందికి ఆశ్రయం కల్పించారని వివరించారు.కార్యక్రమంలో ఫా ర్మసీ మర ్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు జుజ్జూరు శేష ప్రభాకర్‌రావు ,కార్యదర్శి రంగా రామకృష్ణ ,ఆలమూరు విజయలక్ష్మీ,కొనగళ్ళ సత్యం,కోట శేషగిరి,ఇండియన్



పేర్కొన్నారు.స్థానిక సాంబశివపేట 1వ లైన్ చుండూరు వెంకటరత్నం నాగమ్మ సత్రంలో ట్రస్టీల ఆధ్వర్యంలో చుండూరు సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే నజీర్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ మల్లేశ్వరరావు,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ వి.అనుపమ,ఈవోలు ఎంవిఎస్ వర్మ,మానుకొండ విజయ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఎస్‌బి ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి నారాయణ

**బాపట్ల,ఆగస్టు25,ప్రభాతవార్త:** బాపట్ల ఎస్‌బి ఇన్స్పెక్టర్‌గా జి నారాయణ ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.2002 బ్యాచ్‌కు చెందిన జి నారాయణ గతంలో టిటిడి విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహించారు.గుంటూరు ఐజి ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం గుంటూరు రేంజ్ విఆర్ నుండి బదిలిపై బాపట్ల ఎస్‌బి ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు.

## నరసరావుపేట డిఎస్పీను సత్కరించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**నరసరావుపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :** నరసరావుపేట డిఎస్పీ కె.నాగేశ్వరరావును ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, వారి కుమారులు రూపేష్‌గుప్తా,



కార్యక్రమంలో డిఎస్పీ నాగేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

రామ్‌దేవ్ గుప్తాలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగసరపు సుబ్బరాయగుప్తా మాట్లాడుతూ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. పూలబొకే, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో డిఎస్పీగా నాగేశ్వరరావు విధులు నిర్వహించారని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతలకు సంబంధించి అమలు చేసిన కార్యక్రమాలలో తాము భాగస్వామిగా ఉన్నామన్నారు. అదే విధంగా నరసరావుపేటలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం, సెల్లార్ పార్కింగ్, కల్తీ పాలు, ఎరువులు, మద్యం తదితర అసాంఘిక కార్యక్రమాలపై డిఎస్పీ నాగేశ్వరరావు ఉక్కుపాదం మోపారన్నారు. అటువంటి అధికారి తిరిగి డిఎస్పీగా నరసరావుపేటకు రావడం సంతోషంగా ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా అన్నారు.

## ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఘనంగా "ఫౌండర్స్ డే"

మంగళగిరి,ఆగస్టు 25,ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనివరి ్సటీలో ఆదివారం ఫౌండర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వర్సిటీ ఆవరణలోని ప్రేరణ వనంలో వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ వివిధ రకాల




మొక్కలను నాటారు.అనంతరం మంగళగిరి,కాజా ప్రాంతాల్లోని అనాధ విద్యార్థులు,వయోవృద్ధులకు పండ్లు పంపిణీచేశారు.మధ్యాహ్నం 2గంటలకు యూనివర్సిటీ ఆడిటోరియంలో రెండవ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది.వైస్ చాన్సలర్ మనోజ్‌కుమార్ ఆరోరా,రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్‌కుమార్‌లు ప్రసంగించారు.యూనివరి ్సటీ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలని విసి కోరారు.యూనివర్సిటీ పూర్వ విద్యార్థిని,దక్షిణ భారత సినీ నటి కుమారి ఈశ్వరీ మీనన్ ఆన్‌లైన్ పద్దతిలో కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు రేవతి,అనూప్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లపుచెరువును టూరిజం ప్రాంతంగా ఏర్పాటు చేయాలి

**నరసరావుపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :** పట్టణంలో 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వల్లపుచెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని పట్టణ వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి, నవభారత దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి, గంగా మహాలక్ష్మి, ఆలయ ట్రస్ట్ సభ్యులు, రైతులు ఎం.పి. లావు శ్రీకృష ్ణదేవరాయలుకు వినతిపత్రం అందజే శారు. ఆదివారం ఈ మేరకు వారు వినతిపత్రాన్ని ఎం.పి.లావు శ్రీకృష్ణదేవ రాయలుకు అందజేశారు. వల్లపు చెరువు అభివృద్ధితో చిన్నారులు, వృద్ధులు, మహిళలు వాకింగ్, ఆటలకు



ఎం.పి.శ్రీకృష్ణదేవరాయలుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎంతో అణువుగా ఉంటుందన్నారు. కేంద్ర టూరిజంశాఖ, పట్టణ అభివృద్ధిశాఖ నిధులతో వల్లపుచెరువుకు వాకింగ్ ట్రాక్‌ను, ఎలక్ట్రికల్ లైటింగ్‌ను, పార్కును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నాయకులు కుంచాల స్వామి, కర్నాటి కృష్ణమూర్తి తదితరులు విజ్ఞప్తి చేశారు.

## బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు బిపి మండల్
### -బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్

**మంగళగిరి,ఆగస్టు 25,ప్రభాతవార్త :** నేషనల్ ఓబిసి కమీషన్ చైర్మన్‌గా దేశంలో 3743 కులాలుగా,జనాభాలో 52శాతంగా ఓబిసిలు ఉన్నారని,వారికి విద్య ఉద్యోగ రంగాల్లో 27శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించి,బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు బిపి మండల్ అంటూ ఏపి బిసి వెల్ఫేర్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ కొనియాడారు.ఆగస్టు 25 బిపి మండల్ జయంతి సందర భంగా స్థానిక రాష్ట్ర కార్యాలయంలో మండల్ చిత్రపటానికి పలువురు బిసి నాయకులు పూలమాలలు వేసి,జోహార్లర్పిస్తూ,మిఠాయిలు పంచుకొని ఘనంగా వేడుకలు జరిపారు.పారేపల్లి మహేష్ ఈసందర్భం గా మాట్లాడుతూ 1979మొరార్జీ ప్రభుత్వంలో రెండవ జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ చైర్మన్‌గా నియమించబడి, దేశవా ్యప్తంగా పర్యటించి ఎంతో క్లిష్టమైన ఓబిసిల జీవన స్థితిగతులను అధ్యాయనం చేసి,రెండేళ్ళ స్వల్ప వ్యవధిలోనే ఓబిసిల అభ్యున్నతికి 40సిఫార్సు లతో నివేదికను సమరి ్పంచిన గొప్పమేధావి బిపి మండల అన్నారు. నివేదిక సమర్పించి 44ఏళ్ళు అవుతున్నప్పటికీ వారు ప్రతిపాదించిన 2,3సిఫార్సులు తప్ప మిగతావి అమలు జరపబడలేదన్నారు.వారి జయంతి సందర్భంగా ఈనాటి నుండైనా అన్ని సిపార్సులు అమలు జరపాలని కేంద్ర ప్రభుత్వానిన మహేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర యువజన విభాగ కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పాల రాజ్‌కిరణ్ మాట్లాడుతూ దేశంలోని అన్ని ఓబిసి కులాలకు, ఉపకులాలకు సంపూర్ణ సామాజిక న్యాయం అందేలా,ఓబిసిల వర్గీకరణ జరపాలన్నారు.ఓబిసిలు అన్ని రంగాల్లో అన్ని విధాల అభివృద్ధి చెందాలన్నా,ఓబిసిల వర్గీకరణ జరపాలన్నా, ముఖ్యంగా మండల సిఫార్సులన్నింటిని అమలు పరచాలన్నా జాతీయస్థాయిలో కులగణన జరపటం ఒక్కటే కీలకమన్నారు. కాబట్టి సుప్రీంకోర్టు డివిజన్ బెంచి తీర్పుతోనైనా కేంద్రప్రభుత్వం కళ్ళు తెరిచి,వెంటనే జాతీయ స్థాయిలో జనగణనను సమగ్ర కుల గణనతో జరిపించి,అణగారిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని వారి వారి జనాభా దామాషా మేరకు,సమస్త జీవన రంగాల్లో సమన్యాయం అందేలా కృషిచేయాలన్నారు.ఇంకా ఈ వేడుకల్లో గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతిగౌడ్,నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాసరావు,జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్,కాట్రు ధనుంజయ్,కొలి ్ల నాగేంద్ర బాలాజీ,గుంటూరు పట్టణ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్,దానా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ టు సెర్చ్‌తో 5జి గెలాక్సీ సిరీస్

**విజయవాడ, ఆగష్టు 25, ప్రభాతవార్త :** సామ్‌సంగ్ 5జీ సిరీస్‌లో గెలాక్సీ ఎ55, గెలాక్సీ ఎ35 స్మార్ట్‌ఫోన్‌లు సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్‌తో మెరుగుపర్చిన కెమెరా ఫీచర్లు, గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ , సామ్‌సంగ్ నాక్స వాల్ట్, నాలుగు ఓఎస్ అప్‌గ్రేడ్‌లు ఐదేళ్ల భద్రతా నవీకరణలతో అందుబాటులోకి వచ్చింది.

## కైలాక్ పేరుతో కాంపాక్ట్ ఎస్యువి స్కోడా

**విజయవాడ, ఆగష్టు 25, ప్రభాతవార్త :** జాతీయంగా 'నేమ్ యువర్ స్కోడా' ప్రచారంలో అందిన 2లక్షల ఎంట్రీల్లో "కైలాక్"గా కొత్త పేరు ఎంపిక చేసింది. ఈ పేరు కె'తో ప్రారంభమై క్యూ'తో ముగిస్తుంది. 10మంది ఫైనలిస్ట్‌ల్లో అత్యంత జనాదరణ పొందిన పేరు అగ్రస్థానాన్ని పొందుతుంది. 2025లో ఉత్పత్తి శ్రేణిలో మొదటి వాహనాన్ని గ్రాండ్ ప్రైజ్ విజేత అందుకుంటారు. మరొక పదిమంది విజేతలు ప్రత్యేకమైన పర్యటనను గెలుచుకున్నారు. ఆ క్రమంలో సంస్థ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ భారతదేశం మరియు ఐరోపాల్లో సంయుక్తంగా అభివృద్ధి చేయబడి స్థానికంగా తయరు చేయబడుతుందన్నారు.


## కొరిటెపాడు ట్యాంక్‌బండ్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**గుంటూరు విద్య,ఆగస్టు 25,ప్రభాతవార్త :** కొరిటెపాడు ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది.ఎన్నికల అధికారిగా చాగంటి రఘురామిరెడ్డి వ్యవహరించారు.ప్రెసిడెంట్‌గా కన్నసాని బాజీ,సెక్రటరీ గా బెజవాడ శివరామకృష్ణరెడ్డి,వైస్ ప్రెసిడెంట్‌లుగా ఇమాడాబత్తిని కోటేశ్వరావు, అన్నం గంగాధర్‌లు, ట్రెజరర్ గా ఓబులరెడ్డి,జిమ్ సత్యనారాయణ,గార్డెన్ లేళ్ళ రత్తయ్య,జాయింట్ సెక్రటరీగా గల్లా గురూపాదం,ఈసి మెంబర్లుగా రవీంద్ర, విష్ణువర్ధన్,రామకృష్ణారెడ్డి,భాస్కర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా గాదె రత్నారెడ్డి ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.



## డాక్టర్ 'గుళ్లపల్లి'కి ఐసిఓ జూల్స్ ఫ్రాన్సువా స్వర్ణపతకం
### -ప్రపంచంలోనే 11వ వ్యక్తిగా, తొలిభారతీయునిగా గుర్తింపు

**విజయవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఆప్తల్మాలజీ 2024 ఏడాది ఐసిఓ జూల్స్ ఫ్రాన్సువా స్వర్ణపతకం ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపీఈఐ) వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుకు లభించింది. ఈ పురస్కారంతో సత్కరించబడిన మొదటి భారతీయుడు, ప్రపంచ వ్యాప్తంగా 11వ గ్రహీతగా ఆయన గుర్తింపు పొందారు. ఈమేరకు కెనడా వాంకూవర్‌లో జరిగిన ప్రపంచ ఆప్తల్మాలజీ కాంగ్రెస్-2024లో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఐసిఓ జూల్స్ ఫ్రాన్సువా స్వర్ణపతకం ప్రతి నాలుగేళ్లకో సారి అత్యున్నత వైజ్ఞానిక నాణ్యతగల నేత్ర సంబంధిత కృషికి ఇస్తారు.ఈ స్వర్ణపతకాన్ని బెల్జియంకు చెందిన విశేష నేత్ర వైద్యుడు, పరిశోధకుడు డాక్టర్ జూల్స్ ఫ్రాన్సువా పేరిట బహూకరిస్తున్నారు.



## గంజాయి కేసుకు ఒక ఏడాది జైలుశిక్ష : ఏసిపి మురళీ మోహన్

**ఎ కొండూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త :** గంజాయితో పట్టుబడిన తాగి దొరికిన ఒక ఏడాది జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం ఏసిపి ఎస్ మురళీ మోహన్ అన్నారు. విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30 ఎ కొండూరు మండలం చీమలపాడు మెయిన్ సెంటర్‌లో ఆదివారం ఏసిపి మురళీమోహన్ ప్రజలకు యువతకు గంజాయిపై ఇంకా ఇతర సైబర్, చైన్‌స్నాచింగ్



ఫోన్ చాటింగ్ హెల్మెట్ లేకుండా ప్రయాణించే తదితర నేరాలపై అవగాహన కల్పించారు. పోలీసులమని చెప్పి కూడా ఫోన్‌లు చేసి బెదిరించి డబ్బు గుంజటానికి ఫోన్ ప్రొఫైల్స్ ద్వారా బెదిరిస్తుంటారని అలాంటి వ్యక్తులు ఫోన్ చేసినపుడు డైరెక్ట్‌గా సమీప పోలీస్‌స్టేషన్‌లో గాని తనకు గాని ఫోన్ చేసి జాగ్రత్త పడాలని ఈ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసిపి మురళీ మోహన్ చెప్పారు. విజయవాడ తిరువూరు జాతీయ రహదారిపై చీమలపాడు సెంటర్‌లో హైవే రహదారి ఆక్రమణదారులను తొలగించాలని ఎస్సైని ఏసిపి మురళీమోహన్ ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలోఎస్సై చల్లా కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీ కళాశాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గుంటూరు విద్య,ఆగస్టు 25,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఆవరణలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ముందస్తుగా ఘనంగా నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగ భూషణం తెలిపారు.కళాశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పూజ,సాంస్కృతిక కార్యక్రమాలు ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు,వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.సీతారామయ్య,డాక్టర్ ప్రత్యూష పాల్గొన్నారు.కల్చరల్ కమిటి అధ్యాపకులు జి.ఇందిరా ప్రియదర్శిని,వి.మౌనికల పర్యవేక్షణలో పెద్దసంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు ఆట పాటలతో కృష్ణాష్టమి సంబరాలు జరుపుకున్నారు.



## బాసర స్కూల్ డైరెక్టర్ మురళీమోహన్‌రావుకి సత్కారం

**గుంటూరు విద్య,ఆగస్టు 25,ప్రభాతవార్త :** సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్(ఎస్‌పిఎల్‌టిఓ) ఆధ్వర ్యంలో ఆదివారం ఆంధ్రక్రైస్తవ కళాశాల అసెంబ్లీ హాల్లో జరిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ టీచింగ్ అవార్డ్సు కార్యక్రమంలో బాసర విద్యసంస్థల డైరెక్టర్ ఎస్.మురళీమోహనరావుకి ఘన సత్కారం జరిగింది. బెస్ట్ విద్యాసంస ్థగా బాసర నిలవడం,బెస్ట్ స్కూల్ డైరెక్టర్‌గా మురళీమోహన్‌రావు పేరు ప్రఖ్యాతలు పొందటం,బాసర విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే కాకుండా,విద్యార్థుల విదా ్యభివృద్ధికి ఎనలేని విధంగా కృషిచేసినందుకుగాను ఆయనకు నేషనల్ టీచింగ్ అవార్డు రావడంపట్ల పలువురు విద్యావేత్తలు మురళీమోహనరావుకు అభినందనలు తెలిపారు.కార్యక్రమానికి ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు అధ్యక్షత వహించారు.గుంటూరు తూర్పు,పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నజీర్ అహ్మద్,గల్లా మాధవి ల చేతుల మీదుగా మురళీమోహనరావుకు సత్కారం అందుకున్నారు.ప్రశంసా పత్రంతోపాటు జ్ఞాపికను బహుకరించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సత్కారం మరింత బాధ్యతను విద్యార్థుల పట్ల పెంచిందని బాసర విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.మురళీమోహనరావు పేర్కొన్నారు.



MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 8:29 AM Page 1



# పరిశ్రమలలో ప్రమాదాల నివారణ పై అధికారులు ముందస్తుజాగ్రత్తలు తీసుకోవాలి: కలెక్టర్

**బాపట్ల, ఆగస్టు25,ప్రభాతవార్త:** పరిశ్రమలలో ప్రమాదాల నివారణ పై అధికారులు ముందస్తుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. పరిశ్రమల నిర్వహణ,ప్రమాదాల నియంత్రణ పై అనుబంధ శాఖల అధికారులతో ఆదివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీక్షణా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలలో మానవ వనరుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. విపత్తులు,ప్రమాదాలు జరిగిన తర్వాత సహాయక చర్యల కంటే ముందస్తు సంరక్షణ చర్యలు ముఖ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెడ్,ఆరెంజ్ క్యాటగిరిలలో ఉన్న పరిశ్రమలను అధికారులు తనిఖీలు చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి,పర్యావరణం చట్టం ప్రకారం ఆయా పరిశ్రమలు నిర్వహిస్తున్నాయా అనే అంశాలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సూచించిన 19 ప్రధాన పరిశ్రమలలో అదికారులు బృందాలుగా వెళ్లి పరిశీలిం చాలన్నారు. నిబంధనల వర్తింపు నిశిత పరిశీలన ఉండాలన్నారు. ఈ బిసిబి నిబంధనల అమలు తీరుపై నివేదిక ఇవ్వాలన్నారు. పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు గణన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో మానవ వనరుల సంరక్షణ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆ కార్మికులకు వేతనాల చెల్లింపులు, భీమా, ఈఎస్ఐ, పిఎఫ్ వర్తింపుపై తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ముఖ్యంగా గ్రానైట్ పరిశ్రమలు,పాలిషింగ్ యూనిట్లలో కార్మిక శాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. పరిశ్రమల నుండి ప్రమాదకర ఉద్గారాలు వెలువడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నీరు,గాలి,పర్యావరణం కలుషితం గాకుండా చూడాలన్నారు. చట్టాల అమలు తీరుపై పరిశ్రమలలో పనిచేసే సిబ్బంది కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. అవగాహన సదస్సులు ఆయా పరిశ్రమలలో ఏర్పటు చేయాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా నియంత్రణ చర్యలపై ఆయా పరిశ్రమలలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించి నివేదించాలన్నారు. బాపట్ల జిల్లాలో పరిశ్రమల ద్వారా ఏ వ్యక్తికి ఎలాటి హాని జరగరాదని ప్రాణ నష్టం ఉండరాదని అన్నారు.


వీక్షణ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళీ

ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఎక్కడైనా ప్రమాదాలు సంభవిస్తే తక్షణమే సహాయక చర్యలకు సంబంధించిన వ్యవస్థ పనిచేస్తుందా లేదా అనే అంశాలను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై రామకృష్ణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బోనాలు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, ఆగస్టు 25 ప్రభాతవార్తః పట్టణంలోని 23వ వార్డులో ఆదివారం నిర్వహించిన బోనాలు వేడుకలో శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరికాయ కొట్టి వేడుకను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, రాష్ట్ర యువత కార్యదర్శి కొమెర శివ, ప్రధాన కార్య దర్శి బండ్ల శ్రీనివాసరావు, మంజుల పెద అంజి, కొమెర అనంతరాములు, శ్రీను, బత్తుల కుమార్, ఉప్పుతోళ్ల దుర్గారావు, దేరంగుల వెంకటేష్, కొమెర సాబ, కొట్టు వెంకటేశ్వర్లు, ఉప్పుతోళ్ల ఏడుకొండలు, దేరంగుల కాశయ్య, చల్లా వెంకటేశ్వర్లు, హరి, బత్తుల సైదులు, మంజుల వెంకట్రావు, మహేష్, అంజి, శ్రీను, లింగయ్య, మార్కొండ, కొమెర నాగేశ్వరరావు, మంజుల సాయిరాం, అమర్, చెన్నకేశవులు శివ, చిన అంజి, రవి, పెద ఏడుకొండలు, ప్రసాద్, చెన్నకేశవులు, చిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# సచివాలయ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదల

**రెంటచింతల, ఆగస్టు 25 ప్రభాతవార్తః** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాల స్థాయిలోనే బదిలీలకు అవకాశం కల్పిస్తోంది. బదిలీ కోరుకుంటున్న ఉద్యోగులు ఈనెల 27వ తేదీలోగా అధికారిక వెబ్‌సైట్లో లాగిన్‌లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి వాటిని ప్రాధాన్యత కేటగిరీల వారీగా విభజిస్తారు. ఈనెల 29, 30 తేదీల్లో బదిలీల కౌన్సిలింగ్‌కు దరఖాస్తు చేసుకున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు హాజరు కావాల్సి ఉంటుందని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏ ఉద్యోగినైనా తప్పనిసరిగా బదిలీ చేసే అధికారం కూడా కలెక్టర్లకు ప్రభుత్వం అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఏసీబీ, విజిలెన్స్ కేసులు ఉన్న ఉద్యోగులు బదిలీలకు అనర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. బదిలీ అయిన ఉద్యోగులకు టీటీఏ గానీ మరి ఇతర ప్రయోజనాలు గానీ లభించవు. ఏ ఉద్యోగి తమ స్థానిక గ్రామ వార్డులో పోస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకోకూడదని ప్రభుత్వం తెలియజేసింది. నాన్ ఐటీడీఏ ప్రాంతాలతో పోలిస్తే ఐటీడీఏ ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పించారు. మ్యూచువల్, పౌజ్, మెడికల్, విభిన్న ప్రతిభావంతులు, వితంతువులు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లు మించి పనిచేసిన వారు బదిలీలకు అర్హులుగా ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

# మెంట్లమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో జలాభిషేకం

పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో వేంచేసియున్న గ్రామదేవత శ్రీమెంట్లమ్మ తల్లికి గ్రామస్తులు ఆదివారం జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ స్వయంగా పాల్గొని బిందెలతో జలాన్ని తెచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. గ్రామంలోని యువకులు, చిన్నారులు, చిన్న, పెద్ద బేధం లేకుండా అందరూ వచ్చి కడవల ద్వారా నీటిని తెచ్చి అమ్మవారి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ గ్రామ దేవత శ్రీ మెంట్లమ్మ తల్లి ప్రజలందరినీ చల్లగా చూస్తుందని, ఆమెకు మొక్కుకుంటే భక్తుల కోరికలు తీరుతాయనే నమ్మకం ప్రజలకు ఉందన్నారు. ఈ ఏడాది పాడి పంటలు బాగా పండి, ప్రతి ఒక్కరికి ఇండ్లలో భోగభాగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకొన్నట్లు చెప్పారు.


మెంట్లమ్మ తల్లికి జలాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ, భక్తులు

# కష్టపడే ప్రతి కార్యకర్తకు తెదేపాలో గుర్తింపు ఉంటుంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు25,ప్రభాతవార్త: కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అంకితభావంతో పనిచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకంతో ప్రశంసా పత్రాలు వచ్చాయి. ఆదివారంతన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాటి ఆ ప్రశంసా పత్రాలను కష్టపడిన కార్యకర్తలకు వారి పేరుమీద వచ్చిన వాటిని అందచేసి అభినందించారు. టిడిపి యాప్ ద్వారా పార్టీ కంటెంట్‌ను షేర్‌చేసి నియోజకవర్గంలో టాప్ ఫెర్‌ఫార్మర్‌గా నిలిచిన 10మందిని అభినందిస్తూ చంద్రబాబు సంతకంతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ ప్రశంసా పత్రాలు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపిని తిరుగులేని శక్తిగా అభివృద్ధిచేయడంలో కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రణాళికలను ప్రజలకు చేరువ చేసేందుకు మన టిడిపి యాప్‌ను విస్తృతంగా వినియోగించాలని ప్రత్తిపాటి వారికి సూచించారు.


పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు చంద్రబాబు సంతకంతో పంపిన ప్రశంసా పత్రాలు అందిస్తున్న

# పారిశ్రామికవేత్త సోమేపల్లి వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి

చిలకలూరిపేట, ఆగస్టు25,ప్రభాతవార్త: పట్టణ ప్రముఖులు సోమేపల్లి సురేష్ తండ్రి పారిశ్రామికవేత్త వెంకటేశ్వర్లు దశదినకర్మను ఆదివారం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి వాసులు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలుచల్లి నివాళులు అర్పించారు. వారితోపాటు మన్నవ మాణిక్యా రావు, తాళ్ల అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జాన్, సోంబాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలోని కుక్కపల్లి వారిపాలెం గ్రామానికి చెందిన పూనాటి నాగేశ్వరరావు ఇటీవల మృతిచెందరారు. కాగా వారి స్వగ్రామంలో నాగేశ్వరరావు దశదినకర్మను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజశేఖర్‌తో పాటు నార్నె హనుమంతరావు, చిన్నా, ఎ శ్యాంపాల్‌లు పాల్గొని నివాళులు అర్పించారు.


పారిశ్రామికవేత్త సోమేపల్లి వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

# పుస్తకాల ఆవిష్కరణ

చిలకలూరిపేట, ఆగస్టు25,ప్రభాతవార్త : జనవిజ్ఞానవేదిక పల్నాడుజిల్లా 18వ వార్షిక సమావేశం ఆదివారం పట్టణంలోని సాదినేని చౌదరయ్య పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యఅతిధిగా శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు పాల్గొని మాట్లాడుతూజిల్లాలో విభజన తరువాత జెవివి మరింత విస్తృత కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలియచేశారు. జెవివి అన్నివర్గాల ప్రజలకు చేరువగా, వారి భాగస్వామ్యంతోరోజురోజుకు అభివృద్ధి చెందాలని ఈ ప్రక్రియలో సంఘసభ్యులు ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసెస్ ప్రాథమిక అంశాలకు చెందిన కీలక విషయాలను తెలియచేసే పుస్తకాన్ని ఎమ్మెల్సీ లక్ష్మణరావు, అతిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, చౌదరయ్య పాఠశాల డైరెక్టర్ సి ప్రభాకరరెడ్డి, న్యాయవాది యం భానుప్రసాద్, సాహితీవేత్త డాక్టర్ పివి సుబ్బారావు, వ్యాపారవేత్త ధూళిపాళ వెంకట్రావు, ఉపాధ్యాయుని టి కుమారి, తదితరులు పాల్గొన్నారు.



సివిల్ సర్వీసెస్ ప్రాథమిక అంశాలను తెలియచేసే పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కె లక్ష్మణరావు

# ఉపాధి హామీ పథకం నిధుల్లో కోత పెట్టేందుకే గ్రామ సభలు : వైకాపా నేత అశోక్‌బాబు

**వేమూరు ఆగస్టు 25 (ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించామని గొప్ప చెప్పుకుంటున్న రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ తాను చేస్తున్న నిర్వాకం వల్ల ఉపాధి పనికి వెళ్ళే పేదలు తీవ్రంగా నష్టపోయారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు విమర్శించారు. ఆదివారం వేమూరులో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించామని ఘనంగా చెప్పుకుంటున్న పవన్‌కళ్యాణ్ ఉపాధి హామీ పథకం ద్వారా 4500కోట్లకు మాత్రమే ప్రతిపాదన పంపించారని గతంలో పోలిస్తే ఐదు వేల కోట్ల రూపాయలు పేద ప్రజలు నష్టపోయారని అశోక్‌బాబు పేర్కొన్నారు. 2020లో 10365కోట్లు ప్రతిపాదన పంపి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు సాధించి పేదలకు ఉపాధి కల్పించింది. జగన్మోహనరెడ్డి అని అన్నారు. అదే విధంగా 2022లో 8,132కోట్లు ప్రతిపాదన పంపితే కేంద్ర ప్రభుత్వం 7,537కోట్లుమాత్రమే మంజూరు చేసిందన్నారు. అయినా జగన్‌మోహన్‌రెడ్డి 8628కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు. ఆ విధంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో ఉపాధి పథకం ద్వారా ప్రతి ఏటా అధిక నిధులు సాధించి పేదలకు పని కల్పిస్తే పేద ప్రజల కోసమే పాటుపడతానని చెప్పుకునే పవన్‌కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి పంపించే ప్రతిపాదనలోనే 5000కోట్ల కోత విధించారని తెలియజేశారు. ప్రశ్నిస్తాను అనేటువంటి పవన్‌కళ్యాణ్ చంద్రబాబు నాయుడు చేసినటువంటి దుర్మార్గ పాలన గురించి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ప్రజాప్రతి నిధులు లేకుండా గ్రామ సర్పంచ్‌లు కూడా లేకుండా గ్రామ సభలు నిర్వహించడం కూటమి ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనమని అశోక్‌బాబు విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు అని చెప్పుకుంటూ హామీలను అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఉంటే ఈపాటికి రైతు భరోసా అమ్మ ఒడి పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు పడేవని, చంద్రబాబునాయుడు అమలు చేస్తామంటున్నాడు పథకాలు ఇంకా సంబంధించి విధి విధానాలు ఖరారు కాలేదంటూ తాత్సారం చేయడం సముచితం కాదన్నారు. తల్లికి వందనం ఉచిత, గ్యాస్ రైతు భరోసా పథకాలకు డబ్బులు చెల్లించకుండా తాత్సారం చేస్తే పేద విద్యార్థులు చదువులు ఏం కావాలని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ దివాలా కోరు మాటలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సముచితం కాదని, ఏ ప్రభుత్వ అధినేత కుటుంబ యజమాని తన దగ్గర డబ్బులు లేవని చెప్పుకోరని, చంద్రబబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని గడచిన మూడు నెలల్లోనే 11శాతం చంద్రబాబునాయుడు ప్రజల మద్దతు కోల్పోయారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, చుండూరు మండల పార్టీ అధ్యక్షులు రఘురాంరెడ్డి, కోగంటి లవకుమార్,మోదుకూరు హరిబాబు, దున్న మేరీస్‌బాబు, గాజుల చిన్నబాబు, లంక శ్రీను, గుమ్మడి దానియేలు, తలతోటి సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.



# సుపరిపాలనలో ఐదో స్థానంలో సిఎం చంద్రబాబు

## -డాక్టర్ కైతేపల్లి షాలెంరాజు

**వేమూరు ఆగస్టు 25 (ప్రభాతవార్త :** ప్రజలకు సుపరిపాలన అందించడంలో భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాఉడు ఐదో స్థానం లభించడం ఎంతో శుభపరిణామమని గ్రేస్ ఫౌండేషన్ అధినేత తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కైతేపల్లి షాలెంరాజు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన అమర్తలూరులో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎంతో రాజకీయ పరిపాలన అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోవడం రాష్ట్ర ప్రజలకు శుభపరిణామం అన్నారు. గడచిన ఐదేళ్ళ కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని, దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని పిలిచారన్నారు. అటువంటి అరాచక పాలనకు ప్రజలు విసిగిపోయి రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలంటే మళ్ళీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర పునర్నిర్మాణానికి శక్తుల కృషి చేస్తున్నారని అందులో భాగంగానే అమరావతి రాజధాని నిర్మించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణం చంద్రబాబు నాయకత్వంలో రూపుది ద్దు కుంటున్న షాలెంరాజు వివరిం చారు. చంద్రబాబునాయుడు పాలన చూసి ఓర్చుకోలేక జగన్మోహనరెడ్డి లేనిపోని రాద్ధాంతాలు చేస్తూ అరాచకాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు జగన్మోహన రెడ్డి మాటలు నమ్మే పరిస్థితులు లేరని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని పున:నిర్మాణంతో పాటు రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలియజేశారు.



# తెదేపా కార్యకర్త శివరాంప్రసాద్‌ను పరామర్శించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు25,ప్రభాతవార్త:** మండలంలోని గోరంట్లవారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి ముఖ్యకార్యకర్త నాగబైరు శివరాంప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి శివరాంప్రసాద్‌ను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో ప్రత్తిపాటి కొంచెం సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను అర్హులైనవారందరూ సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ జోన్ ఛైర్మన్ కోట శ్రీనివాసరావు సూచించారు. స్థానిక లయన్స్ పాలీ



ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న లయన్స్ జోన్ ఛైర్మన్ కోట శ్రీనివాసరావ

సర్వీస్ సెంటర్‌లో వేదాంత హాస్పిటల్ వారి సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జోన్ ఛైర్మన్ కోట మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఇప్పటికే అనేక సేవలను అందించి ముందుకు దూసుకెళ్తుందన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరి దుర్గారాణి, వారి పాలకవర్గం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో ఉపయోగపడుతుందన్నారు. నిరుపేదలు వైద్యశాలలకు వెళ్ళి సేవలు పొందడం వ్యయ ప్రయాసలతో కూడుకున్నందువల్లే వారికి ఉచితంగావైద్య సేవలను అందించే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరు దుర్గారాణి మాట్లాడుతూ తన అధ్యక్షతన మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రణాళికాబద్దంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధరకాల వ్యాధులకు సంబంధించిన వైద్యులు పాల్గొని సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు సీఎస్ఆర్కే శర్మ, కొల్లేరు శ్రీనివాసరావు, బిఎల్ఎన్ రెడ్డి, సూరా రామారావు, మొవ్వా సాంబిరెడ్డి, వేదాంత హాస్పిటల్ మేనేజర్ కళాధర్ పాల్గొన్నారు.

# ఎస్‌ఏటిఎస్ ఆచార్యకు ఉత్తమ అధ్యాపక అవారు

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ టీచింగ్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం సౌత్రన్ ప్రైవేట్ లెక్చర్స్ టీచర్స్ ఆర్గనేజేషన్(ఎస్‌పిఎల్‌టిఓ) ఆధ్వర్యంలో గుంటూరు ఆంధ్ర క్రిష్టియన్ కళాశాలలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయులు, అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. సంస్కృతం విభాగంలో శ్రీమత్ అద్దంకి తిరుమల శింగరాచార్య(ఎస్ఏటిఎస్ ఆచార్య)కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ ఉత్తమ అధ్యాపక అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు షేక్ నసీర్ అహ్మద్, గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే అధ్యాపకులు, ఉపాధ్యాయులను ప్రోత్సహించేంద ఎకు, గౌరవించేందుకు ఎస్‌పిఎల్‌టిఓ చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ప్రభుత్వ విద్యారంగలో పనిచేస్తున్నవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులను ఇస్తుంటాయన్నారు. అయితే ప్రైవేట్ సెక్టార్‌లో కూడా అత్యుత్తమ ప్రతిభ కలిగిన వారిని నిరుత్సాహపరచకూడదనే ఉద్దేశంతో ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్య ద్వారానే అసమానతలు తొలిగిపోతాయన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు కూడా విద్యారంగంలో పెద్దపీట వేసి విద్యారంగం బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నాయన్నారు. ప్రైవేట్ విద్యారంగం లో పని చేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్సీగా తన వంతు కృషి చేస్తున్నానన్నారు. ఇటీవల విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి కూడా ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలను తీసుకెళ్ళడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో కూడా ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకు ల సమస్యలు పరిష్కరించేందుకు రిటైర్డ్ జడ్జితో రెగ్యులేటరీ కమిటీని వేయడం జరిగిందన్నారు. అయితే ఆ కమిటి ఇచ్చిన నివేదిక కార్యరూపం దాల్చలేదన్నారు. తెలుగు, సంస్కృతం, సైన్స్ తదితర సబ్జెక్టులకు సంబంధించిన అధ్యాపకులను, ఉపాధ్యాయులను సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎస్‌పిఎల్‌టి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ అధ్యాపకులు, ఉపాధ్యాయు లకు ప్రభుత్వం ఏవిధంగా అయితే హెల్త్‌కార్డులు, ఐడి కార్డులు మంజూరు చేస్తుందో అదేవిధంగా మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు అప్పగిస్తున్న ఇతర విధులను కూడా ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు అప్పగించి సముచిత గౌరవాన్ని ఇవ్వాలని కోరారు. అందుకు సంబంధించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు తప్పని సరిగా ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఎస్‌ఏటిఎస్ ఆచార్య సంస్కృత భాషాభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఆచార్య వివిధ ప్రైవేట్ సంస్థల్లో పనిచేసి ఉత్తమ అధ్యాపకుడుగా కీర్తిప్రతిష్టలు గావించారన్నారు.



అదేవిధంగా అవార్డులు తీసుకున్న ప్రతి ఒక్కరూ వారి వారి తరహాలో ఉత్తములుగా గుర్తింపబడడం వల్లే నేడు అవార్డులను అందుకోగలి గారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రెక్టార్, ప్రొఫెసర్ కె.రత్న షీలామణి, ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ కన్నా మాస్టర్, అపుస్మా స్టేట్ జాయింట్ ట్రెజరర్ కాటూరి వెంకటేశ్వరరావు, అప్సా స్టేట్ కౌన్సిల్ కో-ఛైర్మన్ మేకల రవీంద్రబాబు, ఎసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజెస్, ఎసి లా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రాణిశ్రీ అమృత వర్షిణి ప్రసంగించారు.

# సుబ్రహ్మణ్యంకు సాహితీ పురస్కారం

**పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని ఫిరంగిపురం వేణుగోపాలస్వామి దేవాలయ మండపంలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల శతాధిక కవి సమ్మేళనంలో మండే సుబ్రహ్మణ్యంకు ఉత్తమ సాహితీ పురస్కారం లభించింది. లెస్స భాష విశ్వతార అనే శీర్షికతో కవితను చదివి వినిపించారు. తెలుగు భాషా కీర్తిని చాటినందుకు కోరసం అధ్యక్షుడు సయ్యద్ మొహమ్మద్ రఫీ విశిష్ట అధ్యక్షుడు ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు డాక్టర్ బూసి వెంకటస్వామి తదితరుల చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యంను చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ బాషా, ఇతర సిబ్బంది అభినందించారు.


సాహితీ పురస్కారం అందుకుంటున్న మండే సుబ్రహ్మణ్యం

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నకరికల్లు, ఆగస్టు 25 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. షుగర్, బిపిలకు పరీక్షలు నిర్వహించారు. రోటరీక్లబ్ మాజీ గవర్నర్ తాళ్ళ రాజశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ తాళ్ళచెరువు సుమిత్రకుమార్, రోటరీక్లబ్ అధ్యక్షులు కపలవాయి రాజేంద్రప్రసాద్, రోటరీక్లబ్ డైరెక్టర్లు ఎస్.కె.జిలానీమాలిక్, అచ్యూత్, రాజేష్, శివకుమార్, కట్టమూరు ఆంజనేయులు, రెడ్డి హరనాథ్‌బాబు, నయీమ్, బషీరా, కె.మాధవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు రోటరీక్లబ్ నిర్వహిస్తుందన్నారు. రోటరీక్లబ్ చేపట్టే కార్యక్రమాలకు అందరి సహాయ సహకారాలు అందించాలన్నారు. ముఖ్యంగా మెడికల్ క్యాంప్‌లు అందరికీ మంచి ఉపయోగమని, అందుబాటులో ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వంద మంది సభ్యులకు షుగర్ టెస్ట్‌లు, బిపి పరీక్షలను నిర్వహించారు.

# డాక్టర్ ఎం.వి.రెడ్డి ఐ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** డాక్టర్ ఎం.వి.రెడ్డి ఐ హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నాదెండ్ల గ్రామ పరిధిలో సాయిబాబా దేవాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి వంద మంది గ్రామస్తులు హాజరయ్యారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్యసేవలను అందించిన డాక్టర్ సృజన, డాక్టర్ వివేకానందరెడ్డిలు మాట్లాడుతూ కళ్లజోళ్ళు అవసరమైన వారికి 30 శాతం రాయితీతో అందజేస్తామన్నారు. అదే విధంగా శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరానికి సహకారం అందజేసిన గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లుతో పాటు తమ వైద్యులు డాక్టర్ వెంకటరెడ్డి, పిఆర్ఓ దిలీప్, సరళ, సాగర్, తిరుపతమ్మ, సారాకు అభినందనలు తెలిపారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సమావేశం

**రొంపిచర్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్, సెక్రటరీ బానోత్ చక్రినాయక్, డాక్టర్ జె.రాంబాబు, బి.రవి నాయక్, మేఘావత్ శ్రీనునాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తమ సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ స్పందించి పరిష్కరించా లన్నారు. తమ కు ఎమ్మెల్యే, ఎం.పి., ఎమ్మెల్సీ సీట్లు కేటాయించా లన్నారు. కనీస సౌకర్యాలు రోడ్లు, త్రాగునీరు, సెల్ టవర్స్ అనేక తండాలకు లేవన్నారు.

# గంజాయి ముఠా అరెస్టు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ కె.నాగేశ్వరరావు


నరసరావుపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త : గంజాయి అమ్ముతున్న ముఠాను డిఎస్పీ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆదివారం వివరాలను స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ నాగేశ్వరరావుతో పాటు టూటౌన్ సి.ఐ. హైమారావు మాట్లాడారు. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గంజాయి ముఠా కదలికలను గుర్తించామన్నారు. ఎస్‌బి అధికారి వలి, సి.ఐ. హైమారావు, సిబ్బంది గుంటూరు రోడ్డులోని స్వర్గపురి వద్ద కాపుకాసి గంజాయి ముఠాను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ముఠాలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారన్నారు. గంజి సుబ్బారావు, వినుకొండ సుల్తాన్‌బి, ఎం.వెంకటేశ్వరి గంజాయిని విక్రయిస్తున్నార న్నారు. వీరి నుండి పది కిలోల గంజాయి, రూ.62 వేలు నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నా మన్నారు. విశాఖపట్నం నుండి గంజాయిని ఇక్కడకు తీసుకువచ్చి ఈ ముఠా ద్వారా సరఫరా చేస్తున్నట్లు గుర్తిం చామన్నారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్స్ కాల్స్ ఆధారంగా గంజాయి ముఠా నెట్‌వర్క్‌ను త్వరలోనే ఛేధించడం జరుగుతుందన్నారు. దర్యాప్తు పూర్తైన తర్వాత పూర్తి వివరాలను తెలియజే స్తామన్నారు.

**అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత...**

నరసరావుపేటలో లారీలో అక్రమంగా తరలిస్తున్న 50 బస్తాల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. రూరల్ పోలీసులు బియ్యం తరలిస్తున్నారన్న సమాచారంతో వాహనాలను తనిఖీ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 50 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకోవడంతో పాటు లారీ డ్రైవర్ శ్రీనివాసరావుతో పాటు యజమానులు అనీల్, మోహన్, ఏసుబాబులపై కేసు నమోదు చేశామన్నారు. బియ్యాన్ని నరసరావుపేట నుండి చిలకలూరిపేటకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

## పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**నరసరావుపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.


వార్డుల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

ఎప్పుడు ఎటువంటి అవసరం వచ్చినా తాము ముందుంటామని తెలిపారు. సమస్యలు పరిష్కరించడమే సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి వార్డు ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. కాలువలలో ఎట్టి పరిస్థితులలో సిల్ట్ ఉండకూడ దన్నారు. కాలువలలో ఎక్కడా చెత్తా చెదారా లు, కొబ్బరిబొండాలు, లగేజీ కవర్లు వేయరా దన్నారు. వార్డులు పరిశుభ్రంగా ఉన్నప్పు డే పట్టణం ఆరోగ్యంగా ఉంటుంద న్నారు. మురుగు కాలువలలో చెత్త, పిచ్చి మొక్కలు పేరుకుపోయి కనిపిస్తే మున్సిపల్, సచివా లయ ఉద్యోగులు, సిబ్బంది అందుకు బాధ్యత వహించాల్సి ఉంటుంద న్నారు. 6,7 వార్డుల్లో ప్రత్యేకంగా పరిశీలించడం జరిగింద న్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైనటువంటి పారిశుద్ధ్యం వంటి కార్యక్రమా లను ప్రక్షాళన చేసి ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## వ్యాయామ విద్యకు పెద్దపీట వేస్తున్న ఘనత కరీముల్లాదే

**-ఆర్కే స్కూల్ ప్రిన్సిపాల్ నజీర్‌ఖాన్**

పొన్నూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త: వ్యాయమ విద్యకు పెద్దపీట వేసి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న ఘనత వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ కరీముల్లాకే దక్కుతుందని ఆర్కే స్కూల్ ప్రిన్సిపాల్ నజీర్‌ఖాన్ అన్నారు. స్థానిక ఆర్కేస్కూల్ ఆవరణలో బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శిగా కరీముల్లాను నియమించి నందుకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నజీర్‌ఖాన్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా, ఖాజీపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కరీముల్లా జిల్లా కార్యదర్శిగా నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడుగా కరీముల్లా మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించారన్నారు. కరీముల్లా ప్రతిభను ఆధారంగానే బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శిగా నియమించడం అభినందనీయ మన్నారు. సన్మాన గ్రహీత షేక్ కరీముల్లా మాట్లాడుతూ రెండు సంవత్సరాలపాటు ఈ కార్యదర్శి పదవి నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. మండల, జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి పంపిం చాలన్నారు. తనను కార్యదర్శిగా ఎంపిక చేయడం అంటే తన బాధ్యతను మరింత పెంచినట్లుగా భావిస్తున్నానన్నారు. వ్యాయామ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి క్రీడాకారులను తయారు చేస్తానన్నారు. తనను సన్మానించడం అంటే ఇంత మంది యొక్క నమ్మకాన్ని వమ్ముచేయకుండా మేటి క్రీడాకారులను తయారు చేయడమే తమ ముందున్న కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో చందోలు భాష్యం బ్లూమ్స్ ప్రిన్సిపాల్ రియాజ్, ఆర్టీసి రిటైర్డ్ ఎడి ఆర్కేఖాన్, షేక్ ముస్టాక్, షేక్ ముజీర్, నూరి, సిహెచ్ రామారావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్త సోమేపల్లికి ఘన నివాళి

**చిలకలూరిపేట, ఆగష్టు 25, ప్రభాతవార్త:** పట్టణంలోని సిఆర్ కాలనీకి చెందిన పారిశ్రామికవేత్త సోమేపల్లి వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందారు. కాగా ఆయన దశదినకర్మ ఆదివారం పట్టణ:లోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ప్రత్తిపాటి సోమేపల్లి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు.



## పట్టణంలో ప్యారట్‌ఫ్యాషన్స్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగష్టు25,ప్రభాతవార్త:** పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ ఎదురుబజార్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ప్యారట్ ఫ్యాషన్స్ షోరూంను ఆదివారం మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బంజారాల సమస్యలు పరిష్కరించండి సారూ..

**-ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం**



**వినుకొండ,ఆగస్టు25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో బంజారాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వినుకొండ టౌన్ ప్రెసిడెంట్ అమ్మ బాబునాయక్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర జనాభాలో 15లక్షలుపైగా బంజారాలు ఉన్నప్పటికి సరైన రాజకీయ ప్రాధాన్యత లేకపోవడంతో తండాల్లో సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళుందుకు అపాయింట్ కోరడం జరిగిందని అయితే ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదని వాపోయారు. తండాల్లో సరైన రోడ్లు, డ్రైన్లు, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, విద్యావంతులైన బంజారాలకు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారని, ఉద్యోగాలు చేస్తున్న బంజారాలు పలు సమస్యలతో సతమతమవుతున్నారని వీటన్నింటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## లకపతి దీదీ కార్యక్రమం మహిళల జీవితాలు మార్చేస్తోంది.!

**-తెదేపా తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాంబిరెడ్డి**

**కొల్లిపర,అగష్టు 25 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లకపతి దీదీ కార్యక్రమం గ్రామీణ మహిళల జీవితాలను మార్చేస్తోందని టీడీపీ తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి సాంబిరెడ్డి అన్నారు .ఆది వారం మండల కేంద్రం కొల్లిపర మండల సమాఖ్య కార్యాల యంలో జరిగిన లకపతి దీదీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. డీఆర్‌డీఏ ఎపిఎం ప్రియదర్శిని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాంబిరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్య మన్నారు. అనంతరం లకపతి దీదీలకు,సీఆర్పీలకు కూటమి నాయకులు, అధికారులు చెక్కులను, సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలోసీసీలు ఎం.శోభారాణి, ఎస్. యుగంధర్, ఎమ్. నాంచా రయ్య,కూటమి నాయకులు గుడిబండి గోవర్ధనరెడ్డి, కంచర్ల అమృతరాజు, భీమవరపు కిషోర్‌రెడ్డి, భీమవరపు వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.


లకపతి దీదీలకు చెక్కులు అందజేస్తున్న అధికారులు,నాయకులు

## వైకాపా శవరాజకీయాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు :

**-జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ**



**చిలకలూరిపేట,ఆగష్టు25,ప్రభాతవార్త:** మరణాలను సైతం రాజకీయం చేసి, లబ్ధిపొందాలని వైసిపి అధినేత జగన్ శవరాజకీయాలు చేస్తున్నారని,దీనిని ప్రజలు నమ్మే పరిస్థితులలోలేరని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి అధ్యక్షుడు జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం దారుణమని మండిపడ్డారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మపేలుడులో గాయపడి చికిత్స పొందుతున్నవారి ని పరామర్శించిన అనంతరం జగన్ మాట్లాడిన మాటలు శోచనీయమని అన్నారు. సిఎంగా ఉన్నప్పుడు సెజ్‌కార్మికుల భద్రత, కంపెనీలలో జరిగే ప్రమాదాలపై నోరుమెదపని జగన్‌కు అధికారం కోల్పోవడంతో అన్ని గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పట్టించుకోని జగన్‌కు ఇప్పుడు అధికారం లేకపోవడంతో ప్రజలు గుర్తుకువచ్చారా అని నిలదీశారు.

## ప్రతి మహిళ లక్పతి కావాలి: ఎంపిపి నరేంద్రకుమార్

అమృతలూరు, ఆగష్టు 25, ప్రభాత వార్త: ప్రభుత్వాలు మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వారి కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నాయని మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ తెలిపారు. ఆదివారం లక్పతి దీదీలపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్ ప్రసారాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, ఎపిఎం ఎస్‌పి రాంబాబు, మండల సమాఖ్య గ్రూపు సభ్యులు, విఓఏలు వీక్షించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన లక్పతి పథకాన్ని వినియోగించుకొని ప్రతి మహిళ లక్షాధికారి కావాలిని ఎంపిపి కోరారు.


ప్రసారాన్ని వీక్షిస్తున్న ఎంపిపి,ఎపిఎం తదితరులు

## విద్యార్థులకు దుప్పట్లు, పెన్నులు, పుస్తకాలు అందచేత

చిలకలూరిపేట,ఆగష్టు25,ప్రభాతవార్త: చిలకలూరిపేట ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బిసి బాలుర వసతిగృహంలోని 45 మంది విద్యార్దులకు ఆదివారం దుప్పట్లు, పెన్నులు, పుస్తకాలు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని మాట్లాడుతూ విద్యార్దులు దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకొని గొప్ప విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్లబ్ చార్టర్ అధ్యక్షురాలు చిలుకూరి సుబ్బాయమ్మ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సరోజని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నార్నె జయలక్ష్మి, హస్టల్ వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి బీపి మండల్ జయంతి వేడుకలు

సత్తెనపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త : పట్టణంలోని ఎన్జీవో సెంటర్‌లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ 106వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ దేశంలో 52 శాతం జనాభా కలిగిన ఓబీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో సమాన వాటా కోసం కృషి చేసిన దార్శినికుడు బిపి మండల్ అని కొనియాడారు. జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఆశయాలను పునికిపుచ్చుకున్న మహనీయుడు బిందెశ్వర్ మండల్ ప్రసాద్ అని అన్నారు. ఓబీసీల రిజర్వేషన్ల కల్పనపై బీపీ మండల్ చేసిన కృషి అనిర్వచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు కంటూ వెంకటరామయ్య, ప్రత్తిపాటి హరేకృష్ణ, కుమ్మరి దస్తగిరి, పిక్కిలి శివ, గుంటూరు గోవిందు, గుంజి విజయకుమార్, అమరేశ్వరపు కోటేశ్వరరావు, షేక్.చిన్న షరీఫ్, ఆసుకోళ్ళ బ్రహ్మం, అమరేశ్వరపు శ్రీనివాస్, షేక్.ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## గాంధీబొమ్మ సెంటర్ గణేష్ ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

కారంపూడి, ఆగస్టు 25 ప్రభాతవార్త: శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం, వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వరయంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా లక్కీ డ్రా స్కీమును ఏర్పాటు చేసి, వాటి నుంచి వచ్చిన లాభాన్ని విఘ్నేశ్వర స్వామి వారికి ఉపయోగిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. బంపర్ ప్రైజుగా స్కూటీ, రెండో బహుమతిగా 2 గ్రాముల బంగారం, మూడో బహుమతిగా ఎల్‌ఈడీ టీవీ, ఆరు కన్సోలేషన్ బహుమతులు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఆదివారం పూజా కార్యక్రమాల అనంతరం లక్కీ డ్రా స్కీం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

## లబ్ధిదారులకు ప్రశంశాపత్రాలు,రుణాలు

**నరసరావుపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆదివారం లబ్దిదారులకు ప్రశంసాపత్రాలు, రుణాల అనుమతి చెక్కులను అందజేశారు. కార్యక్రమానికి కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి మోడీ మహారాష్ట్రలోని జలగాం నందు లక్=పతి ధీది కార్యక్రమాన్ని ప్రారంభిం చడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రధాని వర్చువల్‌గా ప్రారంభిం చడం జరిగిందన్నారు. సామాన్యులను లక్ పతి ధీ ది కార్యక్రమంతో లక్షాధికారులను చేసే ప్రయత్నం మంచి కార్యక్రమం అన్నారు. దేశం మొత్తం లక్ పతి ధీ ది కార ్యక్రమంతో దేశం మొత్తం ఈ కార ్యక్రమాన్ని ప్రత్యక్షం గా చూడటం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా 5184 మందికి ప్రశంసాపత్రాలను అందిస్తు న్నామన్నారు. సిఐఎఫ్ రుణాలు రూ.20 లక్షల వరకు అందించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు బ్యాంక్ లింకేజ్ రుణాలు రూ.54 కోట్ల 14 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబులు వివరించారు. కార్యక్రమంలో లబ్దిదారులు, వివిధశాఖల అధికారులు, జిల్లా అధికారి బాలునాయక్ పాల్గొన్నారు.


లబ్దిదారులకు రుణాలు, ప్రశంసాపత్రాలను అందజేస్తున్న దృశ్యం

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**విజయపురిసౌత్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** విజయపురిసౌత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 1988-89 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక ఒక వేడుకలా పండుగ వాతావరణలో ఆనాటి మిత్రులతో కలిసి అద్భుతంగా మాతాసరోవర్‌లో జరుపుకున్నారు. ఈ వేడుకకు చాలామంది మిత్రులు సుదూర ప్రాంతాల నుంచి వందల కిలోమీటర్ల నుంచి 37 సంవత్సరాల తర్వాత కలుసుకున్న తమ మిత్రులను చూసి ఆనంద భాష్పాలతో భావోద్వేగానికి లోనై ఒకరిని ఒకరు ఆత్మీయంగా కలుసుకొని ఆలింగనం చేసుకున్నారు. ఈ కలయిక మా మనసులకు కొత్త అనుభూతిని పంచిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఒకరికొకరు తమ ఫోన్ నంబర్లను ఇచ్చుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలకు వెళ్లి ఆనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ ఉల్లాసంగా గడిపారు. పాఠశాలను విడిచిన అనంతరం ఎక్కడెక్కడో స్థిరపడిన సుమారు 50 మందికిపైగా మిత్రులందరినీ ఒక దగ్గరకు చేర్చి అత్యంత వైభవంగా గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ.రమేష్, జి.వెంకటేశ్వర్లు, జె.మల్లి, సుబ్రహ్మణ్యం, వాణి, నీలిమ, శ్రీను, మత్తయ్య, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం : గద్దర్ వెన్నెల

సత్తెనపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త : గద్దర్ ఆశయాలను తనతో పాటు ప్రజాస్వామ్యవాదులు, గద్దర్ సాంస్కృతిక వారసులు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు ముందుకు తీసుకెళ్తామని గద్దర్ కుమార్తె జి.వెన్నెల పిలుపునిచ్చారు. సత్తెనపల్లి నియోజకవర్గ గద్దర్ సాంస్కృతిక సంస్మరణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పరివర్తన పాఠశాల ఆవరణలో జరిగిన గద్దర్ ప్రథమ వర్థంతి సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సభకు రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) పల్నాడు జిల్లా కార్యదర్శి జెల్డి విజయప్రసాద్ అధ్యక్షత వహించారు. వెన్నెల మాట్లాడుతూ సమాజంలోని అసమానతల మీద, వివక్షత మీద, వర్తమాన సామాజిక అంశాలపై వేలాది పాటలు రాసి, కాళ్ళకు గజ్జెలు కట్టి, దేశవ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ఆయా వర్గాలలో చైతన్యం నింపి ఆత్మగౌరవం పెంపొందేలా చేశారన్నారు. కార్యక్రమం అనంతరం వెన్నెలను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.


వెన్నెలను సత్కరిస్తున్న దృశ్యం

## పవన్ కల్యాణ్ రాయమంటే కథ రాశా : నాగమల్లేశ్వరరావు

**గురజాల, ఆగస్టు 25 ప్రభాతవార్తః** సినీ హీరో పవన్ కల్యాణ్ రాయమంటే ఆయన కోసం కథ రాశానని పవన్ కల్యాణ్ వీరాభిమాని నాగ మల్లేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడు తూ డబ్బులు కోసం తాను కథ రాయలేదని పవన్ కల్యాణ్ మీద అభిమానంతో రాశానని చెప్పారు. పదిహేనేళ్ల క్రితం మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన పవన్‌కల్యాణ్ అభిమానులు తమ అభిమాన హీరో పవన్ కల్యాణ్‌ను కలవగా మంచి కథ రాస్తే సినిమా చేద్దామని మాటిచ్చార న్నారు. ఆ పిలుపుతో మెగా ఫ్యామిలీపై మంచి కథ రాశానని నాగమల్లేశ్వ రరావు చెప్పారు. ఈ కథను గతంలో పవన్‌కల్యాణ్‌కు వారణాశిలో వినిపించగా కథ బాగుంది రిజిస్ట్రేషన్ చేయించుకోమ ని పవన్ కల్యాణ్ సూచించగా 2012లో కథను రిజిస్ట్రేషన్ చేయించానన్నారు. అప్పటి నుంచి పవన్ కల్యాణ్‌ను కలిసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఫలితం లేదని వాపోయారు. నా వద్ద 8 కథలు రిజిస్ట్రేషన్ చేయించి సిద్ధంగా ఉన్నాయని, పవన్ కల్యాణ్‌ను తాను కలిసేందుకు కొన్ని శక్తులు అడ్డుపడుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన నేతలతో మాట్లాడి నప్పటికీ ప్రయోజనం లేదన్నారు. నా కథ నచ్చితే పవన్ కల్యాణ్‌తో సినిమా తీయడమే తన చివరి కోరిక అని చెప్పారు. చివరి ప్రయత్నంగా మీడియా ద్వారా ప్రయత్నిస్తున్నట్లు నాగ మల్లేశ్వరరావు తెలిపారు.



## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు

**పెదకూరపాడు, ఆగస్టు 25 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు శాంతికాలనీలో వేంచేసియున్న శ్రీ ముత్యాలమ్మతల్లికి ఆదివారం బోనాలు సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బేడ బుడగ జంగం వారు ప్రతి యేటా శ్రావణ మాసంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు చెల్లించడం ఆచారంగా వస్తుందని కులపెద్దలు కిన్నెర అచ్చయ్య, భిక్షాలు తెలిపారు. సంచారజీవనం సాగిస్తూ సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా ముందు రోజు గ్రామానికి చేరుకొని, గ్రామంలో ఉన్న అన్నీ దేవాలయాలను దర్శించి పసుపు, కుంకుమలు చెల్లించారు. వీధులను, ఇంటి ముంగిళ్ళను రంగవల్లులు, ముగ్గులతో అలంకరించారు. మహిళలు ప్రతి ఇంటి నుండి బోనం వండుకుని సామూహికంగా బయలుదేరి వచ్చి ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు.



## కర్లపాలెం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రవీంద్ర

**కర్లపాలెం,ఆగష్టు25,ప్రభాతవార్త:** కర్లపాలెం మండల ఎస్ఐ గా ఎస్ రవీంద్ర ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు.గతంలో గుంటూరు జిల్లాలోని అరండల్ పేట లాలాపేట పరిధిలో ఎస్ఐగా విధులు నిర్వహించారు.ఇప్పుడు సాధారణ బదిలీల్లో భాగంగా కర్లపాలెం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్ర బాబు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని వాటికి విగాధం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు.



## విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్‌తో పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త : విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్‌తో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగం ఉందని మాజీ ఛైర్మన్ మానం ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్టణంలో 52వ బ్రాంచ్ ప్రారంభోత్సవం ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అధ్యక్షతన జరిగింది. 2025 నాటికి రూ.8 వేల కోట్లు లక్ష్యంగా డిపాజిట్ల సేకరణ ఉంటుందన్నారు. బ్యాంక్ పాలకవర్గాలు, ఉద్యోగులు కలిసి ముందుకు వెళ్తేనే బ్యాంక్‌లు బలంగా ఉంటాయన్నారు. నరసరావుపేటశాఖలో రూ.100 కోట్ల రుణాలు ఇస్తామన్నారు. మెడికల్ పాలసీ ద్వారా డిపాజిట్‌దారులకు రూ.50 వేలు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్.అబ్దుల్ జిలానీ, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ ఇ.శ్రీనివాస యాదవ్, సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్.రంగరాజు, ఏలూరు గురవయ్య, వాణి సుజాత, జనార్ధన్‌రావు, వెంకటరమణ, శ్రీనివాసరావు, రామకృష్ణారావు, బత్తుల మురళీ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

### బిపి మండల్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

బాపట్ల,ఆగష్టు25,ప్రభాతవార్త: ఓబిసి పితామహుడు బిపి మండల్ ఆశయసాధనకు కృషి చేస్తామని సమాజ్‌వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక మేధ కాలేజ్ ప్రాంగణంలో ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు జయంతిని ఆదివారం సమాజ్‌వాదీ పార్టీ బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత బిపి మండల్ చిత్రపటానికి పూలమాలువేసి నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబిసి రిజర్వేషన్ల ఏర్పాటుకు మండల్ చేసిన కృషి చెప్పలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిబోయిన తాతయ్య,కాంద్రు శరత్ కుమార్,మోర్ల చిన్న వెంకటేశ్వరరావు,అంగల్‌కుదురు నటరాజన్,రవి కుమార్,బసవయ్య, వెంకటరావు,బోయిన సూరిబాబు,కె రాంబాబు పాల్గొన్నారు.



### లక్‌పతి దీదితో మహిళలకు ఉపయోగం

**కొల్లూరు, ఆగస్టు 25 (ప్రభాతవార్త :** లక్‌పతి దీది అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక కొల్లూరు మండల వెలుగు కార్యాలయంలో ఏపీఎం గాలి రాము ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపు సభ్యులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులను సన్మానించి వారికి ప్రశంసా పత్రాలను కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ అందజేశారు. కార్యక్రమంలో కొల్లూరు మండల ఏపీఎం గాలి రాము, యానిమేటర్స్, డ్వాక్రా సంఘం లీడర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' కోసం ఇండస్ట్రీ అంతా సపోర్ట్ చేసింది

## థాంక్స్‌మీట్‌లో తబితా సుకుమార్



**విలక్షణ** నటుడు రామ్ రమేష్ కథానాయకుడిగా నటించిన సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' ఈ చిత్రానికి లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ సతీమణి తబితా సుకుమార్ సమర్పణలో పీబీఆర్ సినిమా, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై రూపొందిన చిత్రానికి బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలుగా వ్యవహరించారు. రావురమేష్, ఇంద్రజ, అంకిత్ కాయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ వంటి వారు నటించిన ఈ చిత్రం సెలబ్రేషన్స్‌ను చేసుకుంది. ఈ క్రమంలో నిర్వహించిన థాంక్స్ మీట్ ఈవెంట్‌లో..

తబితా సుకుమార్ మాట్లాడుతూ, చంద్రబోస్ మా కోసం పాటలు రాశారు. అంతమంచి పాటలు రాసిన ఆయనకు థాంక్స్. షూటింగ్‌లో బిజీగా ఉండి మా సినిమాకు వాయిస్‌ఓవర్ ఇచ్చిన మా ఆయన సుకుమార్‌కి థాంక్స్ నన్ను నమ్మి నాకు సపోర్టుగా నిలిచిన సుకుమార్‌గారికి థాంక్స్. ఈ మూవీ చూసిన తర్వాత ఇలాంటి ప్రాజెక్ట్ జనాల్లోకి వెళ్లాలని అనుకున్నాను. ఇండస్ట్రీ అంతా ఫ్యామిలీలా మాకు సపోర్టుగా నిలబడింది. సినిమా కంటెంట్ రీచ్ అవ్వాలనే ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా నిర్వహించాలనుకున్నాను. మైత్రీ శశి ముందుకు వచ్చి సపోర్టుగా నిలిచారు. హరి, శశి, రవి, అశోక్, శ్రీనివాస్ ఇలా అందరూ నాకు ఎంతో సపోర్టుగా నలిచారు. ఈ సినిమా ఫలితాన్ని చూస్తే ఆనందంగావుందని అన్నారు.

రావు రమేష్ మాట్లాడుతూ, మా సినిమాకు మీడియా నుంచి సపోర్టు లభించింది. మంచి రివ్యూలు వచ్చాయి. జనాలు థియేటర్లకు వస్తున్నారు. ఎంతో సంతోషంగా ఉంది. ఇంద్రజ నటన చూసి షాక్ అయ్యిను ఇంద్రజ డ్యాన్స్, ఆ ఎనర్జీకి దండం పెట్టాలి. అంకిత్ కొయ్యా మంచి నటుడు. పాత్రకు కరెక్ట్ సరిపోయాడు. రమ్యపసుపులేటి అద్భుతంగా నటించారు. అన్నపూర్ణ చాలా సీనియర్ నటి ఆమెతో నటించడం ఆనందంగా వుంది. హర్షవర్ధన్, ప్రవీణ్, శివన్నారాయణ ఇలా అందరూ అద్భుతంగా నటించారు. బ్యూటీఫుల్ సినిమా తీయడం గొప్ప విషయం ఈ సినిమాని ముందుకు నడిపించిన మోహన్, తబితకు థాంక్స్. మా చిత్రాన్ని దరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు.

డైరెక్టర్ లక్షణ్ కార్య మాట్లాడుతూ, మా చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. టెకెట్లు సేల్ అవుతున్నాయి. షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఇంత మంచి విజయాన్ని అందించిన ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ, మేం ఈ సినిమా కోసం కొత్తగా ట్రై చేశాం. అవన్నీ వర్కట్ అయ్యాయి. థియేటర్లో ఆడియెన్స్‌ను చూసి మా కష్టాన్ని మర్చిపోయాం. వాళ్ల నవ్వుల్నిచూసి చాలా ఎంజాయ్ చేశాం. టీం అంతా కష్టపడి ఈచిత్రాన్ని చేశాం. మా సినిమాను ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు.

రమ్య పసుపులేటి మాట్లాడుతూ, మా చిత్రాన్ని ఆడియెన్స్ నుంచి మీడియా నుంచి మంచి సపోర్టు లభిస్తోంది. ఈ మూవీకి, నా పాత్రకి వస్తున్న రెస్పాన్స్ చూసి ఎంతో ఆనందం వేసింది. నాకు ఇంతమంచి పాత్ర ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా చిత్రాన్ని ఇంత పెదనద సక్సెస్ చేసిన వారందరికీ థాంక్స్ అన్నారు.

అంకిత్ కొయ్యా మాట్లాడుతూ, మా సినిమాకు ఇంత సపోర్టు ఇస్తున్న మీడియాకు థాంక్స్. నేను బాగా నటించానని ప్రశంసిస్తున్నారు. కానీ రావు రమేష్ ఇచ్చిన సపోర్టు వల్లే నటించాను. వారితో పనిచేయడం ఆనందంగావుంది. సినమాకి పనిచేసనిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్ అన్నారు.

లైన్ ప్రొడ్యూసర్ శ్రీహరి మాట్లాడుతూ, ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తోంది. మా సినిమాకు సపోర్టు ఇచ్చిన మీడియాకు థాంక్స్. మా సినిమాకు ఆదరణ దక్కడం ఆనందంగా వుందన్నారు.

ఇంద్రజ మాట్లాడుతూ, నాకు మంచి పాత్రను ఇచ్చిన లక్ష్మణ్‌కి ఎప్పటికీ రుణపడి ఉంటాను. రావు రమేష్‌తో నటించడం ఎంతో కంఫర్ట్ అందరినీ ప్రోత్సహిస్తారు. అంకిత్ ఇలాంటి మంచి పాత్రలు ఇంకా రావలి. మరింత సక్సెస్ సొంతం చేసుకోవాలి. తబిత వల్లే మా చిత్రం ఈస్థాయికి వచ్చింది. మాచిత్రాన్ని ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు.

# 'సోలో బాయ్' టైటిల్ సాంగ్ లాంచ్

**సోలో బాయ్** టైటిల్ సాంగ్ లాంచ్ ఈ వెంట్ నేడు ఘనంగా జరిగింది. బిగ్‌బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్‌కృష్ణ హీరోగా సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సెవెన్ హిల్స్ సతీష్ కుమరాన నిర్మాతగా పి. నవీన్‌కుమార్ దర్శకత్వంలోవస్తున్న సినిమా సోలో భాయ్. జుడా షాండి, మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాకి ఆట సందీప్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా ఈసినిమాకి సంబం ధించిన ఫస్ట్‌సింగిల్ సోలో బాయ్ టైటిల్ సాంగ్ నేడు ఘనంగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా అనిత చౌదరి మాట్లాడుతూ, ఈ సినిమాలో గౌతమ్‌కి తల్లి పాత్రలో చేస్తున్నాను. గౌతమ్ చాలా నెమ్మదస్తుడు. అందరి గురించి ఆలోచిస్తాడు. సెవెల్ హిల్స్ సతీష్ ఈ సినిమా ఎంతో ఫ్యాషన్‌తో నిర్మించారు. ప్రేక్షకుల సినిమా ఆదరించి మంచి సక్సెస్ చేయాలని మన్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

కొరియోగ్రాఫర్ ఆట సందీప్ మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన సెవెన్ హిల్స్ సతీష్‌కి కృతజ్ఞతలు బిగ్‌బాస్‌లో ఉన్నప్పుడు గౌతం సోలో భాయ్ టైటిల్ సాంగ్ నువ్వే చేయాలి అని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు.



అనితా చౌదరి చేయడం సినిమాకు ప్లస్ అయింది. సెవెన్ హిల్స్ సతీష్ ఎంతోఫాన్ ఉన్న ప్రొడ్యూర్, గౌతం ఇరగదీశాడు కచ్చితంగా పెద్ద హీరో అవుతాడు అన్నాడు.

నవీన్ కుమార్‌మాట్లాడుతూ, నాకీ అవకాశం మిచ్చిన సెవెన్‌హిల్స్‌కి రుణపడి ఉంటాను. మా హీరో గౌతం కృష్ణ చాలా బాగా నటించాడు. నన్ను సపోర్టు చేసిన టీం అందరికీ కృతజ్ఞతలు. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నాడు.

ప్రొడ్యూసర్ సెవెన్ హిల్స్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ, నన్ను సపోర్టు చేస్తున్న మీడియాకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమాకు కోసం మాకు సపోర్టు చేసిన ప్రతి ఆర్టిస్ట్‌కి టెక్నిషిన్‌కి కృతజ్ఞతలు అని అన్నారు. గౌతం ఫ్యూచర్లో కచ్చితంగా పెద్ద హీరో అవుతాడు అన్నారు. హీరోయిన్ శ్వేత అవస్తి మాట్లాడుతూ, నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ సతీష్‌కి, నవీన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమా ఖచ్చితంగా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, హుక్‌స్టెప్ ఛాలెంజ్ చేసిన మిమ్మలి, టీం ని ట్యాగ్ చేసి పోస్టు చేసినవాళ్ల నంచి బెస్ట్ సెలెక్ట్ చేసే మీడియా ముందే బహుమతి అని చెప్పారు. టైటిల్ సాంగ్ కాసర్ల శ్యామ్ రాశారు. రాహుల్ సిప్లి గంజ్ పాట అద్భుతంగా పాడాడు. ఇద్దరికీ నా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానన్నారు.



## గ్రాండ్‌గా 'సరిపోదా శనివారం' ప్రీ రిలీజ్ ఈవెంట్

**నేచురల్ స్టార్ నాని** డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైడెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ విడుదల కానుంది. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్సెప్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. అందులో భాగంగా 'సరిపోదా శనివారం' ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సరిమప ప్రమోనల్ సాంగ్ కూడా విడుదలైంది.

ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, ఈ రోజు వచ్చిన దర్శకులకు నాతో కనెక్షన్ వుంది. త్వరలో తెలుస్తుంది మీకు సినిమా గురించి చాలా చెప్పేశాను. టీజర్, ట్రైలర్ ఏదీ రిలీజ్ చేసినా అందరూ ఓన్ చేసుకుని ఆదరించారు. ట్రైలర్‌లో చిన్నగా అరిశాను ఈ నెల 29 అందరూ అంతరేంజ్‌లో సక్సెస్ ఇవ్వాలి. వివేక్ శివతాండవం ఈ సినిమాలో చూపించారు. ఈ సినిమాలో సక్సెస్‌లో అందరి భాగం వుంది. ఎగ్జిబిటర్లు, పంపిణీ దారులకు చెప్పాలంటే, కలిసివస్తేకాలం వస్త నడిచి వచ్చే సినిమా వస్తుందంటారు. అలాంటి సినిమా సరిపోదా శనివారం అని అన్నారు.

చిత్ర దర్శకుడు వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, మా కుటుంబం అంతా ఈ వేడుకకు వచ్చి ఆశిస్సులు అందించారు. శ్రీకాంత్, ప్రశాంత్, శైర్యవ్ తదితరులు వచ్చినందుకు థాంక్స్. ఈ సినిమా 29న విడుదల కావడానికి దర్శకుల టీమ్ కూడా ఒక కారణం, నాని నాకు ఛాన్స్ ఇచ్చారు అందుకు థాంక్స్ చెబితే సరిపోదు నాపై ఉన్న నమ్మకానికి సరిపోదా శనివారం ఇచ్చానని అన్నారు.


చిత్ర నిర్మాత డివి దానయ్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం బ్లాక్ బస్టర్ అవుతుంది. నాని కథల ఎంపికలో బెస్ట్ .కథ నచ్చితే కొత్తదర్శకుడికి అవకాశం ఇస్తారు. నానితో చేస్తే టెన్షన్ ఉండదు. ఆయనే చూసుకుంటారు. చాలా హార్డ్‌వర్కర్. వివేక్ సినిమా అంటే సుందరానికి లాంటిదనుకున్నా కానీ మంచి సినిమా తీశారు. పెద్ద దర్శకుడి కోవాలోచేరతాడు. ఈ సినిమా విడుదలయ్యాక సక్సెస్ మీట్లో కలుద్దామన్నారు. హనుమాన్ ఫేమ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, నాని ఆ అనే సినిమా ద్వారా పరిచయం చేశారు. దానయ్యకి కంగ్రాట్స్. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత ఈ సినిమాకి పేరు రావాలి. దాన్య, కళ్యాణ్‌కు కంగ్రాట్స్ చెబుతున్నానన్నారు.

ఎస్.జె. సూర్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం చాలా మంచి మూవీ. వికేవ్ ఆత్రేయ రచన భిన్నమైంది. ఒకరకమైన యాక్షన్ సినిమాను విభిన్నంగా వివేక్ మలిచారు. అన్ని యాక్షన్ సినిమాలు మాణిక్ బాషా కాన్సెప్ట్‌లోనే వుంటాయి. అలాంటి తరహా సినిమాలకు కొత్త తరహా యాక్షన్ వివేక్ తీసుకువచ్చారు. విషయం ఏమంటే.. సినిమాలో నాని తల్లి కొడుకును ఏంగ్రీ వుండకూడదు అని ప్రామిస్ తీసుకుంటుంది. అందుకే శనివారం అని ఫిక్స్ చేశారు. మిగిలిన రోజుల్లో మానిక్‌గా వుండే నాని శనివారం బాషా మారతాడు. ఇటువంటి కాన్సెప్ట్ మరీమరీ చూసే విధంగా వుంటుందన్నారు.

నటి ప్రియాంక అరుల్‌మోహన్ మాట్లాడుతూ, నాకు ఇది స్పెషల్ ఫిలిం. దానయ్య నాకుఏ ఓజి సినిమాలో అవకాశం కల్పించారు. నా కెరీర్‌లో ఈ రెండు చాలా ఇంపార్టెంట్ అందుకు కళాణ్, దానయ్యలకు థాంక్స్ ఈ అవకాశం ఇచ్చినందుకు దన్యవాదాలు తెలియజేసకుంటున్నానని అన్నారు.

సంగీత దర్శకుడు జేమ్స్ మాట్లాడుతూ, తెలుగులో నాకిది నాల్గవ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ లోభాగంగా ఆర్‌ఆర్ కూడా రెడీఅవుతోంది. సక్సెస్‌పై నమ్మకం వచ్చేంది. ఇటీవలే క్లయిమాక్స్ చూశా. అద్భుతంగా వచ్చిందని అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ, దేశ ముదురు, జులాయి, గంగతో రాంబాబు వంటి ఎన్నో సినిమాలు తీసిన దానయ్యతో ఆర్‌ఆర్‌ఆర్‌వంటి సినిమాలు తీసి హాలీవుడ్‌లో మన ఖ్యాతికి చాటారంటే రాజమౌళి కారణం. రాఘవేంద్ర దగ్గర అసిస్టెంట్‌గా పని చేసిన నాని తనలోని నటుడిని వెలికితీసి సక్సెస్ సాధించారు. దానయ్యకి ఈ సినిమాద్వారా సిరిసంపదులరావాలని కోరుకుంటూన్నానని అన్నారు. నటి ఆభిరామి మాట్లాడుతూ ఇందులో నాకు మంచి రోల్ ఇచ్చారు లక్కీగా ఫీలవుతున్నా. దర్శకుడు వివేక్ టేకింగ్ చేస్తే నాని అద్భుతమైన నటన కనపరిచారు అన్నారు.

# 30న రానున్న 'నేను - కీర్తన'



**చిమటా ప్రొడక్షన్స్** పతాకంపై చిమటా రమేష్‌బాబును దర్శకుడిగా పరిచయం చేస్తూ.. చిమటా రమేష్‌బాబు, రిషిత, మేఘన, హీరోయిన్లుగా చిమటా జ్యోతిర్మయి సమర్పణలో చిమటా లక్ష్మి కుమారి నిర్మించిన 'నేను -కీర్తన' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆచిత్ర దర్శకడు కమ్ కథానాయకుడు రమేష్‌బాబు, చిత్ర కథానాయకి రిసి మీడియాతో ముచ్చటించారు. చిత్ర కథానాయకుడు రమేష్ బాబు మాట్లాడుతూ, 'నేను - కీర్తన' కథను ఆరు నెలల పాటు శ్రమించి సిద్ధం చేశారు. దర్శకుడిగా, హీరోగా పూర్తిగా న్యాయం చేయగలనిపించింది. నా నిర్ణయాన్ని అమెరికాలో ఉన్న మాసోదరి సమర్థించి, అన్ని విధాల సహాయ సహకారాలు అందించింది. దర్శకుడుడిగా, హీరోగా మంచి పేరు తెస్తుందని నమ్మకం ఉంది. ఈ నెల 30 'నేను - కీర్తన' ఘన విజం సాధిస్తుందనడంలో సందేహాలకు తావులేదు. హీరోయిన్ రిషితకు ఉజ్వల భవిష్యత్ ఉంది. అలాగే సెకండ్ హీరోయిన్ మేఘన, స్పెషల్‌సాంగ్ చేసిన రేణు ప్రియలకు కూడా ఈ చిత్రం మంచి పేరు తెస్తుంది. రెండున్నర గంటలపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్ చేసే మల్టీ జోనర్ ఫిల్మ్ ఇది. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

చిత్ర కథానాయకి రిషితా మాట్లాడుతూ, 'నేను - కీర్తన'లో హీరోయిన్‌గా ఎంపికై ఈ సినిమా బాగా వస్తుందని విషయం పొక్కి, మరో ఐదు సినిమాలు వెతుక్కుంటూ వ్చాయి. హీరో కమ్ డైరెక్టర్‌కి ఎప్పటి రుణపడి ఉంటాను. హీరోయిన్లుగా తెలుగమ్మాయిలకు మన ఇండస్ట్రీలో చోటు లేదనే వానను నేను తీవ్రంగా వ్యతిరేకిస్తాను ప్రతిభ ఉండి పట్టుదలతో ప్రయత్నిస్తే తెలుగమ్మాయిలు కూడా హీరోయిన్లుగా రాణించ వచ్చు. ప్రతిభను ప్రోత్సహించడం తెలుగువారు ముందుంటారు. 'నేను - కీర్తన' చిత్ర హీరోయిన్‌గా నా కెరీర్‌కి శుభారంభం ఇస్తుందని నమ్మకం నాకుంది అన్నారు.

## 'బంపర్' చిత్రం ట్రైలర్ లాంచ్



**తమిళంలో** 2023న విడుదలై విజయవంతమై బంపర్ సినిమా తెలుగులో రాబో తోంది. బంపర్‌అనే టైటిల్ కేరళ లాటరీ నేపథ్యంలో రూపొందింది. బంపర్ చిత్రంలో వెట్రి, శివాని నారాయణ్ ప్రధాన పాత్రలు పోషించగా, హరీష్ పేరడి, జి.పి. ముత్తు, తంగదురై, కవితా భారతీ సహాయక పాత్రలు పోషించారు. ఎమ్.సెల్వ టకుమార్ రచన, దర్శకత్వం వహించిన ఈచిత్రం థ్రిల్లర్‌తో కూడిన ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రంగా పేరు తెచ్చుకుంది. ఈ చిత్రం తెలుగు ట్రైలర్ ఆవిష్కరణ, టీజర్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించింది. ఈచిత్ర ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. స్నేహితులతో కలసి అయ్యప్పమాల వేసుకుని కేరళ వెళ్లిన యువకుడికి అక్కడన కొన్న లాటరీ టెక్కెట్టు మనీ వస్తుంది. దాన్ని చేజిక్కించుకు నేందుకు అతను పడ్డ కష్టాలు, స్నేహితుతో ఇబ్బందులు అనేవి ఎంటర్‌టైన్‌మెంట్‌లో ఓ థ్రిల్లర్ అంశాన్ని జోడించి ఈ చిత్ర ట్రైలర్ ఆద్యంతం ఆసక్తి రేపుతూ ప్రేక్షకులను ఆకర్షించింది. ఈచిత్రాన్ని సెప్టెంబర్ నెలలో తెలుగులో విడుదల చేయనున్నామని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమా తమిళంలో మంచి విజయాన్నిసాధించిందనీ, తెలుగులోకూడా ఆదరణ పొందుతుందనే విశ్వాసాన్ని నటీనటులువ్యక్తం చేశారు.




## తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా

# అమ్మిరాజు కానుమల్లి

**తెలుగు** ఫిలిమ్‌లోని 24 క్రాఫ్టుకు చెందిన ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా అమ్మిరాజు కానుమల్లి విజయం సాధించారు. ఇక్కడ జరిగిన ఎన్నికల్లోన అమ్మిరాజు 35 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇంతకు ముందు ఈ పోస్ట్‌లో దొరై ఉండేవారు. ఇటీవల జరిగిన మేనేజర్స్ ఎన్నికల్లో దొరై ఓడిపోయారు. నిబంధనల ప్రకారం ఆయన ఫెడరేషన్ పోస్టుకు అనర్హుడు కావడంత ఈ పోస్టుకు ఎన్నిక అనివార్యం అయింది. కాగా, పెడరేషన్ కార్యదర్శిగా వెల్లంకి శ్రీనివాస్, వెంకట్‌కృష్ణ కూడా పోటీ చేయగా అమ్మిరాజు 35 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. దీనితో, ఫెడరేషన్ ప్రెసిడెంట్‌గా అనిల్ వల్లభనేని, కార్యదర్శిగా అమ్మిరాజు, కోశాధికారిగా సురేష్ ఉన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అనిల్ మాట్లాడుతూ, 24 శాఖలకు చెందిన ఫేడరేషన్‌లో కార్యదర్శి ఎన్నిక అనివార్యం అయింది. అమ్మిరాజు కార్యదర్శిగా ఎన్నిక కావడం ఆనందంగా వుంది. ఇండస్ట్రీకి 24 కాఫ్ట్ కీలకం. కార్మికులకు న్యాయం జరిగేలా కృషిన చేస్తామని అన్నారు. తనను కార్యదర్శిగా ఎన్నుకున్న సభ్యులకు అమ్మిరాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల పక్షాన సమస్యలకు అండగా ఉంటానని తెలిపారు.



# 'రాజా మార్కండేయ' టైటిల్ లోగో విడుదల

**యువ ప్రతిభాశాలి** 'బన్నీఅశ్వంత్'ను దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీ జగన్నాథ రేణుక క్రియేషన్స్ పతాకంపై శ్రీధర్ సామా వెంకట్ గౌడ్ పంజాల సంయుక్తంగా ప్రొడక్షన్ నంబర్1గా నిర్మిస్తున్న చిత్రం టైటిల్ ప్రకటన, విడుదల కార్యక్రమం హైదారాబాద్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రివ్యూ థియేటర్‌లో అత్యంత కోలాహలంగా జరిగింది. 'రాజా మార్కండేయ' అనే వపర్‌ఫుల్ టైటిల్‌తో వస్తునన ఈ చిత్రానికి 'వేట మొదలైంది' అన్నది ట్యాగ్‌లైన్. తేజస్ వీరమాచినేని-అక్షయ రోమి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీనివాస్ గౌరిశెట్టి, బన్నీ అశ్వంత్ సహ నిర్మాతలు. ప్రముఖ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా, నిర్మాతలు ప్రతాని రామకృష్ణ గౌడ్, తుమ్మల పల్లి రామసత్యనారాయణ, వైశ్య ప్రముఖులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గంగవరం పద్మగౌడ్ నవీన్ మాచర్ల విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. కంటెంట్ బాగుంటే.. చిన్న చిత్రాలు కూడా కోట్లు కొల్లగొడుతున్నాయని, 'రాజా మార్కండేయ' ఆ చిత్రాల కోవలో చేరాలని సుమన్ ఆకాంక్షించారు. సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయిందని పేర్కొన్న దర్శక నిర్మాతలు ఈ చిత్ర రూపకల్పనలో సహాయసహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు. ఎన్నో ప్రయాసల కోర్చి తెరకెక్కిస్తున్న 'రాజా మార్కండేయ' సంచలన విజయం సాధించి నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మంచి పేరు తీసుకురావాలి అతిథులు అభిలషించారు.





26-8Pg5.qxd:26-8Pg5.qxd 01/01/01 7:09 AM Page 1



# 100 ఫైటర్ జెట్లతో వేల రాకెట్ లాంచర్ల ధ్వంసం

## ఇజ్రాయెల్ ప్రకటన.. ప్రతిదాడి తప్పదని నెతన్యాహు హెచ్చరిక


**జెరుసలేం, ఆగస్టు 25:** 'అక్టోబరు 7' ఘటనకు మించి అతిభారీ స్థాయికి సిద్ధమైన హెజ్‌బొల్లా కుట్రను భగ్నం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. తమ సైన్యానికి చెందిన దాదాపు 100 ఫైటర్ జెట్ విమానాలు లెబనాన్‌లోకి చొచ్చుకువెళ్లి వేల రాకెట్ లాంచర్లను ధ్వంసం చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనిపై ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ తమపై దాడిచేసే వారిపై ప్రతిదాడి తప్పదని హెచ్చరించారు. ఆదివారం ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. 'దేశాన్ని రక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటాం. ఉత్తర ప్రాంతంలో ప్రజలను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు ఈ చర్యలు తీసుకొంటున్నాం. మాపై ఎవరు దాడి చేస్తారో.. వారిపై మేం దాడి చేస్తామని సాధారణ నియమాన్ని నిజం చేస్తున్నాం' అని పేర్కొన్నారు. ఇక దేశంలో 48 గంటల ఎమర్జెన్సీని ప్రకటించినట్లు రక్షణమంత్రి గాలంట్ ప్రకటించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ మీడియా వెల్లడించింది. హెజ్‌బొల్లా ఏకంగా 6,000 రాకెట్లతో దాడికి సిద్ధమైనట్లు ఐడిఎఫ్ వర్గాలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే అక్టోబరు 7న హమాస్ చేసిన 5,000 రాకెట్ల దాడి కంటే ఇది పెద్దది కావచ్చు.

ఓ వైపు హెజ్‌బొల్లాతో దాడులు మొదలైనా.. నిఘా సంస్థలైన మొస్సాద్, షిన్‌బెట్ చీఫ్‌లు కైరోలో బందీల విడుదల చర్చలకు వెళ్లారు. అమెరికా ఒత్తిడి కారణంగానే ఈ యాత్ర జరిగినట్లు తెలుస్తోంది. ఇక ఇజ్రాయెల్ రక్షణకు తాము కట్టుబడి ఉన్నట్లు అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ హామీ ఇచ్చారు. ఆయన ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాలంట్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ ఈ మేరకు స్పందించారు. వీరిద్దరూ హెజ్‌బొల్లా రాకెట్ దాడులపై చర్చించుకొన్నారు. ఇక అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నట్లు ఆ దేశ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధి సియాన్ సావెట్ వెల్లడించారు. టెల్ అవీవ్ ఆత్మరక్షణ హక్కును కాపాడుకొనేందుకు మేం సహకరిస్తామని పేర్కొన్నారు.

**లక్షకుపైగా రాకెట్లు..** ఇప్పటికే హెజ్‌బొల్లా 11 ఇజ్రాయెల్ స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 320 కత్యూషా రాకెట్లను ప్రయోగించింది. తమ నేత ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారంగా దీనిని తొలివిడత దాడిగా అభివర్ణించింది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సంస్థకు ఇరాన్ నుంచి సైనిక శిక్షణ, ఆయుధ సరఫరా పుష్కలంగా ఉన్నాయి. దీనికితోడు సిరియా పాలకుల నుంచి సాయం అందుతోంది. లెబనాన్ పార్లమెంట్‌కు 2022లో జరిగిన ఎన్నికల్లో 13 సీట్లు గెలవడం గమనార్హం. సిరియాలో జరుగుతున్న అంతర్యుద్ధంలో అధ్యక్షుడు బషర్ తరఫున పోరాడటం వీరికి కలిసివచ్చింది. యుద్ధనైపుణ్యాలు, ఆయుధ ఉపయోగానికి సంబంధించి ఇరాన్ శిక్షణ ఇచ్చింది. దీనిని ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హెజ్‌బొల్లా ఆయుధగారంలో లక్షకు పైగా రాకెట్లు ఉన్నట్లు అంచనా. వీటితోపాటు స్వల్పదూర క్షిపణులు కూడా ఉన్నాయి. సైనిక శిక్షణ పొందిన లక్షమందికిపైగా వలంటీర్లు ఉన్నారు. హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ పూర్తిస్థాయిలో దాడులు చేస్తేనే పశ్చిమాసియాలో అగ్నిగుండంగా మారే ప్రమాదముంది. తమకు పెద్ద ఇబ్బంది హెజ్‌బొల్లాతో ఉంటుందని ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. గతంలో లెబనాన్‌పై ఐడిఎఫ్ దాడులను నిలువరించేందుకు హెజ్‌బొల్లా గెరిల్లా పోరాటం చేసింది.

# ప్రకంపనలు రేపుతున్న హేమకమిటీ నివేదిక

## మలయాళ చిత్రపరిశ్రమలో ఇద్దరు ప్రముఖుల రాజీనామా

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మళయాళ చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్‌కౌచ్ మరింత తీవ్రంగా ఉన్నదన్న ఆరోపణలపై విచారణ చేసిన హేమకమిటి ఇచ్చిన నివేదికపై చిత్రపరిశ్రమలో ప్రకంపనలు రేగుతున్నాయి. 290 పేజీల నివేదికలో రిటైర్డ్ జస్టిస్ కె హేమ మొత్తం వివరాలను పొందుపరిచారు. చిత్రపరిశ్రమలో నటీనటులపై ఒక వ్యూహాత్మకంగా వేధింపులు ఉంటాయని, అసభ్యకరంగాను, నేరపూరిత ప్రమేయం ఒత్తిళ్లు, లొంగదీసుకోవడం వంటి సంఘటనలు ఎక్కువని స్పష్టం చేసారు. ఈ నివేదిక వివరాలు బహిర్గతం కావడంతో చిత్రపరిశ్రమపై ప్రజల్లో ఏహ్యాభావం పెరిగిపోయింది. అనేక వర్గాలనుంచి విమర్శలు వెల్లువలా వస్తున్నాయి. దీనితో ఇద్దరుప్రముఖ నాయకులు తమ రాజీనామాలు సమర్పించారు. దర్శకుడు రంజిత్ బాలకృష్ణన్; నటుడు సిద్ధికీలు తమకు ప్రభుత్వ పరంగా లభించిన పదవులకు రాజీనామాచేసారు. రంజిత్ ప్రముఖ నిర్మాత కేరళ చలనచిత్ర అకాడమీకి ఛైర్మన్‌గా ఉన్నారు. తనపట్ల ఒక బెంగాలి నటి చేసిన అనుచిత వ్యాఖ్యలకు కినుక వహించి ఆయన రాజీనామా చేసారు. కొన్నేళ్లక్రితం ఒక చిత్రం షూటింగ్‌లో రంజిత్ తనపట్ల అసభ్యంగాప్రవర్థించాడని ఆరోపించింది. అయితే రంజీత్ ఈ వ్యాఖ్యలు ఖండించి అసలు బాధితుడిని తానేనని అన్నారు. అకాడమీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఒకవర్గం పనికట్టుకుని తనపై విషప్రచారం చేస్తోందన్నారు. తనపై వస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని అన్నారు. అందువల్ల న్యాయపరంగానే వాస్తవాలు వెలికితీయాలని నిర్ణయించుకున్నానని అందువల్లనే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మీడియా నుంచి కూడా తనను ఏకపక్షంగా టార్గెట్‌చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అందువల్లనే ఆపదవినుంచి దిగిపోతున్నట్లు తెలిపారు. అలాగే నటుడు సిద్ధికీ అసోసియేషన్ ఆఫ్ మళయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ)కు ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఒక నటి తనను సిద్ధికి లైంగికంగా వేధించాడని ఆరోపించింది. తాను 21 ఏళ్ల వయసులో ఉన్నపుడు ఒక చలనచిత్రంపై చర్చల సమయంలో సిద్ధికి తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. అలాగే అమ్మ లోఉన్న ఉపాధ్యక్షుడు జయన్ చేర్తాలా, నటులు అనూప్ చంద్రన్‌లు సిద్ధికి నిర్ణం సమర్థించారు. నైతికంగా సరైన నిర్ణయంప్రకటించా రన్నారు. 2017లో ప్రయాణంలో ఉన్న సమయంలో ఒక గుంపు తనను వేధించి లైంగికంగా హింసించారని ఆనటి ఆరోపించింది. అప్పట్లో ఈకేసు సంచలనం కలిగించింది. ఆనాటి ప్రముఖ నటుడు దిలీప్ అరెస్టు కాబడి మూడునెలలు రిమాండ్ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు. హేమకమిటీ ఇచ్చిన నివేదికలో అనేక లైంగిక హింస సంఘటనలున్నాయని, లైంగికదోపిడీ,లింగవివక్ష, అసభ్యతా వారణాలను మళయాళం సినిమాలో మహిళలు ఎదుర్కొన్నారని కమిటీ సూచించింది. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఉన్న పలుకు బడితో పరిశ్రమలో ఒక చిన్న గ్రూపు అత్యంత పలుకుబడి పరపతి కలిగినవారే ఎదుగుతున్నారని, నిర్మాతలు, డైరెక్టర్లు, యాక్టర్లు వారేనని కమిటీ నివేదించింది. ఎవరు వారి డిమాండ్లను వ్యతిరేకించినా వారికి ఇక మనుగడ ఉండదని కమిటీలో స్పష్టంగా పొందుపరిచారు. ఈ కమిటీ నివేదికపై రాజకీయ పార్టీలనుంచి తీవ్ర స్పందన వచ్చింది. యుడిఎఫ్ ఈ కమిటి నివేదికను అనుసరించి మహిళా ఐపిఎస్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్‌చేసింది. కేరళ కాంగ్రెస్‌కమిటీ, బిజెపిలు కూడా ఈ నివేదికలో ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేరళ రాష్ట్ర మహిళా కమిషన్‌కూడా విచారణకు ఆదేశించింది. చలన చిత్రాల షూటింగ్‌సెట్‌లలో గ్రీవెన్స్ సెల్ ఉండాలని ఆదేశించింది. మళయాళ చిత్రపరిశ్రమలోని పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ కలిసి ది వుమన్ ఇన్ సినిమా కలెక్టివ్ అనే సంస్థను స్థాపించారు. హేమ కమిటి నివేదికను వారంతా స్వాగతించారు. ఇదిలాఉంటే రంజిత్ రాజీనామాను పలువురు మంత్రు లుకూడా స్వాగతించారు. సాంస్కృతిక వ్యవహా రాల మంత్రి సాజిచెరియన్ సైతం రంజిత్‌కు మద్దతుగా నిలిచారు.

# జార్ఖండ్‌లో ఒకేసారి 12,051మందిపై ఎఫ్ఐఆర్..



**రాంచి, ఆగస్టు 25:** జార్ఖండ్‌లో ఒకేసారి ఏకంగా 12,051 మందిపై ఎఫ్ఐఆర్‌లునమోదుచేసారు. రాంచీలో ముందురోజు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పోలీస్ సిబ్బందితోపాటు పార్టీ కార్యకర్తలు ఘర్షణలకు దిగారనే ఆరోపణలపై ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఎఫ్ఐఆర్ నమోదయిన 12,051 మందిలో 51 మందికి ఘర్షణల్లో ప్రమేయం ఉందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కేసులు నమోదయిన నిరసనకారుల్లో పార్టీ జార్ఖండ్ అధ్యక్షుడు బాబులాల్‌మరాండి, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు అమర్‌కుమార్ బౌరీ, కేంద్ర మంత్రి సంజయ్‌సేథ్, కేంద్ర మాజీ మంత్రి అర్జున్‌ముండాతోపాటు పలువురు బిజెపి ప్రముఖ నాయకులు కూడా ఉన్నారు. ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన వివరాలను రాంచీ సీనియర్ పోలీస్ సూపరిటెండెంట్ చందన్‌కుమార్ సిన్హా వెల్లడించారు. మేజిస్ట్రేట్ వాంగ్మూలం ఆధారంగా రాంచీలోని లాల్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌న మోదయిందని, నమోదయిన వ్యక్తులపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని సిన్హా తెలిపారు. పోలీసులతో ఘర్షణల్లో ప్రమేయం ఉందని భావిస్తున్న 51 మంది వ్యక్తులతోసహా 12వేల మందిపై ఎఫ్ఐఆర్ నమోదయిందని లాల్‌పూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి రూపేష్‌కుమార్ సింగ్ తెలిపారు. ఇదిలా ఉండగా తమ పార్టీకి చెందిన ప్రముఖ నేతలు మొదలుకొని కార్యకర్తలపై ఇంత పెద్ద సంఖ్యలో పోలీసులు కేసులు నమోదుచేయడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి నిరసన చేపట్టింది. జార్ఖండ్‌లో భారతీయ జనతా యువమోర్చా ర్యాలీ నిర్వహించింది. హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలం అయిందని రాంచీలో జరిగిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. దీనితో పోలీసుల తీరుకు నిరసనగా బిజెవైఎం కార్యకర్తలు నిరసనకు పిలుపునిచ్చారు. అన్ని జిల్లాప్రధాన కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లవద్ద నిరసనలు చేపట్టారు. నిరసన ర్యాలీలో హేమంత్‌సోరెన్‌ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలం అయిందంటూ నినాదాలు చేసారు. కాగా ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు ఏర్పాటుచేసిన బారికేడ్లను పోలీసులు బద్దలు కొట్టారు. ఈ క్రమంలో బిజెపి యువమోర్చా కార్యకర్తలు పోలీసులమధ్య ఘర్షణ జరిగింది. బిజెవైఎం కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్, వాటర్ క్యాన్లను రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించారు. ఈ ఘర్షణలో పలువురు ఆందోళనకారులు, పోలీసులు గాయపడ్డారు. ఘర్షణ అనంతరం జిల్లాయంత్రాంగం భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 సెక్షన్‌లోని 163ను అమలుచేసింది.

ఈ సెక్షన్ గతంలోని సిఆర్‌పిసిలోని సెక్షన్ 144స్థానంలో వచ్చిందే. ఉద్రిక్తపరిస్థితులు మరింత ముదిరిపోకుండా ఉం దేందుకు పోలీసు అధికారులు ఈ నిర్ణయం అమలు చేసారు.

### ఆర్‌జికార్‌లో హత్యాచార ఘటన నేపథ్యంలో

# డాక్టర్ సందీప్ ఘోష్ ఇంటిపై సిబిఐ దాడులు



**కోల్‌కతా, ఆగస్టు 25:** కోల్‌కతాలోని ఆర్జికర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ ఘోష్ ఆస్తులపై ఆదివారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) దాడులు మొదలుపెట్టాయి. మొత్తం 15 చోట్ల ఏకకాలంలో సిబిఐ బృందాలు తనిఖీలు మొదలు పెట్టాయి. ఆర్జీ కర్ మెడికల్ మెడికల్ కళాశాలలో జరిగిన ఆర్థిక అవకతవకల ఆరో పణపై ఈ చర్యలు చేపట్టారు. ఇప్పటికే అవకత వకలకు పాల్పడినట్లు సిబిఐ ఘోష్‌పై కేసులు నమోదు చేసింది. ఈ నెల 9వ తేదీ ఆర్జీకర్ ఆస్పత్రిలో ట్రెయినీ పిజి డాక్టర్ హత్యాచారానికి గురికావడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దర్యాప్తు ఉందనే విమర్శలు రావడంతో హైకోర్టు కేసును సిబిఐకి బదలీ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్జీ కర్ ఆస్పత్రిలో గతంలో పనిచేసిన డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్‌అలీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ పై తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. ఈ కేసును కూడా న్యాయస్థానం సిబిఐకి బదలీ చేసింది. మూడు వారాల్లోగా దర్యాప్తు స్టేటస్ రిపోర్టును సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

# మిస్ ఇండియా జాబితాలో ఒక్కరైనా దళితులులేరు..

### సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో రాహుల్ గాంధీ

### రాహుల్ తన పిల్లచేష్టలు పోనిచ్చుకోలేదు:కేంద్రమంత్రి రిజిజు




**న్యూఢిల్లీ,ఆగస్టు 25:** దేశంలో 90శాతంగా ఉన్న జనాభాకు రిజర్వేషన్ల ఫలాలు అందడంలేదని, అందువల్లనే కులగణన చేపట్టాలనికోరుతున్నట్లు రాహుల్ గాంధీ అన్నారు. అంతేకాకుండా మిస్ ఇండియా జాబితాలోకూడా దళితులు ఒక్కరూ లేరని, ఈ జాబితాను పరిశీలించానని, ఒక్కరూ దళితులు, ఆదివాసీ, ఒబిసి కులానికి చెందిన మహిళలులేరని, క్రికెట్, బాలివుడ్‌గురించి మాట్లాడుతుంటారని, టివిల్లో చూపిస్తారని,ఏ ఒక్కరూ కూడా చర్మకారులు, ప్లంబర్లగురించి మాట్లాడరని మీడియారంగంలోని టాప్ యాంకర్లు కూడా 90శాతం జనాభానుంచి లేరని ఇలా అయితే వికసిత్‌భారత్ లక్ష్యసాధన ఎలా చేస్తారని రాహుల్ ప్రసంగించారు. అందువల్లనే మేం కులగణన చేపట్టాలని కోరుతున్నామని జనాభా దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలన్నదే తమ అభిమతమని రాహుల్ అన్నారు. మీడియా సంస్థలు, కార్పొరేట్లు, బాలివుడ్, మిస్ ఇండియాల్లో ఎం తమంది 90శాతం జనాభానుంచి వచ్చినవారున్నారని ప్రశ్నించిన రాహుల్ దేశ జనాభాలో ఎక్కువ మంది ఉన్న వీరికి సరైన వాటా లభించాలని వాటిని చెక్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అయితే రాహుల్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. రాహుల్ పిల్లచేష్టలు పోనిచ్చుకోలేదని, సాక్షాత్తూ రాష్ట్రపతి గిరిజన తెగకు చెందిన వారని, ప్రధాని మోడీ ఒబిసికేటగిరీ నుంచి వచ్చినవారేనని, అనేక మంది ఎమ్మెల్యేలు ఎస్సీఎస్టీ తెగలకు చెందిన వారున్న అంశం విస్మరించారని, రాహుల్ వ్యాఖ్యలు వినోదానికి పనికొస్తాయని, అయితే రాజకీయ పరిణతి పెంచుకోవాలని కిరెన్ రిజిజు హితబోధ చేసారు. అయితే మీ విభజన రాజకీయాల్లో ఒబిసిలను పావులుగా చేయవద్దని చుర కలు వేసారు. ప్రభుత్వాలు మిస్‌ఇండియా, అథ్లెట్లను ఎంపికచేయవని నటీనటులను చిత్రాల కోసం ప్రభుత్వాలు ఎంపికచేయవని గుర్తు చేసారు.

# టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ అరెస్టు



**పారిస్,ఆగస్టు 25:** టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సిఇఒ పావెల్ దురోవ్‌ను ముందురోజు రాత్రి ఫ్రాన్స్‌లో అధికారులు అరెస్టుచేసారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని బోర్గెట్ విమానాశ్రయంలోనే దురోవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు ఆయనను అరెస్టు చేసినపుడు అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి విమానాశ్రయంలో తన ప్రైవేటు జెట్‌లో దిగాడు. ఒకేసులో కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈ విషయమై టెలిగ్రామ్ ఇంకా స్పందించనప్పటికీ ఆ విషయంపై ఆయనను అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఫ్రెంచ్ పోలీసులు తెలిపారు. ఈ అరెస్టు నేపథ్యంలో రష్యా బ్లాగర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫ్రెంచ్ రాయబార కార్యాలయాల వెలుపల నిరసనలను తెలపనున్నట్లు ప్రకటించారు. టెలిగ్రామ్ యాప్‌కు సంబంధించిన కేసులో దురోవ్‌ను అరెస్టుచేసారు. వాస్తవానికి టెలిగ్రామ్‌లో మోడరేటర్లు లేకపోవడంపై ఫ్రెంచ్‌పోలీసులు తమ దర్యాప్తును కేంద్రీకరించారు. మోడరేటర్లు లేకపోవడంవల్ల మెసేజింగ్ యాప్‌లో నేర కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగే ఛాన్స్ ఉందని పోలీసులు చెపుతున్నారు. దీని కారణంగా యాప్ ద్వారా నేర కార్యకలాపాలు పెరుగుతున్నట్లు ఫ్రెంచ్ ఏజెన్సీ తెలిపింది. ఈక్రమంలోనే మోసం, మాదకద్రవ్యాల అక్రమరవాణా, సైబర్‌నేరాలు, ఉగ్రవాదాన్నిప్రోత్సహించినందుకు దురోవ్‌పై ఈ ఏజెన్సీ అరెస్టు వారంట్ జారీచేసింది. దురోవ్ తన సోషల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్ నేరపూరిత వినియోగాన్ని అరికట్టడంలో విఫలమైందని ఏజెన్సీ పేర్కొంది. అందుకే ఆతడిని అరెస్టుచేసారని చెపుతున్నారు. కొన్ని ప్రభుత్వాలు తనపై ఒత్తిడితెచ్చేందుకు ప్రయత్నించాయని, ఇపుడు 900 మిలియన్లమంది క్రియాశీలక యూజర్లు ఉన్న ఈయాప్ తటస్థ ప్లాట్‌ఫామ్‌గా ఉంటుందని దురోవ్ అంటున్నారు. ఈ కేసులో 20 ఏళ్ల శిక్షపడే అవకాశం ఉందని తెలుస్తోంది. 39 ఏళ్ల దురోవ్ రష్యాలో జనినమంచాడు. ఆయన మెసేజింగ్‌యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు.



# రాజకీయాల్లో యువ ప్రాతినిధ్యంతోనే ప్రజాస్వామ్యానికి బలం

### మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఎలాంటి రాజకీయ నేపథ్యంలేని యువత రాజకీయాల్లోకి వస్తేనే ప్రజాస్వామ్యం మరింత పటిష్టం, శక్తివంతం అవుతుందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు ఇప్పటినుంచే పునాదులు పడుతున్నాయన్నారు. నెలవారీ మన్‌కీబాత్ కార్యక్రమంలోప్రధానిమోడీ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజునే తాను లక్షమంది యువత ఎలాంటి రాజకీయ నేపథ్యంలేనివారి రాజకీయాల్లోకి వస్తే నవీన భారతావని కలలు సాధ్యం అవుతాయని చెప్పానని గుర్తుచేసారు. అన్నిరంగాలనుంచి లెక్కలేనంతమంది స్వాతంత్రోద్యమంలో పాల్గొంటేనే ఆనాడు స్వాతంత్ర్యం సాధించుకున్నామని, వారందరికీ ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదని గుర్తుచేసారు. ఇపుడు కూడా భారీ సంఖ్యలో యువత రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షతో ఉన్నారని, అయితే వారికి సరైన అవకాశం మార్గదనిర్దేశనం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలోనే మోడీ ఎక్కువమంది యువ పారిశ్రామికవేత్తలతో మాట్లాడారు. విభిన్నరంగాల స్టార్టప్‌లు కొనసాగిస్తున్న వారితోనే ఎక్కువ ముఖాముఖి నిర్వహించారు. స్టార్టప్‌ల రంగంలో ఇపుడు దేశంలో మంచి వాతావరణం ఉందని వారంతా ప్రధానికి చెప్పారు. ఇక అంతరిక్ష రంగంలో చేపట్టిన సంస్కరణలతో దేశంలోని యువత లబ్దిపొందుతున్నారని అన్నారు. ఇపుడు దేశం తన మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఆగస్టు 23వ తేదీని నిర్వహించుకున్నదని, చంద్రాయన్ విజయవంతంగా ప్రయోగించి ఏడాది పూర్తి అయిందని అదే రోజును మనం జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. ఈరంగంలో విభిన్న సంస్థలు, విభన్న రంగాలకు చెందిన ప్రముఖులు ఇక్కడి పరిశోధక, అభివృద్ధి వాతావరణం పెంచేందుకు విశేష కృషిచేసాంన్నారు. ఈ రంగంలో మరింతగా సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.

చంద్రుడి దక్షిణ ధృవంపై దిగిన తొలిదేశంగా భారత్ నిలిచిందని గుర్తుచేసారు. అంతరిక్షరంగం యువతను ఆకర్షి స్తోందని తెలిపారు. ఈ ఏడాది హర్‌ఘర్ తిరంగా ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాలవద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సామాజిక వేడుకగా మారిందని తెలిపారు. తన పిలుపు మేరకు దాదాపు ఐదుకోట్ల మందికిపైగా జాతీయ జెండాతో ఫోటోలు దిగి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు వెల్లడించారు.

# ప్రధాని మోడీని ఇస్లామాబాద్‌కు ఆహ్వానించిన పాక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ప్రధాని నరేంద్ర మోడీని పాకిస్థాన్‌లోని ఇస్లామబాద్‌కు ఆహ్వానించింది. ఈ యేడాది అక్టోబరులో ఇస్లామాబాద్ వేదికగా నిర్వహించనున్న కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ (సిహెచ్‌జి) సమావేశానికి మోడీతో పాటు షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ)కు చెందిన ఇతర నేతలను ఆహ్వానించింది. గత యేడాది ఉజ్బెకిస్థాన్‌లోని సమర్కండ్ నగరంలో నిర్వహించిన ఎస్‌సిఒ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు షిజిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా అగ్ర నేతలంతా హాజరయ్యారు. కాగా పాక్‌తో సమస్యాత్మక సంబంధాల నేపథ్యంలో అక్కడికి వెళ్లడానికి మోడీ సిద్ధంగా లేరని సంబంధిత వర్గాల సమాచారం. గతంలో మాదిరిగానే భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్‌ను అక్కడకు పంపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల జమ్మూలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో మన విదేశాంగ మంత్రి భద్రతపై నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. గతేడాది బిష్కెక్‌లో జరిగిన సిహెచ్‌జి సమావేశంలో జైశంకర్ పాల్గొన్నారు. పాకిస్థాన్‌లో చివరిసారిగా 2015లో అప్పటి భారత విదేశాంగమంత్రి సుష్మాస్వరాజ్ పర్యటించారు.

రష్యా, చైనా నేతృత్వంలోని సిహెచ్‌జిలో భారత్, పాక్ సభ్యులుగా ఉన్నాయి. ఇది ప్రాంతీయ భద్రత, మధ్యఆసియా దేశాలతో సహకారం వంటి అంశాలను పర్యవేక్షిస్తుంది. ప్రస్తుతం సిహెచ్‌జికి అధ్యక్షత వహిస్తున్న పాక్ అక్టోబరు 15-16 తేదీల్లో దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమావేశంలో నాయకులు స్వయంగా పాల్గొనలేని పరిస్థితుల్లో వర్చువల్ విధానం ఉంటుందా లేదా అనే విషయం ఇంకా వెల్లడించలేదు.

గత నెలలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ పాక్‌కు చురకలు అంటించారు. చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. పరోక్ష యుద్ధంతో ఇంకా కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉందన్నారు.

# 17న ప్రధానిచే ఒడిశాలో సుభద్ర యోజన ప్రారంభం



**భువనేశ్వర్, ఆగస్టు 25:** ఒడిశాలో బిజెపి ప్రభుత్వం మహిళలకోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న సుభద్ర యోజన పథకంప్రారంభోత్సవానికి వచ్చేనెల 17న ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతారని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. మూడురోజుల పర్యటనలో భాగంగా సొంత రాష్ట్రం వచ్చిన కేంద్ర మంత్రి ఆదివారం పూరీ జగన్నాథుడిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఒడిశా సీఎం మోహన్‌ఛరణ్ మాఝీ, ఇద్దరు డిప్యూటి సిఎంలు ప్రధానిని ఈ పథకం ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారని,అందుకు మోడీ కూడా అంగీకారం తెలిపారని వెల్లడించారు. పూరీ జగన్నాథుడి ఆలయంలోని రత్న భాండాగారం నిర్వహణ అందులో ఖజానాను ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతస్థాయం బృందం త్వరలోనే తనిఖీచేస్తుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనమేరకు ఒడిశా ప్రభుత్వం రత్నభాండాగారంలో ఉంచిన ఆభరణాలు ఇతరవిలువైన వస్తువుల జాబితాను తయారుచేస్తున్నదన్నారు. తాజా జాబితాను మునుపటి జాబితాతో పోల్చి చూస్తుందని తెలిపారు. పూరీ నగరాన్ని అత్యాధునిక ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధిచేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రతి మహిళకు 50 వేలు చొప్పున ఇస్తామని ఇటీవల ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఒడిశాప్రజలు మాపై విశ్వాసం ఉంచారు. అందువల్ల మోహన్ మాఝీ సారథ్యంలోని ఏర్పాటయిన బిజెపి ప్రభుత్వం ఈపథకానికి సంబంధించి మార్గదర్శకాలను ఇప్పటికే ఖరారు చేసింది. 26 నుంచి 50 ఏళ్ల వయసున్న సుమారు కోటి మంది అర్హులైన పేద మహిళలకు ఏడాదికి రూ.10వేల చొప్పున మొత్తం ఐదేళ్లలో రూ.50వేలు అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు.



# ఎల్జేపీ అధ్యక్షుడుగా చిరాగ్‌పాశ్వాన్ ఏకగ్రీవ ఎన్నిక

**పాట్నా, ఆగస్టు 25:** లోక్‌జనశక్తిపార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడుగా ఆ పార్టీనేత కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తిరిగి ఎన్నికయ్యారు. దీనితో వచ్చే ఐదేళ్ల ఆయన పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతారు. రాంచీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో చిరాగ్ పాశ్వాన్ తిరిగి పార్టీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎల్జేపీ ఆదివారం ప్రకటించింది. ఎల్జేపీ రామ్‌విలాస్ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర మంత్రి హాజీపూర్ లోక్‌సభ ఎంపి చిరాగ్‌పాశ్వాన్ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు తెలిపిన పార్టీ ఆయనకు మా అభినందనలు తెలియజేస్తున్నట్లు ప్రకటన వెలువరించింది. చిరాగ్ సమర్థ నాయకత్వంపై నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంల పార్టీ పూర్తి విశ్వాసం వ్యక్తంచేసిందని ఆయన నిర్దేశకత్వంతో పార్టీకొత్తపుంతలు తొక్కుతుందని బలంగా నమ్ముతోందని తెలిపింది. పార్టీ అధ్యక్షుడుగా తిరిగి తనను ఎన్నుకున్నందుకు కార్యకర్తలు ఆఫీస్ బేరర్లకు చిరాగ్‌పాశ్వాన్ కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి దివంగత రామ్‌విలాస్ పాశ్వాన్ విజన్‌కు అనుగుణంగా పార్టీ నిర్మాణానికి కృషిచేస్తానని వాగ్దానం చేసారు. జార్ఖండ్‌అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ బిజెపితో పొత్తుతోకానీ స్వతంత్రంగా కానీ పోటీ చేస్తుందని చెప్పారు.

26-8Pg6exHMNWJQE.qxd:26-8Pg6exHMNWJQE.qxd 01/01/01 9:04 AM Page 1



# నేడు దుర్గమ్మ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 25, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని ఇఓ కెఎస్ రామారావు ఆదివారం తెలిపారు. ఆలయ రాజగోపురం వద్ద ఉదయం 8 గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణునికి పూజాది కార్యక్రమాలు, అనంతరం గోపూజ, సాయంత్రం 5 గంటల కు దేవస్థాన పురాణ పండితులతో ఉపన్యాసం, సాయంత్రం 6.30గంటలకు ఉట్టికొట్టు వేడుకలు నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ దుర్గమ్మ, శ్రీ కృష్ణభగవానుని అనుగ్రహం పొందాలన్నారు.

**భక్తులను పల్లకీసేవలో అనుగ్రహించిన శ్రీస్వామి అమ్మవార్లు:** దుర్గమ్మ ఆలయంలో శ్రీ గంగాభవానీ సమేత శ్రీ మల్లేశ్వర స్వామివార్ల పల్లకీ సేవను ఆదివారం నిర్వహించారు. ఇఓ కెఎస్ రామారావు పల్లకీని స్వయంగా పట్టుకుని ఆలయానికి ప్రదక్షణగా పల్లకీలో శ్రీ స్వామి అమ్మవార్లను విహరింపచేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**భక్తిశ్రద్ధలతో సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారంనాడు సూర్యోపాసన సేవను అర్చకులు నిర్వహించారు. అరుణపారాయణ, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం వంటి మంత్రపఠనాలు గావిస్తూ పూజాదికాలు నిర్వహించిన అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**సమ్మోహనం నారాయణతీర్థుల తరంగాలు:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం కళావేదికపై నారాయణతీర్థుల తరంగాలను గోరకవి సంపత్‌కుమార్ ఆలపిస్తూ తన గానంతో భక్తులను ముగ్ధులను చేశారు.

**దుర్గమ్మ సేవలో ప్రముఖులు:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక క్రీడల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి వినయ్‌చంద్ దంపతులు



క్రీడల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్‌చంద్ దంపతులకు దుర్గమ్మ వారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

దర్శించుకున్నారు. అలాగే సౌభాగ్యమస్తులో భాగంగా ప్రముఖ గాయని శ్రీలలిత దంపతులు కుటుంబసమేతంగా దుర్గమ్మను దరి శ్ంచుకున్నారు. వారికి దుర్గమ్మను దర్శించుకున్న తరువాత దుర్గమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

**సౌభాగ్యమస్తు నూతన దంపతులకు దుర్గమ్మ అంతరాలయ దర్శనం:** సౌభాగ్యమస్తులో భాగంగా నూతన దంపతులు దుర్గమ్మవారిని అంతరాలయం ద్వారా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, వేదాశీర్వచనం అందజేశారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి గన్నవరం మండలం సూరంపల్లికి చెందిన కందిమల్ల శ్రీనివాసరావు, వాసంతి లు రు.1,01,116ల ను విరాళంగా ఆదివారం అందించారు. అలాగే విశాఖకు చెందిన డి కృష్ణమూర్తి రెడ్డి రు.1లక్షను విరాళంగా అందించారు. విజయవాడకు చెందిన ఎస్ మల్లిఖార్జునరావు, మాదవి మరియు వారి కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని నిత్యాన్నదాన పథకానికి ఆదివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

**అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మకు ఆదివారం కళావేదికపై అరుణోదయ కళాసమితికి చెందిన నాట్యాచార్యులు మంజూష నేతృత్వంలో శిష్యబృందం అందించిన కూచిపూడి నృత్యం భక్తులను అలరించింది.

# హైడ్రా కూల్చివేతలను స్వాగతిస్తున్నాం

## రాజకీయ నాయకుల కబ్జాలను కూల్చివేయించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** హైడ్రా పేరుతో అక్రమ కట్టడాల కూల్చివేత లను స్వాగతి స్తున్నట్టు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ తెలిపారు. కూల్చివేతలను ఇలాగే కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. శనివారం మాదాపూర్‌లో హైడ్రా అధికా రులు కూల్చివేసిన ఎన్ కన్వెన్షన్‌ను నారా యణ సిపిఐ నేతలతో కలిసి ఆదివారం పరిశీలిం చారు. హైదరాబాద్ శివారు ప్రాంతంలో ఉన్న చెరువులు, కుంటలు, కాలువలను బడా బాబులు కబ్జాచేసి కట్టడాలు నిర్వహించారని ఆందోళన వ్యక్తం చేశారు. పోరంబోకు భూములు, చెరు వులు, ట్యాంకుల ఎఫిటిఎల్ పరిధిలో ఇంజినీరింగ్ కాలేజీలు, ఫంక్షన్‌హాల్స్ అక్రమ నిర్మాణాలు చేపట్టారని విమర్శించారు. గతంలో మేము ఎన్నో పోరాటాలు చేశామని.. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. చెరువులు, కుంటలు నాళాలు ఖాళీ చేసేందుకు హైడ్రా ఏర్పాటు చేశారని.. ఎన్ కన్వెన్షన్ అధినేత హీరో నాగార్జున, బిగ్‌బాస్‌కే బాస్ అని అన్నారు. నాగార్జున సినిమా యాక్టర్.. సినిమాల్లో నటించడంతోపాటు బిగ్‌బాస్‌లోనే వందల కోట్లు వస్తాయని.. కానీ నాగార్జునకు ఎందుకు అంత కక్కుర్తి, చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఫంక్షన్‌హాల్ కట్టడం ఏమిటని ప్రశ్నించారు.

చెరువును ఆక్రమించి నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌లో సంపాదించిన డబ్బును కక్కించాలని నారాయణ డిమాండ్ చేశారు. నష్టపరిహారం కూడా కట్టించాలని.. అలా వచ్చిన డబ్బులతో పేదవారికి ఇల్లు కట్టించాలని నారాయణ డిమాండ్ చేశారు. మాజీమంత్రి మల్లారెడ్డి కబ్జాకోరని.. ఆయనతో పాటు మరికొంత మంది కబ్జాకోరులు న్నారని అన్నారు. వారు పైకి రాజ కీయ నాయకులుగా నటిస్తూ లోపల కబ్జాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో నాళాలు, చెరువులు కుంటలు, కబ్జాలు కావడంతో కేవలం 10 నిమిషాలు వర్షం పడితే నగరం నరకంగా మారుతోందన్నారు. మధ్యతరగతి పేదవారు నోటరీ భూముల్లో ఇల్లు కట్టుకున్నారని.. అలాంటి వారికి రెగ్యులర్ చేయాలని నారాయణ డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపట్టకుండా.. పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఏ పార్టీవారు అక్రమ నిర్మాణం చేపట్టినా కూల్చి వేయాలన్నారు. ఎంఐఎం వాళ్ల అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయాలని డిమాండ్ చేశారు. కోర్టులు కూడా అక్రమ నిర్మాణాల స్టే వ్యవహారంలో ఆచితూచి వ్యవహరించాలన్నారు.



కూల్చివేసిన ఎన్ కన్వెన్షన్‌ను పార్టీ నాయకులతో కలిసి పరిశీలిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

# చిత్రపురి కాలనీలో 225 విల్లాలకు మున్సిపల్ నోటీసులు

## 15 రోజుల్లో సమాధానం చెప్పాలని అల్టిమేటం

**హైదరాబాద్ (నార్సింగి), ఆగస్టు 25, ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో వెలిసిన 225 విల్లాలకు మున్సిపల్ అధికారులు నోటీసులు అందజేశారు. జి+1 అనుమతి పొంది జి+2 నిర్మాణాలు చేపట్టారని, ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని, ఈ నిర్మాణాలు చేసిన వారు 15.రోజుల్లో సమాధానం ఇవ్వాలని నోటీసులలో అల్టిమేటం జారీ చేసినట్లు తెలిసింది. జి.ఓ నెంబర్ 658.ప్రకారం రోహౌసెస్ ఇళ్లు నిర్మించరాదని, ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు సూచించినట్లు సమాచారం. చిత్రపురి కాలనీ పాలకవర్గం గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో సఖ్యతగా ఉండి ఇష్టారీతిగా ఇళ్ల నిర్మాణం చేపట్టిందని సినీ పరిశ్రమలోని కార్మికులు ఆరోపిస్తున్నారు. 4,5.దశాబ్దాలుగా సినిమా పరిశ్రమలో పని చేస్తున్న అర్హులైన పేద కార్మికులకు ఇళ్లు కేటాయించకుండా, తమ చేయి తడిపిన వారికే ఇళ్లు కేటాయించుకున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. రోహౌసెస్ నిర్మించకుండా అపార్టుమెంట్‌లను నిర్మిస్తే సినీ కార్మికులందరి సొంతింటి కల నెరవేర్చవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. జి+2గా ఇనిర్మించిన విల్లాలను కూల్చివేసి, ఇళ్లు కడితే 3.వేల మందికి ఇళ్లు వస్తాయని చిత్రపురి కాలనీలోని సినీ కార్మికులు అభిప్రాయపడుతున్నారు. పాలకవర్గ తప్పుడు నిర్ణయాలు, సొంత నిర్ణయాల వల్ల సొసైటీకి రూ.50.కోట్ల నష్టం జరిగిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. 15.రోజుల్లో చిత్రపురి కాలనీ సొసైటీ ఇచ్చే సమాధానం సంతృప్తికరంగా లేకపోతే కూల్చివేయడం తథ్యమని మున్సిపల్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చిత్రపురి కాలనీపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇక్కడ జరిగిన అనేక అవకతవకలను సరి చేయాలని, బాధ్యులపై చరట్టపరమైన చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. ఇప్పటికే ఇక్కడ వెలిసిన 5.భారీ విల్లాలను గత వారంలో మున్సిపల్ అధికారులు నేలమట్టం చేశారు. తాజాగా 225.విల్లాలకు నోటీసులు అందజేశారని, ఇవి కూడా కూల్చివేయడం ఖాయంగా కనిపిస్తుందని స్థానికులు భావిస్తున్నారు. కొంత మంది కార్మికులు విల్లాలకు అనుమతులున్నాయని పేర్కొంటున్నారు.

# హుస్సేన్‌సాగర్ పరిరక్షణకు హైడ్రా పూనుకోవాలి

## జిల్లాల్లో హైడ్రా పోలిన వ్యవస్థ అనివార్యం

### ముఖ్యమంత్రి రేవంత్‌కు ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** హుస్సేన్ సాగర్ పరిరక్షణకు హైడ్రా పూనుకోవాలని బఫర్‌జోన్ కాపాడాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తు కోరినారు. హుస్సేన్‌సాగర్‌కు చేరుకోవాల్సిన నీరు వరదలై ఇప్పటికే వీధుల్లోకి వస్తుందని ఇక ముందు ముందు రోడ్లు ముంపుకు గురయ్యే అవకాశం ఉంటుందని ఆయన లేఖలో వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జలాశయాలు, చెరువులు, కుంటలు ఫుల్ ట్యాంక్ లెవల్,బఫర్ జోన్ ఆక్రమించుకున్నోళ్ళపై కూడా హైడ్రా చర్యలు చేపట్టడమే కాకుండా పూర్తిగా ఆక్రమిత ప్రాంతాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొస్తున్నదని ఇది ఒక విధంగా మాంచి సక్సె అయిన ప్రయత్నం అని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జలాశయా నీటి నిల్వలకు ఆటంకం కలిగించేలా చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేయడం స్వాగతించదలచిన విషయం అని ఆయన అన్నారు. ఆక్రమ నిర్మాణలు బహప్ జోన్‌లోని వాణిజ్య సంస్థలను కూడా తొలగించాలని ఆయన సూచించారు. జిల్లాలో కూడా చెరువులు కుంటలు దురాక్రమణకు జరుగుతున్నాయని బఫర్ జోన్‌లు గుర్తించే బాధ్యత కలెక్టర్లకు ఇవ్వాలని అదే విధగా హైడ్రాను పోలీన వ్యవస్థ అక్కడ కూడా ఒకటి రంగంలోకి దింపాలని ఆయన ముఖ్యమంత్రికి సూచించారు.

# ప్రభుత్వ భవనాలనూ కూల్చివేస్తారా?

## నెక్లెస్ రోడ్డు ఎక్కడుంది? జిహెచ్ఎంసి ఆఫీసు అడ్రస్ ఎక్కడ?

### ఎంపి అసదుద్దీన్ సూటి ప్రశ్నలు

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 25, ప్రభాతవార్త :** హైడ్రా కూల్చివేతలపై ఎఐఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు.దారుసలాంలోని ఎఐఎంఐఎం ప్రధాన కార్యక్రమంలో ఆదివారం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ మీడియాతో మాట్లాడుతూ ఎఫ్‌టిఎల్‌లో ఉన్న ప్రభుత్వ భవనాలను కూడ కూల్చి వేస్తారా అని ప్రశ్నించారు.నక్లెస్ రోడ్డు ఎఫ్‌టీఎల్‌లో ఉంది. ప్రభుత్వం నెక్లెస్ రోడ్డును తొలగిస్తారా, జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం



కూడ నాలాపై ఉంది.నా చిన్న తనంలో లిబర్టి వద్ద బస్సు ఎక్కి స్కూల్‌కు వెళుతుండేవాడిని, అక్కడ నాలా ఉండేదని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు.హిమాయత్ సాగర్ వద్ద ఉన్న కేంద్ర సంస్థ సిసిఎంబి కార్యాలయం భవనం, గోల్కొండ చెరువులోని గోల్ఫ్‌కోర్సు ఎఫ్‌టి ఎల్‌లో ఉన్నాయని,వాటిని కూడ ప్రభు త్వం కూల్చుతుందా లేదా ఏ నిర్ణయం తీసు కుం టుందో చూద్దాం అని అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రాకు చట్ట భద్రత లేదని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ వెల్లడించారు.

**వక్ఫ్ బోర్డును విచ్ఛిన్నం చేయాలని బిజెపి చూస్తోంది**

వక్ఫ్ బోర్డును విచ్ఛిన్నం చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తోందని, దేశంలోని ముస్లింలు బిజెపిపై ఆగ్రహంగా ఉన్నారని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. దారుసలాంలోని ఎంఐఎం ప్రధాన కార్యాయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డుకు వ్యతి రేకంగా బిజెపి బిల్లు ప్రవేశ పెడుతుందని, వక్ఫ్ బోర్డును అంతం చేయాలని బిజెపి భావి స్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులకు త్వరలో రెండు డిఎలు

## నిధులు సమీకరించాలంటూ ఆర్థిక శాఖకు ఆదేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు కరువు భత్యాలు (డిఎ) మంజూరు చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఉద్యోగులకు నాలుగు కరువు భత్యాతలు పెండింగ్ ఉన్నాయి. వీటిపై పలుమార్లు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి కూడా చేశాయి. పెడింగ్ కరువు భత్యాల డిమాండ్‌ను సాధించేందుకు ఇప్పటికే తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు, తెలంగాణ గెజిటెడ్ అధికారులు, ఇతర సంఘాలతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ కూడా ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో కనీసం రెండు కరువు భత్యాలు అయినా విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. సెప్టెంబరు నెలాఖరున లేదా అక్టోబరు మొదటి వారంలో కాని ఈ రెండు కరువు భత్యాలకు సంబంధించి పెండింగ్‌లను క్లీయర్ చేయనున్నట్లు తెలియవచ్చింది. ఇందుకు అనుగుణంగా అవసరమైన నిధులు సమీకరించాలంటూ ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సమాచారం.

# కేంద్ర ఏకీకృత పెన్షన్ పథకం ప్రకటన సరికాదు

## తక్షణమే ఉపసంహరించుకోవాలని టిసిపిఎస్ఇఎ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** కేంద్రం సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం ఏకీకృత పెన్షన్ పథకం(యుపీఎస్)ను ప్రకటించడాన్ని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీసీపీఎస్ఈఏ) ఖండించింది. కేంద్రం యుపిఎస్ ప్రకటనను ఉపసంహారించుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణ కుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ డిమాండ్ చేశారు. కేంద్రం సీపీఎస్ ఉద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతోందని మండిపడ్డారు. చెందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకుండా.. 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకి 50శాతం పెన్షన్ గ్యారంటీ ఉంటుందని, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకి 60శాతం పెన్షన్ ఇస్తామని వెల్లడించడం శోచనీయమన్నారు. యుపిఎస్ విధానం లోప భూయిష్టంగా ఉందని.. యుపిఎస్ అమలు ప్రకటనను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా యుపిఎస్ కాకుండా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆలోచించే పరిస్థితి ఉంటుందని తద్వారా ఉద్యోగులకి వారి కుటుంబాలకి తీవ్రనష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సీపీఎస్‌ను రద్దు కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో స్పష్టమైన హామీ ఇచ్చిందని వారు గుర్తు చేశారు. కాబట్టి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి తెలంగాణలోని సీపీఎస్ ఉద్యోగులను వారి కుటుంబాలను ఆదుకోవాలని కృష్ణ కుమార్, భాస్కర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# మద్యం దుకాణాలకు ఎక్సైజ్ శాఖ టార్గెట్

## ప్రభుత్వ ఖజానాకు ఆదాయమే లక్ష్యం

### తప్పనిసరి పరిస్థితుల్లో బెల్టు షాపులకు సరఫరా చేస్తున్న నిర్వాహకులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదాయం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇందుకోసం ఎక్సైజ్ శాఖ నుంచి అధిక ఆదాయం పొందే విధంగా చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ద్వారా నెలకు రూ.3 వేల కోట్లకు పైగానే ఆదాయం సమకూరుతున్నప్పటికీ మరింత రాబడి కోసం వైన్స్ షాపులకు టార్గెట్లు విధించినట్టు సమాచారం. గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ ఏడాది అదనంగా రూ.5 వేల కోట్లు ఆదాయం ఎక్సైజ్ శాఖ ద్వారా సమకూర్చుకోనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైన్స్ షాపులకు అదనంగా రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల మద్యం అదనంగా కొనుగోలు చేసి విక్రయించాలంటూ యజమానులకు టార్గెట్లు విధించినట్లు తెలిసింది. అయితే, గత నెల ఆషాఢమాసంలో ఎలాంటి శుభకార్యాలు జరుగలేదు. దీనికితోడు ఈనెల శ్రావణమాసం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు గణనీయంగా పడిపోయాయి. అయితే, ఈనెలలో వివాహాలు వంటి శుభకార్యాలు కూడా ఉండటంతో గత నెలతో పోలిస్తే మద్యం విక్రయాలు కాస్త మెరుగ్గా ఉన్నాయని మద్యం షాపుల యజమానులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం విధించిన టార్గెట్‌ను చేరుకోలేక పోతున్నామని వెల్లడించారు.

అసలే అమ్మకాలు లేని సమయంలో డిమాండ్‌కు మించి మద్యం కొనుగోలు చేయాల్సి రావడం తమకు తలకు మించిన భారంగా మారిందనీ, ప్రభుత్వం విధించిన టార్గెట్ చేరుకోవాలని అవసరానికి మంచి మద్యం కొనుగోలు చేస్తే ఖాళీగా షాపులో పెట్టుకోవాల్సి వస్తుందనీ, వడ్డీ వ్యాపారుల వద్ద వడ్డీకి అప్పు తెచ్చి మద్యం కొనుగోలు చేస్తే భారీగా నష్టపోవాల్సి వస్తున్నదని పేర్కొంటున్నారు. దీంతో ఓవైపు ప్రభుత్వం విధించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి, మరోవైపు వడ్డీలకు తెచ్చిన డబ్బులను చెల్లించడానికి తప్పని పరిస్థితుల్లో బెల్టు షాపులకు అడిగినంత మందు ముట్టజెప్పుతున్నట్లు పేర్కొంటున్నారు. దీంతో బెల్టు షాపులలో మద్యం విచ్చలవిడిగా దొరకడంతో పాటు వైన్స్ షాపులతో పోలిస్తే ధరలు కూడా తక్కువగా ఉండటంతో మందుబాబులు బెల్టు షాపులను ఆశ్రయించడంతో ప్రభుత్వానికి ఆర్థికంగా భారీగా నష్టం వస్తోంది. ఇదిలా ఉండగా, జనాభా ప్రాతిపదికన శ్లాబ్ ప్రకారం టెండర్ దక్కించుకున్నప్పటికీ నిర్ణీత కోటా అయిపోయిన తరువాత తాము చెల్లించే మొత్తంలో సుమారు 15 శాతం నష్టపోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందరు వైన్స్ షాపుల యజమానుల పరిస్థితి ఇలాగే ఉందని వాపోతున్నారు. అంటే ఓ ప్రాంతంలో రూ.50 లక్షల శ్లాబ్‌లో టెండర్ దక్కించుకుంటే పదిసార్ల వరకు ఐఎంఎల్ డిపోలో కొనుగోలు చేసిన మద్యానికి ఎలాంటి పన్ను ఉండదు. అంతకు మించి కొనుగోలు చేస్తే రూ.లక్షకు రూ.15 వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ప్రభుత్వం తమకు విధించిన టార్గెట్‌తో ఏరకంగా చూసినా తామే నష్టపోవాల్సి వస్తున్నదని మద్యం షాపుల యజమానాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర సర్కార్ వడివడిగా అడుగులు వేస్తోంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన నేపథ్యంలో దాని అమలు సాధ్యాసాధ్యాలపై కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ధనసరి అనసూయ, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉండే ఈ సబ్ కమిటీపై రాష్ట్ర ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో ప్రకటన చేసే అవకాశాలు ఉన్నట్లు తెలియవచ్చింది. వర్గీకరణకు అనుకూలంగా స్పందించిన కర్నాటక, తమిళనాడు, హర్యానా తదితర రాష్ట్రాలకు ఈ సబ్ కమిటీ పర్యటించి ఎస్సీ రిజర్వేషన్లపై అధ్యయనం చేయనున్నట్లు సమాచారం. ఈ మంత్రివర్గ ఉప సంఘం ఎస్సీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసిన తదుపరి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్ల సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి.

# అక్రమ విద్యుత్ కనెక్షన్లపై స్పెషల్ డ్రైవ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌ఎస్పీడీసీఎల్) పరిధిలో అక్రమ విద్యుత్ కనెక్షన్లపై అధికారులు దృష్టిసారించారు. విద్యుతన శాఖలోని విజిలెన్స్ బృందం దీనిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. ఇందులో భాగంగా కరీంనగర్ తదితర జిల్లాల్లో అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వాటిపై అకస్మిక తనిఖీలు, దాడులు నిర్వహించింది. పలు చోటన ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాన్స్ఫర్మర్ల నుంచి విద్యుత్‌ను అనధికారికంగా వినియోగిస్తున్నట సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లోని సబ్ స్టేషన్‌ల పరిధిలోని విద్యుత్ ట్రాన్మర్లు, లైన్లు, స్తంభాల నుండి వైర్లను లాగి ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారికంగా కరెంటును వినియోగిస్తున్నట్లు కనుగొన్నారు. అక్రమగా కరెంటు చౌర్యానికి పాల్పడతున్న వారిపై విద్యుత్ శాఖ నియమావళి ప్రకారం కేసులు నమోదు చేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

# ఆరు ఖాతాలతో రూ.175 కోట్ల అక్రమ లావాదేవీలు

## హైదరాబాద్ షంషీర్‌గంజ్ ఎస్‌బిఐలో లూటీ

### దుబాయ్‌లో ఉండే సైబర్ నేరగాళ్లకు సహకరించిన ఇద్దరు ఆటోడ్రైవర్ల అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** దుబాయ్‌లో ఉంటూ భారత్‌లో సైబర్ నేరా లకు పాల్పడుతూ ఇక్కడి నుంచి వందల కోట్ల రూపాయలను లూటీ చేస్తున్న బడా క్రిమినల్స్‌కు బ్యాంకు ఖాతాలు అందిస్తూ కమీషన్ పొందుతున్న ఆటో డ్రైవర్లుగా వున్న ఇద్దరు లోకల్ నేరగాళ్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. వీరిద్దరు ఆరుగురు స్థానికుల పేరిట బ్యాంకు ఖాతాలు తెరిపించి వీరి పాస్ బుక్కులు, చెక్ బుక్కులను, ఎటిఎం కార్డులను దుబాయ్‌లోని బడా సైబర్ నేరగాడితో పా టు అతని అనుచరులకు అందించినట్లు తేలింది. ఈ యేడాది మార్చి, ఏప్రిల్ నెలల మధ్య సైబర్ నేరగాళ్లు షంషీర్‌గంజ్ ఎస్‌బిఐ శాఖలో గల ఆరు ఖాతాల నుంచి 175 కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిపి సైబర్ నేరాల వల్ల లూటీ చేసిన నగదును క్రిప్టో కెరెన్సీ సహా ఇతర మార్గాల ద్వారా దుబాయ్‌కు పంపిపట్లు సెక్యూరిటీబ్యూరో అధికారులు తేల్చారు. దీనికి సంబంధించిన వివ రాలను సెక్యూరిటీబ్యూరో డిజి శిఖాగోయల్ ఆదివారం మీడియాకు వెల్లడించారు.

విదేశాల్లో ఉంటూ భారత్‌లోని లోకల్ నేరగాళ్లతో కలిసి ఇక్కడ సైబర్ నేరాల ద్వారా అమాయకుల నుంచి వందల కోట్ల రూపాయలను లూటీ చేస్తున్న బడా నేరస్తులకు సహకరిస్తున్న ఇద్దరు చోటా క్రిమినల్స్‌ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఈ తరహా నేరగాళ్లు అనేక మంది పట్టుబడగా తాజాగా విజయనగర్ కాలనికి చెందిన మహమ్మద్ షోయబ్ తాఖీర్ (34), మొగల్‌పురాకు చెందిన మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్ (49) అనే ఇద్దరు ఆటో డ్రైవర్లు దుబాయ్ కేంద్రంగా వుంటూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఓ బడా నేరగాడు అతని అనుచరులు ఐదుగురికి హైదరాబాద్‌లో ఏజెంట్లుగా లోకల్ నేరగాళ్లుగా వుంటున్నారు. వీరిద్దరు తమకు తెలిసిన కొందరు రోజువారి కూలీలు, సామాన్యుల చేత స్థానిక బ్యాంకుల్లో కరెంటు ఖాతాలను తెరిపించి వారి పాస్ పుస్తకాలు, చెక్కు బుక్కులను, ఎటిఎం కార్డులను తీసేసుకుంటారు. ఇందుకుగాను వారికి కొంత డబ్బులు ఇస్తారు. ఆనక కూలీలు, సామాన్యుల పేరిట వున్న బ్యాంకు పాస్ పుస్తకాలు, చెక్కు బుక్కులను, ఎటిఎం కార్డులను మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లు దుబాయ్ లోని తమ బాస్‌గా వుండే బడా నేరగాడితో పాటు అతని అనుచరులకు ఇచ్చేసి వారు ఇచ్చే నజరానాలు తీసుకుంటారు.

ఇలా మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లు ఆరుగురు వ్యక్తుల బ్యాంకు పాస్ పుస్తకాలు, చె క్కు బుక్కులను, ఎటిఎం కార్డులను అక్రమంగా సంపాదించారు. ఇక ఈ ఇద్దరు నేరగాళ్లు ఇచ్చిన బ్యాంకు పాస్ పుస్తకాలు, చెక్కు బుక్కుల ద్వారా దుబాయ్‌లో వుండే బడా సైబర్ నేరగాడు, అతని అనుచరులు భారత్‌లో తమ ముఠా నిర్వహించే సైబర్ నేరాల తాలూకు డబ్బులలో అధిక భాగం ఈ ఆరు ఖాతాల ద్వారా డ్రా చేయించారు. ఈ యేడాది మార్చి, ఏప్రిల్ నెలల మధ్య కేవలం రెండు నెలల కాలంలో షంషీర్‌గంజ్ ఎస్‌బిఐలో ఆరు ఖాతాల ద్వారా రూ.175 కోట్ల అక్రమ లావాదేవీలు జ రిగాయి. ఇక్కడ జరిగిన అక్రమ నగదు లావాదేవీల వెనుక మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్‌బిన్ అహ్మద్ బవజీర్‌ల హస్తం వున్నట్లు తేలింది.

మొదట ఆరు ఖాతాదారులను విచారించగా తమ వెనుక వున్నది మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లుగా వారు చెప్పారు. దీంతో మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. కాగా ఈ బ్యాంకు నుంచి సైబర్ నేరగాళ్లు అక్రమంగా జరిపిన లావాదేవీలతో దోచుకున్న సొమ్ములో అధిక భాగం క్రిప్టో కరెన్సీ ద్వారా దుబాయ్‌లోని బడా సైబర్ నేరగాడు వాడి అనుచరులకు చేరినట్లు తేలింది. కాగా ఎవరికి పడితే వారికి బ్యాంకు పాస్ పుస్తకాలు, చెక్ బుక్కులు, ఎటిఎం కార్డులు ఇవ్వవద్దని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ తెలిపారు. సైబర్ నేరగాళ్ల అక్రమాలకు సహకరించవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

# గిరిజన, సాంఘిక సంక్షేమంలో బదలీలు పూర్తి

## ఒక్క గిరిజన గురుకులాల్లో 2,334 మంది

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** తెలంగాణలోని గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థల పరిధిలో బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి అయింది. ఇందులో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఆ శాఖ అడిషనల్ సెక్రటరీ సర్వేశ్వర్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం ఎస్టీ గురుకుల టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి సంపూర్ణంగా ముగిసిందన్నారు. మొత్తం 2,334 మందికి బదిలీలు జరిగినట్లు తెలిపారు. ఇదే సమయంలో మరో 195 మందికి ప్రమోషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల విద్యాలయాల్లో 86 మంది హెడ్‌మాస్టర్లు, 695 మంది స్కూల్ అసిస్టెంట్లు, 1,553 మంది ఎస్జీటీలు ప్రయోజనం పొందినట్లు వివరించారు. కాగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలో బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగినట్లు ఆ సొసైటీ కార్యదర్శి ఎ వర్షిణి తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జీనియార్టీ జాబితాల ఆధారంగా, ఉద్యోగుల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని బదిలీలు చేశామన్నారు. 317 జివోకు సంబంధించి 570 మందికి కేటాయింపులు జరిపినట్లు చెప్పారు. ఖాళీలను బట్టి 555 మంది కాంట్రాక్టు ఉద్యోగులు, 256 మంది అదనపు ఉద్యోగులకు పున:కేటాయింపులు, 17 క్యాడర్లలో 854 మందికి పదోన్నతులు, 1,928 మంది ఉద్యోగుల బదిలీలు, మరో 1,452 మందికి డైరక్టు రిక్రూట్‌మెంట్ల ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు.

# గణేశ ఉత్సవాలకు భాగ్యనగరం ముస్తాబు

## విగ్రహాలు, మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

## ట్యాంక్‌బండ్ సహా నిమజ్జనం అయ్యే చెరువుల వద్ద ఏర్పాట్ల పరిశీలన

## మట్టి విగ్రహాలకు పెరిగిన డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరానికి గణేశ ఉత్సవాల శోభ సంతరించుకుంది. ఇప్పటికే గణేశ విగ్రహాల తయారీకి పేరొందిన ధూల్‌పేట్‌లో విగ్రహాల కొనుగోలుదారులతో సందడిగా వుండగా విగ్రహాలతో పాటు మండపాల ఏర్పాటు కోసం పోలీసు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేయాలని పోలీసులు కోరారు. వచ్చే నెల ఏడవ తేదీన జరగనున్న వినాయక చవితి అనంతరం జరిగే నవరాత్రుల వేడుకలు, చివరగా సెప్టెంబర్ 17వ తేదీన జరిగే సామూహిక గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్ సహా జంట నగరాలు, శివార్లలోని చెరువులు, కుంటల వద్ద పోలీసు, పౌరవిభాగాలు ఏర్పాట్లను పరిశీలించసాగారు. మ రోవైపు మట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్ బాగా పెరిగింది. విఐపిలు మొదలుకుని సామాన్యుల వరకు అందరు మట్టి విగ్రహాలను ప్రతిష్టించేందుకు మక్కువ చూపసాగారు. జంట నగరాలలో అతిపెద్ద పండగా పేరొందిన గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఓవైపు పోలీసు, పౌర విభాగాలు మౌలిక వసతులు, బందోబస్తు విషయంలో నిమగ్నమవగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల నిర్వాహకులు విగ్రహాల ప్రతిష్ఠకు ముహుర్తాలు ఖరారు చేసుకోసాగారు. వచ్చే నెల ఏడవ తేదీన గణేష్ ఉత్సవాలు మొదలవనుండడం తెలిసిందే. ఆ రోజున ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విగ్రహాల ప్రతిష్ఠ జరిగే వీలుంది. హైదరాబాద్‌కు తలమానికంగా వున్న ఖైరతాబాద్ వినాయకుడు మరో వారంరోజుల్లో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుని పూజలందుకునేందుకు సిద్దం కానున్నాడు.

ఖైరతాబాద్ వినాయకుడితో పాటు బాలాపూర్ గణేషుడు సైతం పూజలందుకోవడానికి రెడీ అవుతున్నాడు. దీంతో పాటు పాతబస్తీ సహా ఇతం ప్రాంతాలలోనూ ఎత్తైన విగ్రహాలను ప్రతిష్ఠించడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే సమయంలో తక్కువ ఎత్తులో వుండే విగ్రహాలను కూడా ప్రతిష్ఠించడం తెలిసిందే. మొత్తం మీద ఎత్తైన విగ్రహాలు జంట నగరాలు, శివార్లలో 15 వేల నుంచి 20 వేల వరకు వుండే వీలుంది. తక్కువ ఎత్తులో వున్న విగ్రహాలు మరో 25 వేల వరకు వుండే వీలుంది. దీంతో పాటు చిన్నసైజు విగ్రహాలు, ఇంట్లో ప్రతిష్ఠించే చిన్న విగ్రహాలు మరో 50 వేల వరకు వుండే వీలుంది. గణేష్ ఉత్సవాలకు ఇంకా 12 రోజుల గడువు వుండడంతో విగ్రహాల అమ్మకాలు ఊపందుకున్నాయి. ధూల్‌పేట్ సహా జంట నగరాలు, శివార్లలోని అనేకచోట్ల గణేష్ విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. విగ్రహాలతో పాటు మండపాల ఏర్పాటుకు ట్రై కమిషనరేట్ల పోలీసులతో పాటు జిల్లాల పోలీసు అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. నిర్వాహకులు అంతా ఆన్‌లైన్‌లోనే దరఖా స్తులు చేయాలని పోలీసు అధికారులు కోరారు. దరఖాస్తులు వచ్చే నెల ఆరవ తేదీ వరకు చేసేందుకు అవకాశం ఇచ్చారు. దరఖాస్తులు స్వీకరిస్తున్న పోలీసులు ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలో ఎసిపి డివిజన్ల వారిగా సమావేశాలు నిర్వహిస్తూ ఏర్పాట్లను సమీక్షించనున్నారు. మరో నాలుగు రోజుల్లో ఇవి మొదలుకానున్నాయి. దరఖాస్తుల సందర్భంగా అన్ని వివరాలను సమర్పించాలని పోలీసు అధికారులు నిర్వాహకులను కోరారు. ఇక గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వినాయక విగ్రహాల ధరలు బాగా పెరిగాయి. విగ్రహాల తయారీకి కావాల్సిన ముడి సరుకుల ధరలు పెరగడం వల్లే విగ్రహాల ధ రలు పెంచాల్సి వచ్చిందని తయారీదారులు అంటున్నారు. 20 అ డుగుల నుంచి 25 అడుగుల ఎత్తు కలిగిన విగ్రహాల ధరలు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు వుండడం గమనార్హం. ధూల్‌పేట్‌లో పెద్ద విగ్రహాల నుంచి మీడియం సైజ్ విగ్రహాల వరకు లభిస్తుండగా ఇతర ప్రాంతాలలో మీడియం సైజు నుంచి చి న్నపాటి విగ్రహాలు లభిస్తున్నాయి. నగరంలోని అన్నిచోట్ల గ ణేష్ విగ్రహాల అమ్మకాలు సాగుతున్నాయి. మరోవైపు మట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్ బాగా పెరిగింది. విఐపిలు మొదలుకుని సామాన్యుల వరకు అందరు మట్టి విగ్రహాలను ప్రతిష్టించేందుకు మక్కువ చూపడంతో వీటి తయారీ కూడా ఊపందుకుంది. రంగులు లేకుండా కేవలం నల్లమట్టితో తయారవుతున్న వినాయక విగ్రహాలను చాలామంది ఇష్టపడుతున్నారు. ఇంకొన్నిచోట్ల మట్టి విగ్రహాలకు సహ జంగా తయారయ్యే రంగులను అద్దుతూ వాటిని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

### మౌలిక వసతులపై దృష్టి సారించిన అధికారులు

ఇదిలావుండగా గణేష్ ఉత్సవాలు సెప్టెంబర్ ఏడవ తేదీన మొదలవనుండగా నిమజ్జనం జరిగే అన్ని చెరువులు కుంటల వద్ద పోలీసు, పౌర అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. ట్యాంక్‌బండ్ వద్ద లైట్లతో పాటు సిసి కెమెరాలు క్రేన్ల ఏర్పాటుకు పరిశీలన చేయసాగారు. హైకోర్టు ఆంక్షల నేపథ్యంలో కేవలం సంజీవయ్య పార్క్ మార్గం, ఎన్టీఆర్ ఘాట్ మార్గంలో మాత్రమే విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఒకవేళ చివరి నిమిషం లో సర్కారు హైకోర్టును ఒప్పిస్తే ట్యాంక్‌బండ్‌పైనా క్రేన్లను ఏర్పాటు చేసేందుకు నీటి పారుదల శాఖ రెడీ అవుతోంది. శివార్లలోని చెరువులు, కుంటల వద్ద కూడా ఇదే తరహాలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు నగరంలో గణేష్ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు పోలీసు శాఖ బందోబస్తును ముమ్మరం చేయసాగింది. నిమజ్జనం నాటికి 20 వేల మందికి పైగా పోలీసులు పహారా కాయనున్నారు. శివార్లలో మరో 15 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు,.

# కష్టసుఖాలను సమభావంతో స్వీకరించడమే శ్రీకృష్ణుని సందేశం

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ స్థితప్రజ్ఞతతో ముందుకు సాగాలనీ, అదే శ్రీకృష్ణ పరమాత్మని సందేశమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ద్వాపర యుగమైనా, కలి యుగమైనా సర్వకాలాల్లోనూ శ్రీకృష్ణుడు చూపిన బాట సదా ఆచరణీయమని పేర్కొన్నారు. సోమవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సమస్యల సుడి గుండంలో చిక్కుకున్న నేటి ప్రపంచానికి శ్రీకృష్ణుని కార్యాచరణ, తాత్వికత దారి చూపిస్తాయని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు తన జీవితంలోని పలు దశల్లో ప్రదర్శించిన లీలలు, మహిమలు భక్తులను పరవశింపజేస్తాయన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అనే శ్రీకృష్ణుని సందేశమే నేటి పాలక వ్యవస్థకు మార్గదర్శనం చేస్తుందని పేర్కొన్నారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించే ఉట్ల పండుగ జీవితాన్ని ఆటపాటలతో ఆనందమయం చేసుకోవాలని తెలియజెప్తుందనీ, సమస్యల వలయంలో చిక్కుకున్న నేటి ప్రపంచానికి శ్రీకృష్ణుని తాత్వికత సరైన దారిని చూపుతుందని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# రేపటి నుంచి లాసెట్ కౌన్సెలింగ్ వెబ్‌ఆప్షన్లు

## 31న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్‌లో దరఖాస్తు చేసుకోవడానికి శనివారంతో గడువు ముగిసింది. కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి ఈ నెల 24 వరకు అవకాశం కల్పించారు. ఆదివారం కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ప్రకటించారు. అర్హులైన వారు రేపటి నుంచి వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. 29న ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 31న చేపడతారు. సీటు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాలి. జులై 24న లాసెట్-2025 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఈ నెల 5 నుంచి 24 వరకు విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. గత ఏడాది రాష్ట్రంలో 30 కాలేజీలకు అనుమతి ఉండగా.. వాటిలో 3 సంవత్సరాల లా కోర్సు కాలేజీలు 25 ఉంటే .. వాటిలో 4910 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 5 సంవత్సరాల లా కోర్సుకు సంబంధించి 22 కాలేజీలు ఉండగా.. వాటిలో 2280 సీట్లున్నాయి. ఇక పీజీ కోర్సుకు సంబంధించి 19 కాలేజీలు అందుబాటులో ఉంటే.. వాటిలో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి.



ధర్నాకు మద్దతు తెలుపుతున్న ఎంపి ఈటల రాజేందర్

# మధ్యాహ్న భోజన వంటకార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## మాజీమంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజనం వండే వంట కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మాజీమంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం (రాష్ట్ర కమిటీ) ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపి, ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీ లన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు హామీ ఇచ్చిన విధంగా పదివేల రూపాయలు గౌరవ వేతనం చెల్లించాలని, ప్రతినెల మెస్ బిల్లులు ఐదో తేదీలోగా చెల్లించాలని అన్నారు. కార్మిక సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ వంట కార్మికులకు విద్యాశాఖ ఎంఈఓల ద్వారా ఐడీ కార్డులు మంజూరు చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ, హరేకృష్ణ ఫౌండేషన్‌కు సెంట్రలైజ్డ్ కిచెన్ సిస్టమ్‌కు అప్పజెప్పాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్నభోజన వంటకార్మికుల సంఘం నాయకులు జి.సంతోష, బి.మంజుల, పి.భారతి, డి.బాబాయి, ఎం.శేషన్న మరియు మధ్యాహ్న భోజన కార్మికులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# సిఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుళ్ల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** కేంద్ర పారా మిలటరీ విభాగంలో కీలకమైన పారిశ్రామిక భద్రతా బలగం (సిఐఎస్ఎఫ్)లో కానిస్టేబుళ్ల భర్తీకి నోటిఫికేషన్ వెలు వడింది. మొత్తం 1130 పోస్టులకు నోటిఫికేషన్ వెలువడగా ఈ నెల 31వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దీ నికి అర్హులు. అభ్యర్థులు 01.10.2001 నుంచి 30.09.2006 మధ్య కాలంలో జన్మించిన వారు అయి వుండాలి. అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేయాలని సిఐఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. దీని తరువాత దేహదారుఢ్య, క్రీడాంశాల పోటీలు వుంటాయని, వీటిలో అర్హత సాధించిన వారికి చివరగా రాత పరీక్ష నిర్వహించి తు ది ఫలితాలు విడుదల చేస్తామని వారు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి 21,700 నుంచి 69,100 రూపాయల వరకు వేతనం లభిస్తుందని అధికారులు తెలిపారు.

# త్వరలో కులగణన పూర్తి చేస్తాం

## రవాణా శాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో కులగణను త్వరలోనే పూర్తి చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మాసబ్‌ట్యాంక్‌లోని జెఎన్టీయూ ఆడిటోరియంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓబిసి అడ్వకేట్స్ కన్వెన్షన్ కార్యక్రమం నిర్వహంచారు. ఈ కార్యక్రమానికి పొన్నం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో బీసీల పాత్ర మరువలేనిదనీ, ఈ విషయంలో అందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. బీసీల హక్కులు తప్పనిసరిగా కాపాడుకోవాల్సిందేననీ, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్రంలో కుల గణన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా బలహీనవర్గాల న్యాయవాదులు ఏకం కావాలనీ, జీవితం సార్థకం కావాలంటే బీసీలు హక్కుల కోసం పోరాటం చేయాలని ఈ సందర్భంగా పొన్నం పిలుపునిచ్చారు.

# 25 పబ్బుల్లో ఎక్సైజ్ శాఖ ఆకస్మిక తనిఖీలు

## డ్రగ్స్ వినియోగం నియంత్రణలోనే ఉంది : కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** పబ్బులు, బార్లలో డ్రగ్స్‌ను అరికట్టడానికి ఎక్సైజ్ శాఖ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. గత వారం 25 పబ్బుల్లో తనిఖీలు నిర్వహించగా, ఈ శనివారం రాత్రి 10 గంటల నుంచి హైదరాబాద్, రంగారెడ్డిలోని తనిఖీలు నిర్వహించింది. తనిఖీలతో పాటు డ్రగ్స్ డిటెక్టర్ వీటితో పబ్బుల్లోని వచ్చిన వారికి డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనే విషయం తేల్చడానికి డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌తో పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్టీఎఫ్, డిటిఎఫ్ ఇతర ఎక్సైజ్ పోలీస్ బృందాలు తనిఖీల్లో పాల్గొన్నారు. ఒక్కొక్క టీం ఒక్కో పబ్బుల్లో తనిఖీలు నిర్వహించారు. అయితే, ఈ పరీక్షలలో ఎవరికీ పాజిటివ్ రాలేదనీ, పబ్బుల్లో డ్రగ్స్ వినియోగించకున్నా ఎవరైనా అడ్రస్ తీసుకుని వస్తే ఎక్సైజ్ తనిఖీలలో బయటపడతామనే భయం చోటు చేసుకుంది. పబ్బుల్లో నిర్వహించిన దాడుల్లో ఎవరికీ పాజిటివ్ రాకపోవడంతో పబ్బుల్లో డ్రగ్స్ నియంత్రణలోనే ఉందని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి వెల్లడించారు. ఈ దాడులకు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ఖురేషి, హైదరాబాద్, రంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్లు అనిల్ కుమార్ రెడ్డి, ఆర్ కిషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్పీ తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు పట్టా

## గత ప్రభుత్వ పాలకులపై టిపిసిసి వర్కింగ్‌నప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ధ్వజం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, కెటిఆర్, హరీశ్ రావుల సహకారంతో యథేచ్ఛగా ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తుల పేరుతో పట్టాలు చేశారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ చెరువులు కబ్జాకు గురికావడానికి కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులే కారణమని ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారులు అధికారంలోకి వచ్చిందే భూములు కబ్జా చేయడానికి అని ఆయన మండిపడ్డారు. పదేళ్ల అధికారంలో ఉండి ప్రభుత్వభూములు, 111, ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ భూములన్నీ కబ్జాచేసింద్రు అని ఆయన విమర్శించారు.

ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు పట్టాలు మార్పించారని, దురాక్రమణకు గురైన ప్రభుత్వ భూములను ఇంచు వదలకుండా కాపాడడానికి సిఎం రేవంత్‌రెడ్డి హైడ్రాతో ముందుకు పోతున్నారని, ఇవాళ హరీశ్‌రావు, కెటిఆర్ మాట్లాడితే ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే ఎన్ కన్వెషన్ కడితే హరీశ్‌రావు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మీరెందుకు కాళ్లు, చేతులు ముడుచుకున్నారని ఆయన ఆవేదన చెందారు.

పదేళ్లలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నాయకులు ఎంతోమంది చుట్టుపక్కల చెరువులు, కుంటలు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. ఎంత గొప్పవారైనా చట్టం ఉల్లంఘిస్తే ఊరుకునేదిలేని ఆయన అన్నారు,. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూరదృష్టితోనే దురాక్రమణకు గురైన స్థలాలలో అక్రమంగా కట్టిన వాటిని కూల్చివేయిస్తున్నారని ఆయన అన్నారు.

# దేశవ్యాప్తంగా బిసిలకు పండుగ బిపి మండల్ జయంతి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

## 106 జయంతి వేడుకల్లో కమనీయంగా బహుజన సాంస్కృతికోద్యమం మహనీయుల జాతర



బి.పి.మండల్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులర్పిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, ప్రభంజన్, సరిత, ఎర్ర సత్యనారాయణ, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 25, ప్రభాతవార్త :** మనకు సంవత్సరం పొడుగునా ఎన్ని పండుగలు వచ్చినా బిసిలకు నిజమైన పండుగ బి.పి.మండల్ జయంతి అని, బిసిల ఐకాన్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆయన, కృషి లేకపోతే బిసిలకు విద్య, ఉద్యోగాల్లో ఇప్పు దున్న అత్యెసర రిజర్వేషన్లు కూడా ఉండేవి కావన్నారు. 60శాతమున్న బిసిలను బిచ్చగాళ్లగా చూస్తున్నారు. మా హక్కులు మాకి వ్వాలని దేశవ్యాప్తంగా పర్యటించి బిసిల స్థితి గతులను అధ్యయనంచేసి 40 సిఫార్సులను చేసి అమలుకై పోరాటాలు చేశారని, అవన్నీ అమలైతే ప్రపంచంలో భారతదేశం నంబర్ వన్ అభివృద్ధి దేశమయ్యేదని, ఇప్పటికే అఖండభారత్, స్వర్ణ భారత్ అయ్యేదని స్పష్టం చేశారు. అందుకే ముందుగా మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, ఆయన జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహిం చాలని, పార్లమెంటులో విగ్రహాన్ని పెట్టాలని, జాతీయ ప్రాజెక్టులకు, స్మారక కేంద్రాలకు, స్మృతి వనాలకు, అంతర్జాతీయ విమానాశ్రయాలకు బిపి.మండల్ పేరుపెట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహనీయ బహుజన నాయకులను స్మరించు కోవడం, జాతర జరుపుకోవడం సబబుగా ఉందన్నారు. బిసిల వృత్తులు వేరైనా దేశంలో ఎస్సీ ఎస్టీ బడుగుబలహీనవర్గ బహుజనులంతా బిసిలేనని జాజుల అభిప్రాయపడ్డారు. ప్రభంజన్ యాదవ్ అధ్యక్షోపన్యాసంలో బిపి.మండల్ 106 జయంతిని పురస్కరించుకొని ఇకనైనా మనమంతా మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం.. మన హక్కులు సాధించుకుని, అవకాశాలను అంది పుచ్చుకుంటూ అధికారాన్ని కైవసం చేసుకుందాం అని పిలుపునిచ్చారు. ఇకపై ఓట్లు మనయే సీట్లు మనయే.... మన ఓట్లు మనమే వేసుకొని రాజ్యాధికారి కోసం సంఘటిత శక్తిగా సాగి కర్తవ్యోన్ముఖులమై కదంకదం కలిపి కదనాన దూకి మహనీయుల కలలు నిజం చేసుకుందాం.. కడపటి విజయం మనదేనని నిరూపిద్దామన్నారు. ఇదే సమయంలో త్యాగాలు మనయే, భోగాలు మనయే, సమన్యాయమే సామాజిక న్యాయం, మహనీయులను స్మరించుకుంటూ మాట్లాడుకుందాం,. అందరం సమానంగా ఎదిగి సహజం జీవిస్తూ బాసిన భావజాలం వదిలేసి మనస్సునిండా మహనీయుల స్ఫూర్తిని నింపుకొని బహుజన సాంస్కృతికోద్యమంలో భాగస్వాములవు దామని ఎలిగెత్తిచాటారు. సామాజిక న్యాయ జెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ నేతృత్వంలో రవీంద్రభారతిలోని ప్రివ్యూ థియేటర్‌లో ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు బిపి మండల్ 106వ జయంతిని పురస్కరించుకొని హాలో బహుజన! ఛలో హైదరాబాద్ పిలుపుతో బహుజన సాంస్కృతికోద్యమం ఆట-పాట-మాటలతో ఘనంగా జరిగిన మహనీయుల జాతరకు హైకోర్టు అడ్వొకేట్ శ్రీనివాస్‌యాదవ్, బిపి.మండల్ మనవడు, సరిత, ఎర్రసత్యనారాయణ తదితర నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఓడించేందుకు నేతల కుట్ర

## తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో నన్ను ఓడించేందుకు సొంత జిల్లా నేతలు కుట్రలుచేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలయాస్ చింతపండు నవీన్ ఆరోపించారు.

ఆదివారం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలల్లో తనను ఓడించడానికి ఎన్నికల ఫలితాల రోజున విదేశీ పర్యటనలో ఉన్న ఒక నేత తీవ్రంగా ప్రయత్నించారని ఆ నేత జిల్లాలోని ఆయన అనుచరులకు ఇరత నాయకులకు ఫోన్ చేసి నేను ఓడిపోయే అవకాశం ఉందా;?లేదా ? అని ఎప్పటికప్పుడు ఫోన్ చేసి కనుక్కునేవారని ఆయన అన్నారు. తనపై కుట్రలు చేసిన నాయకులను వదలబోనని వడ్డీతో సహా చెల్లిస్తారని తీవ్ర హెచ్చరికలు చింతపండు నవీన్ చేశారు. వారికి తగిన బుద్ధిచెబుతానని కూడా ఆయన తెలిపారు.

# గ్లోబల్‌సిటీగా అభివృద్ధి చెందిన హైదరాబాద్

## టాలీవుడ్ హీరోయిన్ మెహ్రీన్ ఫిర్జాదా

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బహుళజాతీ కంపెనీలు వాణిజ్యవ్యాపార సంస్థలు వారి కార్యాలయాలు ఏర్పాటు చేసుకొంటుడటంతో హైదరాబాద్ గ్లోబల్ సిటిగా అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి కల్పించే భాగ్యనగరంగా యువతకు దిక్సూచిగా మారిందని టాలివువడ్ హీరోయిన్ మెహ్రీన్ ఫిర్జాదా అన్నారు.నాగోల్ మెట్రో స్టేసన్ పిల్లర్ నెంబర్317 వద్ద క్రెడాయి హైదరాబాద్ ఏర్పాటు చేసిన ప్రాపర్టీషోను ఎఫ్3, ఫన్అండ్ ఫ్రస్టేషన్ సిన్మా లో కథనాయికగా రాణించిన మెహ్రీన్ ఫిర్జాదా సం ముగింపు సమావేశం సందర్భంగా సందర్శించి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే పండుగ సీజన్‌లో హైదరాబాద్ రియల్టీ అత్యంత వేగంగా లావాదేవీలు పెరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్ అసోసియేషన్ ఇండియా క్రెడాయి భారతదేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ అపెక్స్‌బాడీ ఆధ్వర్యంలో ప్రాపర్టీషో సిరీస్‌లో 3వది చాలా ఆసక్తిగా జరుగుతోన్నది.




ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యునికేషన్ మంత్రి డి.శ్రీధర్‌బాబు శనివారం లాంఛనంగా ఈప్రార్టీ షోను ప్రారంభించారు.

తెలంగాణను గ్లోబల్ స్కిల్ క్యాపిటల్‌గా మార్చాలనే లక్ష్యంతో మౌళిక వస తులు పెంచుతున్నామని అందులో నిర్మాణ యోగ్యమైన ఆధునిక నివాసాలు యువతకు అభిరుచికి అనుగణంగా నిర్మాణం చేయడం కూడా జరుగుతుందని ఆయన తెలిపారు. క్రెడాయి హైదరాబాద్ ప్రసిడెంట్ రాజశేఖర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ జగన్నాథరావు మాట్లాడతూ హైదరాబాద్ బ్రాండ్ ప్రపంచ ప్రాముఖ్యత పెంచడానికి మూడు ప్రాపర్టీషోలను ఏర్పాటు చేశామని తెలిపారు.నగరం గ్లోబల్ సిటిగా అవతరించడానికి ఇలాంటి ప్రార్టీషోలు అవసరం అని అన్నారు.

# నేటితో ముగియనున్న ఎడ్‌సెట్ వెబ్‌ఆప్షన్ల గడువు

## 30న సీట్ల కేటాయింపు

## గతేడాది కంటే తగ్గిన బిఎడ్ కాలేజీల సంఖ్య

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా ఇప్పటికే దరఖాస్తు చేసుకోవడానికి గడువు గత శుక్రవారంతో ముగిసింది. ఆ తరువాత శనివారం నుంచి నేటి(ఆగస్టు 26) వరకు వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్ల గడువు నేటితో ముగియనుంది. రాష్ట్రంలో ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో పాల్గొనే కాలేజీల సంఖ్య గత ఏడాది కంటే తగ్గింది. గత ఏడాది రాష్ట్రంలో ఉన్న 208 ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 199 కాలేజీలకి కౌన్సెలింగ్‌కి యూనివర్సిటీలు అనుమతి ఇవ్వగా.. ఈ ఏడాది వాటిలో కేవలం 166 కాలేజీలకే శనివారం(ఆగస్టు 24) వరకు యూనివర్సిటీలు కౌన్సెలింగ్‌కి అనుమతి ఇచ్చినట్టు తెలుస్తోంది. మరో 33 కాలేజీలకి ఇంకా అనుమతి రావల్సి ఉంది. గత ఏడాది అనుమతి ఉండి.. ఈ ఏడాది అనుమతి రాని 33 కాలేజీల్లో 18 కాలేజీలు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే ఉన్నాయి. అయితే వెబ్ ఆప్షన్లకి నేడు తుది గడువు కావడంతో.. నేడు మరికొన్ని కాలేజీలకి అనుమతి వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎడ్‌సెట్-2024 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జులై 31న జారీ చేయగా.. అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి ఈ నెల 8 నుంచి 23 వరకు అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను శనివారం ప్రకటించారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24 నుంచి 26 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 27న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ అవకాశమిచ్చారు. ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు.



అభివాదం చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఉద్యోగుల జెఎసి నూతన ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి హామీ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ ఉద్యోగుల జెఎసి ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి చెప్పారు. అలాగే అన్ని ఉద్యోగ సంఘాలతో జెఎసి ఏర్పాటు చేస్తామన్నారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, సిపిఎస్, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఉద్యోగులంతా తమ వైపు ఉండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏర్పాటైన జెఎసిలో కేవలం నాయకులుగా మాత్రమే మిగిలిపోతారని ఆయన విమర్శించారు. కేవలం తమ ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని, ఈ విషయాన్ని రాష్ట్రంలోని ఉద్యోగులు ఎవరూ నమ్మె స్థితిలో లేరన్నారు. ఉద్యోగుల హెల్త్ పాలసీ, పదోన్నతులు, బదిలీలు హోసింగ్ పాలసీ పాలసీలు సాధించడమే లక్ష్యంగా తాము ఏర్పాటు చేసే జెఎసి పనిచేస్తుందన్నారు.

గత ప్రభుత్వ హాయంలో ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని, వేదింపులు జరిగేవని, అయితే జెఎసి నాయకులు ఎవరూ మాట్లాడేవారు కాదని ఆయన ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు తీరని అన్యాయం చేసిందని, ఆర్టీసీ యూనియన్ అశ్వద్దామారెడ్డిని తొలగిస్తే జెఎసి నేతలు మౌనంగా ఉండిపోయారని ఆయన ఆరరోపించారు. ఈ సమావేశంలో డిప్యూటి కలెక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు నిర్మల, పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు అశ్వత్థామరెడ్డి, వివిధ సంఘాల నాయకులు దేవిక, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, కుమారస్వామి, కమలాకర్, హరికృష్ణ, రాజర్ బ్రూస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 65 సంఘాలు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటి ఛైర్మన్ వి.లచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి.

# వన్డేల్లో రన్నింగ్ హీరోలు



## టీమిండియాలో అత్యధిక రన్నర్స్

### నంబర్-1గా 18,426 పరుగులతో సచిన్

**ఢిల్లీ:** వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లో పలువురు భారత్ ప్లేయర్లు పరుగుల వరద పారిస్తారు. కొందరు బ్యాట్ పట్టుకుని క్రీజులోకి వచ్చి నిలబడితే ఇక పరుగులు లెక్కపెట్టాల్సిందే. బిపి పెరిగినట్లు స్కోరు అలా అలా పెరిగిపోవతుంటుంది. అటువంటి రన్నింగ్ హీరోలు టీమిండియాలో పలువురు పరులతో రికార్డు సృష్టించారు. వన్డే ఇంటర్నేషనల్స్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన టాప్-5 బ్యాటర్లుగా గుర్తింపు తెచ్చుకున్న ప్లేయర్లను గూర్చి తెలుసుకుంటే ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. వన్డేలో భారత్ తరపున అత్యధికపరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు మొత్తం 463 మ్యాచ్‌లోన 452 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 44.83 యావరేజ్‌తో 18,426 పరుగులు చేశాడు. 2010 ఫిబ్రవరిలో గ్వాలియర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో అత్యధిక స్కోరు 200 పరుగులు సాధించాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన మొదటి బ్యాటర్ సచిన్ టెండూల్కర్ రికార్డుల కెక్కాడు. ఇక వన్డేలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ రెండో స్థానంలో ఉన్నాడు 294 మ్యాచ్‌ల్లో 282 ఇన్నింగ్స్‌లు ఆడాడు. 58.34 యావరేజ్‌తో 13,886 పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు, 72 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు సృష్టించాడు. 2012 మార్చిలో ఆసియా కప్‌లో మిర్పూర్‌లో పాకిస్థాన్‌పై కోహ్లీ అత్యధిక స్కోరు 183 పరుగులు సాధించాడు. ఇక అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో సౌరభ్ గంగూల మూడో స్థానంలో ఉన్నాడు. గంగూల ఇండియా తరపున 308 వన్డేల్లో 297 ఇన్నింగ్స్‌లు ఆడాడు. 22 సెంచరీలు, 71 హాఫ్ సెంచరీలు చేశాడు. మొత్తంగా 40.95 యావరేజ్‌తో 11,221 పరుగులు చేశాడు. 1999 ప్రపంచ కప్‌లో శ్రీలంకతో టాంటన్‌లో జరిగిన మ్యాచ్‌లో గంగూలీ అత్యధిక స్కోరు 183 పరుగులు చేశాడు. అలాగే వన్డేల్లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ప్రస్తుత భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగో స్థానంలో ఉన్నాడు. 264 మ్యాచ్‌ల్లో 256 ఇన్నింగ్స్‌లు చేసిన రోహిత్ 31 సెంచరీలు, 57 హాఫ్ సెంచరీలు చేశాడు. మొత్తంగా 49.23 యావరేజ్‌తో 10,831 పరుగులు చేశాడు. వన్డే చరిత్రలో మూడు డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక ఆటగాడిగా రికార్డులకెక్కాడు. 2014 నవంబరులో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో శ్రీలంకపై అతని అత్యధిక స్కోరు 264 పరుగులు చేశాడు. ఇక రాహుల్ ద్రవిడ్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. ద్రవిడ్ 340 వన్డేల్ల 314 ఇన్నింగ్స్‌లు ఆడాడు. 12 సెంచరీలు, 82 హాఫ్ సెంచరీలు భాదాడు. 39.15 యావరేజ్‌తో మొత్తం 10,768 పరుగులు చేశాడు. 1999 నవంబరులో హైదరాబాద్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ద్రవిడ్ అత్యధికంగా 132 పరుగుల స్కోరు చేశాడు.



# ఇంగ్లండ్ చేతిలో శ్రీలంక చిత్తు

## తొలి టెస్టులో 5 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** శ్రీలంకతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ బోణీ కొట్టింది. మాంచెస్టర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో శ్రీలంకపై 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఓవర్ నైట్ స్కోరు 204/6తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక 326 పరుగులకు ఆలౌటైంది.
కమిందు మెండిస్ 183 బంతుల్లో 113 పరుగులు, 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో సెంచరీతో రాణించి ప్రత్యర్థి ముందు మంచి లక్ష్యాన్ని నిర్దేశించేందుకు ప్రయత్నించాడు. ఇంగ్లడ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, మాథ్యూ పాట్స్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. అనంతరం 205 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 57.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. మాజీ కెప్టెన్ జో రూట్ 128 బంతుల్లో 62 పరుగులు, 2 ఫోర్లతో నాటౌట్‌గాను, జేమీ స్మిత్ 48 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్సర్, డాన్ లారెన్స్ 54 బంతుల్లో 34 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్సర్, హ్యారీ బ్రూక్ 68 బంతుల్లో 32 పరుగులు, 4 ఫోర్లతో తలా కొన్ని పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు. శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో, ప్రభాత్ జయసూర్య చెరో రెండు వికెట్లు పడగొట్టారు.
మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటి వరకూ రెండు జట్లు స్కోరును చూస్తే శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 236/10, ఇంగ్లండ్ 358/10, సెకండ్ ఇన్నింగ్స్‌లో శ్రీలంక 326/10, ఇంగ్లండ్ స్కోరు 205/5గా ఉంది. కాగా ఇరు జట్ల మధ్య లార్డ్స్ వేదికగా ఈ నెల 29వ తేదీ నుండి రెండో టెస్టు మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి.



# టేబుల్ టెన్నిస్‌లో దబాంగ్ ఢిల్లీకి ఓటమి

**ఢిల్లీ:** టేబుల్ టెన్నిస్‌లో దబాంగ్ దిల్లీకి ఎదురు దెబ్బ తగిలింది. భారత్ స్టార్ ప్యాడ్లర్ సతియన్ జ్ఞానశేఖరన్ సంచలన ప్రదర్శనతో ప్రపంచ 20వ ర్యాంకు ఆటగాడు ఖ్వాద్రి అరుణను ఓడించినా, అతడు ప్రాతినిధ్యం వహిస్తున్న దబాంగ్ దిల్లీకి తొలి మ్యాచ్‌లో ఓటమి తప్ప లేదు. అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ)లో భాగంగా చెన్నైలో యూముంబాతో జరిగిన పోరులో 9-6తో దిల్లీ పారభవంతో ఈ సీజన్‌ను ప్రారంభించింది. పురుషుల సింగిల్స్‌లో సతియన్ 2-1తో ఖ్వాద్రిపై గెలిచినా, మహిళల సింగిల్స్‌లో ముంబై ప్యాడ్లర్ సురిత ముఖర్జీ దియా చిటాలెపై వరుసగా మూడు సెట్లలో గెలిచి ఆ జట్టును పోటీలోకి తెచ్చింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మానవ్ ఠక్కర్, మరియు ద్వయం 2-1తో సతియన్, ఒరవన్‌ను ఓడించారు. అనంతరం ఠక్కర్ 2-1తో అంద్రిస్‌ను చిత్తు చేశాడు. ఇక మహిళల సింగిల్స్‌లో మరియ 1-2తో ఒరవన్ చేతిలో ఓటమి పాలైంది.

# పాక్‌కు ఊహించని షాక్

## తొలి టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లా సంచలనం



**ఢిల్లీ:** టెస్ట్ క్రికెట్‌లో మరో సంచలనం నమోదైంది. పాకిస్థాన్‌కు ఊహించని షాక్ తగిలింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న బంగ్లాదేశ్ మోనార్క్ పాకిస్థాన్ జట్టుకు ఝులక్ ఇచ్చి సంచలనం సృష్టించింది. రావాల్సిండి వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్టు మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 10 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 6 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. సౌద్ షకీల్ 141 పరుగులు, మహ్మద్ రిజ్వాన్ 171 పరుగులతో నాటౌట్‌గాను, హసన్ మహమూద్ 70 పరుగులతో రాణించారు. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బంగ్లాదేశ్ 565 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ముష్ఫికర్ అహ్మద్ 191 పరుగులు, షద్మాన్ ఇస్లాం 93 పరుగులు, నసీం షా 93 పరుగులతో విధ్వంసం సృష్టించారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో బాంగ్లా బౌలర్లు చెలరేగడంతో పాక్ 146 పరుగులకే ఆలౌట్ అయింది. మొహ్మద్ రిజ్వాన్ 51 పరుగులు, మెహిది హసన్ 21 పరుగులు చేశారు. ఇక 30 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ వికెట్ నష్టపోకుండా విజయతీరాలకు చేరింది. పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్‌కు ఇది తొలి టెస్ట్ విజయం కావడం విశేషం. పాకిస్థాన్‌ను వారి సొంతగడ్డపై 10 వికెట్ల తేడాతో మట్టికరిపించిన తొలి జట్టు కూడా బంగ్లాదేశ్ కావడం రికార్డులకెక్కింది. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో బంగ్లాదేశ్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెంటో టెస్టు ఈ నెల 30వ తేదీన రావల్సిండి వేదికగా జరగనుంది.

# వరల్డ్ ఛాంప్‌లో భారత్ రెజ్లర్లకు నిరాశ

**ఢిల్లీ:** వరల్డ్ ఛాంపియిన్‌షిప్‌లో భారత్ పురుష రెజ్లర్లకు నిరాశ ఎదురవుతోంది. జోర్డాన్‌లో జరుగుతున్న అండర్-17 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ పురుష రెజ్లర్లు వైఫల్యం చెందుతున్నారు. పురుషుల ఫ్రీ స్టయిల్ విభాగంలో ఐదుగురు బరిలోకి దిగితే రెండు రోజుల్లో ఒక్కరు తప్ప మిగిలినారెవ్వరూ కూడా క్వార్టర్స్‌కు చేరలేకపోయారు. రెండో రోజున కూడా అవే ఫలితాలు పునరావృతం అయ్యాయి.
110 కిలోల విభాగంలో జస్ప్రూరన్ సింగ్ ఒక్కడే కాంస్య పోరుకు అర్హత సాధించాడు. అయితే తొలి రౌండ్‌లోనే అతడు జపాన్ ప్రత్యర్థి యుకీ యమమొటో చేతిలో ఓటమిపాలయ్యాడు. కానీ యుకీ ఫైనల్ చేరడంతో రెపిచేజ్ రౌండ్‌తో జన్స్రూరన్ కాంస్య పోరుకు దూసుకెళ్లాడు.

# ఇపిఎఫ్‌ఒలో పెట్టుబడితో లాభాలెన్నో..

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఉద్యోగుల భవిష్య నిధి అంటే ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ద్వారా నిర్వహించే పదవీ విరమణ ప్రయోజన పథకం. ఇపిఎఫ్‌ఒ పథకంలో ఉద్యోగి నిర్దిష్ట కంపెనీలో పనిచేస్తున్న సమయంలో యజమాని, ఉద్యోగి ఇద్దరూ ప్రతి నెలా కొంత మొత్తాన్ని విరాళంగా అందిస్తారు. అది పదవి విరమణ సమయంలో ఉద్యోగి చేతికి వస్తుంది. అయితే ఉద్యోగి తన సహకారంపై పన్ను ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా పిఎఫ్ వడ్డీ రేటు ఇతర పొదుపు పథకాల కంటే అధికంగా ఉంటుంది. ప్రస్తుతం ఇపిఎఫ్‌ఒ ఉద్యోగులకు వారి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై 8.25శాతం వడ్డీరేటును అందిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి నెలా క్రమం తప్పకుండా ఇపిఎఫ్‌ఒలో పెట్టుబడి పెడితే బోలెడు లాభాలు. ఇపిఎఫ్‌ఒ నిబంధనల ప్రకారం ఉద్యోగులు తమ ప్రాథమిక వేతనం, డియర్ నెస్ అలెవన్స్ (డిఎ)లో 12శాతం ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్‌ఒ)కి జమ చేయవచ్చు. ఉద్యోగుల వాటాతో సమానంగా యాజమాన్యాలు కూడా 12శాతం విరాళం ఇస్తారు. అయితే యాజమాన్యం వాటాలో 8.33శాతం ఉద్యోగుల పెన్షన్ ఫండ్ (ఇపిఎస్)కి, 3.67శాతం ఇపిఎఫ్‌కి వెళుతుంది. అయితే చాలా మంది ఉద్యోగులకు తెలియని విషయం ఏంటంటే ఉద్యోగులకు వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ (విపిఎఫ్) ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇపిఎఫ్‌ఒ వాటాలో 12శాతం కంటే ఎక్కువ తీసివేయమని వారి యజమానిని అడగవచ్చు. గరిష్ట విపిఎస్ సహకారం ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్‌లో 100శాతం వరకు ఉంటుంది. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో మీ స్వచ్ఛంద, ఒరిజినల్ ఇపిఎఫ్ విరాళాలు రూ.2.5 లక్షలకు మించి ఉంటే మీరు అదనపు మొత్తంపై సంపాదించిన వడ్డీపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. 25యేళ్ల వయస్సు ఉన్న వ్యక్తి నెలకు రూ.25వేలు ప్రాథమిక వేతనం రూ.15వేలతో సంపాదిస్తున్నాడనుకుంటే జీతం పెరుగుదల కారణంగా ప్రతి సంవత్సరం ఇపిఎఫ్ సహకారం 10శాతం పెరుగుతూ ఉంటుంది. ప్రాథమిక వేతనం రూ.15వేలు ఉంటే ఇపిఎఫ్ సహకారం కింద నెలకు రూ.2300 కంపెనీ కట్ చేస్తుంది. ఇలా నెలకు రూ.2300, ప్రతి సంవత్సరం కాంట్రిబ్యూషన్‌లో 10శాతం పెరుగుదలతో ఇపిఎఫ్ కింద రూ.కోటి కార్పస్‌ను దాటడానికి 30 సంవత్సరాలు పడుతుంది. 55 సంవత్సరాల వయస్సులో వ్యక్తి 1.07 కోట్ల రూపాయలను విత్‌డ్రా చేసుకోవచ్చు.



# మోసాలను అరికట్టేందుకు ట్రాయ్ కీలక చర్యలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ట్రాయ్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ముఖ్యంగా మెసేజ్‌ల ద్వారా మోసపూరిత కార్యకలాపాల నుంచి వినియోగదారులను రక్షించడానికి వారి విస్తృత ప్రయత్నాలలో భాగంగా నిపుణులు పేర్కొంటున్నారు. టెలిమార్కెటింగ్ కాల్‌లకు సంబంధించి ట్రాయ్ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. సెప్టెంబర్ 30 నుంచి అన్ని టెలిమార్కెటింగ్ కాల్‌లు తప్పనిసరిగా 30140తో ప్రారంభమయ్యే నంబర్‌ల నుంచి ప్రారంభం కావాలని స్పష్టం చేసిది. ఇంకా గత వారం, స్పామ్ కాల్‌లలో పాల్గొనే రిజిస్టర్ కాని టెలిమార్కెటర్ల టెలికం వనరులన్నింటినీ డిస్‌కనెక్ట్ చేయాలని, వాటిని రెండేళ్లపాటు బ్లాక్‌లిస్ట్ చేయాలని టెలికం కంపెనీలను ట్రాయ్ ఆదేశించింది. ఈ చర్యలు వినియోగదారుల భద్రతను పెంపొందించడంతో పాటు మోసపూరిత సమాచార ప్రసారాల ప్రభావాన్ని తగ్గించడంలో ట్రాయ్‌కు సంబంధించిన నిబద్ధతను ప్రతిబింబిస్తాయని వివరిస్తున్నారు. మెసేజ్ పంపిన వారిని గుర్తించే సామర్థ్యాన్ని పెంచడానికి ట్రాయ్ నవంబర్1 నుంచి పంపిన వారి నుంచి సీవర్ వరకు అన్ని సందేశాల మూలాన్ని గుర్తించడాన్ని తప్పనిసరి చేసింది. టెలికం కస్టమర్లకు ప్రమోషనల్ కాల్స్, మెసేజ్‌లు పంపే అనధికార టెలిమార్కెటింగ్ కంపెనీలను తగ్గించేందుకు ట్రాయ్ తీసుకున్న చర్యలు ముఖ్యమైనవని నిపుణులు చెబుతున్నారు. ప్రచార కంటెంట్‌ను నిర్వహించడం, వినియోగదారులను రక్షించడం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడానికి ట్రాయ్ నిబంధనల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని పేర్కొంటున్నారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం ఒక కంపెనీ తన ప్రచార కంటెంట్‌ను తప్పు కేటగిరీకింద నమోదు చేస్తే అలాంటి కంటెంట్ వెంటనే బ్లాక్‌లిస్ట్ చేస్తారు. ఈ నిబంధనలను పదే పదే ఉల్లంఘిస్తే మరింత తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రాయ్ హెచ్చరించింది. పంపిన వారు నిబంధనలను విస్మరిస్తూ పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే, వారి సేవలు ఒక నెల మొత్తం నిలిపివేస్తామని స్పష్టం చేసింది.



# వాణిజ్యం

# చిన్న చిట్కాలతో క్రెడిట్ స్కోర్ పరుగులు..

**ముంబై, ఆగస్టు 25:** క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టిక్కెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టిక్కెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతి నెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడం వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించాలి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయకపోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్‌పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసి వేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు. మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియచేస్తుంది. దాన్ని మరింత పెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమంగా తప్పకుండా సమీక్షించాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించుకోవచ్చు.




# సెప్టెంబర్‌లో బ్యాంకు సెలవులు..

**ముంబై, ఆగస్టు 25:** ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) విడుదల చేస్తుంటుంది. వినియోగదారులు ఈ సెలవులను గమనించి తమ తమ బ్యాంకు పనులను చేసుకునేందుకు ప్లాన్ చేసుకోవడం మంచిది. లేకుండా మీ సమయం వృధా కావడంతో పాటు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. ఆర్‌బిఐ కేలెండర్ ప్రకారం, సెప్టెంబర్‌లో మొత్తం 14 సెలవులు ఉండనున్నాయి. ఇందు లో శని, ఆదివారాలు సెలవులున్నాయి. వినాయక చతుర్థి, ఈద్ మిలాద్ పండుగలు కూడా సెలవు జాబితాలో చేర్చారు. సెప్టెంబర్ 5, గురువారం శ్రీమంత శంకరదేవ తిథి అస్సోంలో సెలవు. సెప్టెంబర్ 7 శనివారం వినాయక చతుర్థి, సెప్టెంబరు 8 ఆదివారం సెలవు ఒడిషాలో నౌకై పండుగ, సెప్టెంబర్ 13, శుక్రవారం రామ్‌దేవ్ జయంతి, తేజ దశమి రాజస్థాన్‌లో సెలవు. సెప్టెంబరు 14 రెండవ శనివారం కేరళలో ఓనం. సెప్టెంబర్ 15 ఆదివారం సెలవు కేరళలోని తిరువోణం. సెప్టెంబర్ 16, సోమవారం ఈద్ మిలాద్, సెప్టెంబర్ 17, మంగళవారం ఇంద్ర జాత్ర సిక్కింలో సెలవు. సెప్టెంబర్ 18, బుధవారం శ్రీ నారాయణగురు జయంతి కేరళలో సెలవు. సెప్టెంబర్ 21 శనివారం శ్రీ నారాయణగురు సమాది కేరళలో సెలవు. సెప్టెంబర్ 22 ఆదివారం సెలవు. సెప్టెంబర్ 23, సోమవారం బలిదాన్ డే హర్యానాలో సెలవు. సెప్టెంబర్ 28 నాల్గవ శనివారం. సెప్టెంబర్ 29 ఆదివారం సెలవు.




# దేశంలో 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్‌స్టేషన్లు స్థాపించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం మరిన్ని ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బందిలేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింటన 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కిపైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పుణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటుకానున్నాయి. అలాగే ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఎలక్ట్రిక్ వాహనాలకు మరింత ప్రోత్సాహన్ని పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో మరిన్ని కొత్త ఎలక్ట్రిక్ మోడళ్లను విడుదల చేయడానికి తన ఎలక్ట్రిక్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపచేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14